02 . 08. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

శనివారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 66 , పేజీలు : 12 వెల:రూ.5/-

SIMULANEOUSLY PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



## తన రచనలతో సమాజాభివృద్ధికి కృషి చేసిన మహెూన్నతమైన వ్యక్తి సాహితివేత్త అన్న బాహు సాటే

- ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు ఆగస్టు 01:** తన రచనలతో సమాజాభివృద్ధికి కృషి చేసిన మహెూన్నతమైన వ్యక్తి సాహితివేత్త అన్న బాహు సాటే అని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు,

## ఉపరాష్ట్రపతి ఎన్నికకు షెడ్యూల్ విడుదల

- 7న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ
- నామినేషన్లు దాఖలుకు ఆగస్టు 21 చివరితేదీ
- సెప్టెంబర్ 9న ఎన్నిక...అదేరోజు ఫలితం ప్రకటన




**న్యూఢిల్లీ,ఆగస్ట్1( వెలుతురు):** జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీగా ఉన్న ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికల సంఘం కసరత్తు మొదలు పెట్టింది. ఈ క్రమంలో నూతన ఉప రాష్ట్రపతి ఎన్నిక కోసం శుక్రవారం షెడ్యూల్ విడుదలైంది. సెప్టెంబర్



## గుజరాత్‌లో పర్యటించిన ఒమర్ అబ్దుల్లా

### ఈ పర్యటన ఐకమత్యాన్ని చాటిందన్న ప్రధాని

**న్యూఢిల్లీ,ఆగస్ట్1( వెలుతురు):** జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా

## సిఎం రేవంత్‌కు కాళేశ్వరం నివేదిక

- అందచేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్,ఆగస్ట్1( వెలుతురు):** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కి కాళేశ్వరం కమిషన్ నివేదిక అందింది. శుక్రవారం దీనిని రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్వయంగా అందజేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పై జస్టిస్ పీసీ ఘోష్ న్యాయ విచారణ చేపట్టిన సంగతి తెలిసిందే. సంబంధిత

## రాహుల్‌ది భారత్ వ్యతిరేక భాష

- ఎవరిమెప్పుకోసం ఈ విపరీత వ్యాఖ్యలు
- రాహుల్ తీరుపై మండిపడ్డ కేంద్రమంత్రి కిరణ్ రిజిజు





- అధికారంలో ఉన్నవారిని దించడంలోనూ ముందుంటారు
- వంటకంలో ఉప్పు లాంటి వారు... వారు లేకుంటే రాజకీయాలు లేవు
- దిగజారుతున్న జర్నలిజం విలువలు... సోషల్ మీడియా పేరుతో అరాచకాలు

## సమస్యలపై పోరాటంలో కమ్యూనిస్టులది అగ్రభాగం

### నవ తెలంగాణ దశమ వార్షికోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,ఆగస్ట్1( వెలుతురు):** ప్రజాసమస్యలపైపోరాటంలో కమ్యూనిస్టులు ఎప్పుడూ ముందుంటారని, వారిది రాజీలేనిపోరాటమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అధికారంలోకి తేవడానికి కమ్యూనిస్టులు ఉపయోగపడతారో లేదో విశ్లేషించలేను కానీ, అధికారంలో ఉన్నవారిని దించడానికి మాత్రం పనికొస్తారని ముఖ్యమంత్రి అన్నారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన నవ తెలంగాణ దశమ

## కేసీఆర్, హరీష్‌రావు తాకట్టు రాజకీయాలు

- ఆద్రాకు మేలు చేసేలా గతంలో నిర్ణయాలు
- తప్పిదాలు సరిదిద్దేలా కాంగ్రెస్ అడుగులు
- పాదయాత్రలో బిఆర్ఎస్ పై ఘాటు విమర్శలు



## సాగునీటి జలాలపై అవగాహన తెచ్చుకోండి

- బనకచర్లపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఎలా
- ఇదేమీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాదని గుర్తుంచుకో
- నదీజలాల కేటాయింపులు తెలిసి మాట్లాడాలి
- కాళేశ్వరంను అడ్డుకోవడానికి చంద్రబాబు లేఖలు రాసారు
- లోకేశ్ వ్యాఖ్యలపై మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు



## జాతీయ ఉత్తమ చలనచిత్ర అవార్డుల ప్రకటన

- ఉత్తమ చిత్రంగా '12th ఫెయిల్'కి అవార్డు
- ఉత్తమ నటులుగా షారుక్ ఖాన్, విక్రాంత్ మస్సే
- ఉత్తమ నటిగా రాణీ ముఖర్జీ
- ఉత్తమ తెలుగు చిత్రంగా భగవంత్ కేసరి
- బలగం పాటకు ఉత్తమ గేయరచయిత అవార్డు




## తెలంగాణలో రేషన్ కార్డుల పండుగ

- ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మల ఇళ్లు
- వీటిపై బిఆర్ఎస్ నేతలో చర్చకు సిద్ధం
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి




**హైదరాబాద్,ఆగస్ట్1( వెలుతురు):** తెలంగాణలో ఇప్పుడు రేషన్ కార్డుల పండుగ జరుగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్కొక్క నియోజకవర్గానికి 3,500 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, ఉచిత బస్సులు, సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత కరెంట్, 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని సంతోషం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనూ 3,500 ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. అలాగే కొత్తగా 5500 రేషన్ కార్డులు ఇస్తున్నామని నొక్కిచెప్పారు. ఈ విషయంపై బీఆర్ఎస్ నేతలు చర్చకు సిద్ధమా అని మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు. రేషన్ కార్డుల్లో అర్హులు ఉంటే లబ్ధిదారులందరికీ అందజేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. రేషన్ కార్డుల్లో 2,30,000 మంది నూతన పేర్లు చేర్చామని చెప్పుకొచ్చారు. రేషన్ కార్డులు రాని పేదలు దరఖాస్తు చేసుకుంటే పార్టీలకు అతీతంగా అందజేస్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో రోడ్లు, విద్యుత్, ఇతర సమస్యలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా

## హంద్రీనీవా లైనింగ్ పనులు, చెరువుల మరమ్మతులు

### రూ.3,800 కోట్లతో హంద్రీవా పనులు చేపట్టాం

- త్వరలోనే కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులు
- 2028 డిసెంబర్ నాటికి స్టీల్ ప్లాంట్ తొలిదశ పూర్తి
- దేశంలో అత్యధికంగా పెన్షన్లు ఇస్తున్నది మన రాష్ట్రమే
- గూడెం చెరువులో పెన్షన్లు అందచేసిన సిఎం చంద్రబాబు



**కడప,ఆగస్ట్1( వెలుతురు):** హంద్రీనీవా లైనింగ్ పనులు, చెరువుల మరమ్మతులు చేపట్టామని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఆలోచన నుంచే రాయలసీమకు సాగునీటి ప్రాజెక్టులు నిర్మించబడ్డాయని అన్నారు. వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గం లోని గూడెం చెరువులో చేనేత కార్మికురాలు అలివేలమ్మ ఇంటికి




వెళ్లి ఆమెకు సీఎం పింఛను అందజేశారు. కుటుంబసభ్యులతో మాట్లాడి వారి బాగోగులు తెలుసుకున్నారు. అనంతరం ప్రజావేదిక వరకు సీఎం ఆటోలో వెళ్లారు. అక్కడ నిర్వహించిన సభలో చంద్రబాబు మాట్లాడారు. రూ.3,800

### మహిళా ఎమ్మెల్యేను అవమానించిన వ్యక్తికి పరామర్శలా

### తప్పు చేస్తే ఖండించకుండా...వెనకేసుకొస్తారా

### జగన్ అండ్ కో రాష్ట్రానికి అవసరమా

### జమ్మలమడుగు పర్యటనలో చంద్రబాబు

## నిబంధనలకు విరుద్ధంగా స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల ప్రమోషన్లు

- పనిచేయకున్నా ప్రమోషన్లు ఇస్తారా..?
- రాజకీయ నాయకుల అండతో రెచ్చిపోతున్న వి.లచ్చిరెడ్డి
- అనేక పెండింగ్ కేసులు ఉన్నా...అక్రమ దారిలో పదోన్నతి పొందిన లచ్చిరెడ్డి
- 1500 రోజులు పరారీలో ఉన్నోడికి...కోటి రూపాయల జీతం ఏ పద్ధతిలో చెల్లించారు
- విజిలెన్స్ డీజీతో విచారణ చేయించండి...ఆధారాలతో సహా నిరూపిస్తాం
- బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ ఛైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 01:** తెలంగాణ ప్రభుత్వం 29-07-2025 న ఇచ్చిన స్పెషల్ గ్రేడ్ డిప్యూటి కలెక్టర్ల ప్రమోషన్లలో నిబంధనలకు విరుద్ధంగా ప్రమోషన్ పొందిన వి.లచ్చిరెడ్డి అక్రమాలపై విజిలెన్స్ డీజీతో విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు అర్హులకు న్యాయం చేయాలని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి



(మొదటి పేజీ తరువాయి..)

## ఉపరాష్ట్రపతి ఎన్నికకు షెడ్యూల్ విడుదల

9న ఆ ఎన్నిక జరగనుందని కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి అనూహ్యంగా రాజీనామా చేయడంతో ఈ పక్రియ అనివార్యమైంది. పార్లమెంటు- వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే ధన్‌ఖడ్ తన పదవిని వీడారు. ఈ నేపథ్యంలో ఎన్నిక షెడ్యూల్ విడుదలైంది. దీనిపై ఆగస్టు 7న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయనుంది. నామినేషన్లు దాఖలుకు చివరితేదీ ఆగస్టు 21గా ప్రకటించింది. పోలింగ్ తేదీ నాడే అంటే సెప్టెంబర్ 9నే ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఉప రాష్ట్రపతి పదవికి ఎన్డీయే కూటమి.. ఎవరిని ఎంపిక చేస్తుందన్న దానిపై ఆసక్తి నెలకొంది. ఇప్పటికే రేసులో పలువురి పేర్లు తెర పైకి వచ్చాయి. బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్‌కుమార్, జేడీయూ నేత హరివంశ్ నారాయణ్ సింగ్, కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ సహా పలువురు నేతల పేర్లు ఉప రాష్ట్రపతి రేసులో ఉన్న సంగతి తెలిసిందే. పార్టీ సిద్ధాంతాలు, భావజాలానికి అనుగుణంగా వ్యవహరించే నేతకు భాజపా ఆ పదవిని అప్పగిస్తుందని సమాచారం. ఇదిలావుంటే ఆరోగ్యపరమైన కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు- రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు లేఖ పంపారు. 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకూ పదవీకాలం ఉంది. అయితే రెండేళ్ల 344 రోజులకే వైదొలిగారు. 74 ఏళ్ల ధన్‌ఖడ్ తర్వాత ఉప రాష్ట్రపతిగా ఎవరిని ఎన్నుకుంటారనే అంశంపై ఆసక్తి నెలకొంది. ఉభయ సభల్లో వివిధ ఖాళీలతో కలిపి సభ్యుల సంఖ్య ప్రస్తుతం 786గా ఉంది. ఇందులో మెజారిటీకి 394 మంది మద్దతు అవసరం. లోక్‌సభలో ఎన్డీయేకు 293 మంది సభ్యుల బలముంది. రాజ్యసభలో 129 మంది మద్దతుంది. మరోవైపు విపక్ష కూటమికి లోక్‌సభలో 234 మంది సభ్యులు, రాజ్యసభలో 79 మంది సభ్యుల బలముంది. మొత్తంగా ఎన్డీయేకు 422 మంది, విపక్ష కూటమికి 313 మంది అనుకూలంగా ఉన్నారు. ఇలా ఉభయ సభల్లో మెజారిటీ లేనప్పటికీ ఉప రాష్ట్రపతి ఎన్నికలో పోటీ చేసేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

## గుజరాత్‌లో పర్యటించిన ఒమర్ అబ్దుల్లా

ఇటీవల గుజరాత్‌లో టూర్ చేశారు. ఈ నేపథ్యంలో సీఎం ఒమర్ అబ్దుల్లా.. సబర్మతి రివర్‌ఫ్రంట్ తో పాటు- స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ సందర్శించారు. అక్కడ దిగిన ఫోటోలను తన ఎక్స్‌లో పోస్టు చేశారు. ఆ ఫోటోలపై ప్రధాని మోదీ రియాక్ట్ అయ్యారు. సబర్మతి, స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ వద్ద జమ్మూకశ్మీర్ సీఎం టూర్ చేయడం సంతోషకరమని ప్రధాని అన్నారు. అబ్దుల్లా పర్యటన ఐకమత్యాన్ని చాటుతుందన్నారు. భారతీయులు ఇతర ప్రాంతాల్లో టూర్ చేసేందుకు ఈ ఘటన ఇన్స్‌పిరేషన్‌గా నిలుస్తుందన్నారు. జమ్మూకశ్మీర్‌కు పర్యాటకం కీలకమైంది. ఇటీవల పెహల్గామ్ దాడితో ఆ రాష్ట్ర ఆదాయం తగ్గింది. ఆ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే ఉద్దేశంతో సీఎం అబ్దుల్లా.. పర్యాటకుల్ని ఆకర్షించేందుకు గుజరాత్ టూర్ చేపట్టారు. ప్రధాని మోదీ తన ఫోటోలపై రియాక్ట్ కావడంతో.. సీఎం ఒమర్ అబ్దుల్లా దానికి కౌంటర్ పోస్టు చేశారు. ట్రావెల్ చేయడం వల్ల మన హద్దులు, మనసులు విస్తరిస్తాయి ప్రధాని గారు అంటూ పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లో టూరిజం కీలకమైందని, లక్షల మందికి ఆదాయం అదే అన్నారు. అందుకే మా రాష్ట్రానికి వచ్చేలా భారతీయ పర్యాటకుల్ని ఆకట్టు-కునే ప్రయత్నం చేస్తున్నామన్నారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఓ టూరిజం ఈవెంట్‌లో పాల్గొనేందుకు వెళ్లిన సీఎం అబ్దుల్లా .. సబర్మతి రివర్ ఫ్రంట్ వద్ద మార్నింగ్ రన్ చేశారు. చాలా అందమైన ప్రదేశంలో వాకింగ్ చేసినట్లు- అబ్దుల్లా పేర్కొన్నారు. అటల్ ఫూట్ బ్రిడ్జ్ మీద కూడా రన్ చేసినట్లు- ఆయన చెప్పారు. తన పర్యటన సందర్భంగా గుజరాతీ టూర్ ఆపరేటర్లు, ట్రావెల్ పరిశ్రమ వాటాదారులతో ఆయన చర్చించారు. వారిలో విశ్వాసాన్ని నింపే ప్రయత్నం చేశారు.

## తన రచనలతో సమాజాభివృద్ధికి కృషి చేసిన మహోన్నతమైన వ్యక్తి సాహితివేత్త అన్న బాహు సాటే

శుక్రవారం అన్న బాహు సాటే జయంతి సందర్భంగా ఆదిలాబాద్ లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అన్న బాహు సాటే జయంతి కార్యక్రమాన్ని ప్రభుత్వ అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే కోరారు. అదేవిధంగా ఆయనకు భారతరత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం దృష్టికి వెళ్తానన్నారు.. అనంతరం మాంగ్ సమాజ్ సభ్యులు తమ సమస్యలపై వినతిపత్రం సమర్పించగా.. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ సంఘం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారుద

## సిఎం రేవంత్‌కు కాళేశ్వరం నివేదిక

నివేదికను గురువారం నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు ఆయన అందజేశారు. శుక్రవారం ఆ నివేదిక సీఎంకు చేరింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌తో డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు భేటీ- అయ్యారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై వీరంతా చర్చించారు. కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణంలో అన్ని రకాల వైఫల్యాలు జరిగాయని, దీనికి కింది స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు పలువురు కారణమని నివేదికలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ స్పష్టం చేసినట్లు- తెలిసింది. వ్యవస్థలు కాకుండా వ్యక్తుల ఇష్టాల ప్రకారం పనులు జరిగాయని, ఉన్నత స్థాయిలో వచ్చిన ఒత్తిడులకు లొంగి నిబంధనలకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకొన్నారని, ఆర్థిక అవకతవకలు జరిగాయని... ఇలా పలు అంశాలను కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్ పేర్కొన్నట్లు- సమాచారం. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించి డీపీఆర్ తయారీ మొదలుకొని మేడిగడ్డ బ్యారేజీ కుంగడం... అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో సీపేజీల వరకు ఎప్పుడు ఏం జరిగింది... రికార్డుల ఆధారంగా ఎక్కడ ఎవరు బాధ్యులన్నది వివరంగా నివేదికలో తెలియజేసినట్లు- విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది.

## రాహుల్‌ది భారత్ వ్యతిరేక భాష

**న్యూఢిల్లీ,ఆగస్ట్1( వెలుతురు):**

రాహుల్ భారత్ వ్యతిరేక భాషను ఉపయోగించి ఎన్నికల సంస్థను కించపరిచారని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఆరోపించారు. దేశ ఆర్థిక స్థితిని 'డెడ్ ఎకానమీ'గా అభివర్ణించడాన్ని ప్రతిపక్ష సభ్యులే వ్యతిరేకిస్తున్నారన్నారు. ఆయన ఎవరి మెప్పు కోసం ఇలాంటి విపరీత వ్యాఖ్యలు చేస్తున్నారో తెలియదని అన్నారు. భాజపా కోసం ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని.. దాన్ని రుజువు చేసేందుకు తమ వద్ద అణు బాంబు లాంటి ఆధారాలున్నాయని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై మంత్రి కిరణ్ రిజిజు తీవ్రంగా స్పందించారు. ప్రతిపక్షంలోని నాయకులే రాహుల్ ఉపయోగించిన భాషను వ్యతిరేకిస్తున్నారు. దేశ ఆర్థిక స్థితిని డెడ్ ఎకానమీగా మీరెలా చెప్పగలరని ప్రశ్నిస్తున్నారు. రాహుల్ చిన్న పిల్లాడు కాదని, ప్రతిపక్షనాయకుడి హోదాకు తగ్గట్టుగా వ్యవహరించాలని రిజిజు సూచించారు. అధికారులను బెదిరించడం, దేశానికి వ్యతిరేకంగా మాట్లాడటం సరికాదన్నారు. ఉద్దేశపూర్వకంగా పార్లమెంటు కార్యకలాపాలను అడ్డుకోవడం వల్ల అంతిమంగా ఓడిపోయేది ప్రతిపక్ష ఎంపీలే అని రిజిజు వ్యాఖ్యానించారు. 'ప్రతిపక్షం సభను పనిచేయనివ్వడం లేదు. ప్రజల సమస్యలను లేవనెత్తలేని ఎంపీలకు అధిక నష్టం జరుగుతుందని అన్నారు. చర్చలు పార్లమెంటరీ నియమాల ప్రకారం జరగాలని లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ డిప్యూటీ- ఛైర్మన్ ఇద్దరూ స్పష్టం చేశారని రిజిజు అన్నారు.ప్రతిపక్ష నేత దేశానికి హాని కలిగించే ప్రమాదకరమైన ఆట ఆడుతున్నారని మండిపడ్డారు.

## రాహులు వ్యాఖ్యలపై సొంతపార్టీలో వ్యతిరేకత

**- ఈ వ్యాఖ్యలను తప్పు పట్టిన శశి థరూర్**

**న్యూఢిల్లీ,ఆగస్ట్1( వెలుతురు):**

భారత్, రష్యా సంబంధాలపై అక్కసు వెళ్లగక్కుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సమర్థించడాన్ని సొంత పార్టీ ఎంపీ శశిథరూర్ తప్పుబట్టారు. రాహుల్ వ్యాఖ్యలతో విభేదిస్తున్నానని చెప్పారు. భారత్, రష్యా ఆర్థిక వ్యవస్థలు ఇప్పటికే పతనమయ్యాయని, వాటిని మరింత దిగజార్చుకోనీయండంటూ ట్రంప్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ట్రంప్ విమర్శలను శశిథరూర్ కొట్టిపారేశారు. భారత ఆర్థిక స్థితి ఎలా ఉందో అందరికీ తెలుసన్నారు. ట్రంప్‌ను రాహుల్ సమర్థించడంపై పార్లమెంట్ వెలుపల మీడియా ప్రశ్నించగా ఈ మేరకు స్పందించారు. రష్యాతో భారత్ ఏం చేస్తుందన్న విషయాన్ని అసలు పట్టించుకోబోమని, వారిద్దరూ మునిగిపోతుంటే మాకెందుకని, మిగిలిన అందరి గురించి పట్టించుకుంటామని ట్రంప్ పోస్టు చేసిన విషయం తెలిసిందే. భారత ఆర్థిక వ్యవస్థ పతనమైందంటూ ట్రంప్ నిజం మాట్లాడారని రాహుల్ అన్నారు. దీనిపై అధికార పక్షం నుంచి తీవ్ర విమర్శలు వచ్చాయి. కాంగ్రెస్‌కు చెందిన మరో ఎంపీ కార్తి చిదంబరం కూడా రాహుల్ వ్యాఖ్యలను సమర్థించలేదు. కానీ, ట్రంప్ ఓ సంప్రదాయేతర రాజకీయ నాయకుడంటూ చురకలు అంటించారు.

## కేసీఆర్, హరీష్‌రావు తాకట్టు రాజకీయాలు

**వికారాబాద్,ఆగస్ట్1( వెలుతురు):**

బీఆర్ఎస్ అధినాయకత్వంపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. బనకచర్ల విషయంలో గత పాలకులదే ముమ్మాటికీ తప్పని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, హరీష్‌రావు తాకట్టు- రాజకీయాలు చేసి ఆంధ్రా పాలకులకు మేలు చేశారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నేతల తప్పిదాలను సరిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్దంగా ఉందని ఆ దిశగా అడుగులు వేస్తోందని ఉద్ఘాటించారు. తాకట్టు- పెట్టిన వాటాను వెనక్కు తేవడానికి ప్రయత్నిస్తుంటే బీఆర్ఎస్ నాయకులు తమ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు మహేష్ కుమార్ గౌడ్. ఇవా(శుక్రవారం) వికారాబాద్ జిల్లా పరిగిలో మహేష్ కుమార్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా పరిగిలో జనహిత పాదయాత్ర ముగింపు అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో 2014 నుంచి మొన్నటి వరకు గత బీఆర్ఎస్ పాలకులు చేసిన తప్పిదాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని తెలిపారు. అప్పటి ఆంధ్రా పాలకులకు కేసీఆర్, హరీష్‌రావు తలొగ్గి కాంప్రమైజ్ అయ్యారని ఫైర్ అయ్యారు మహేష్ కుమార్ గౌడ్.బనకచర్ల ప్రాజెక్టు సంపూర్ణంగా పూర్తయితే తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతుందని మహేష్ కుమార్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేసి ప్రాజెక్టు నిర్మాణానికి అడ్డుకట్ట వేశామని గుర్తుచేశారు. బీఆర్ఎస్ నాయకుల తప్పిదాలు బయటకు వస్తాయని పసిగట్టి తమ ప్రభుత్వంపై ముందే ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. బనకచర్ల విషయంలో గత కేసీఆర్ ప్రభుత్వం తప్పు చేసింది... దాన్ని సరిదిద్దే క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. మహేష్ కుమార్ గౌడ్ పరిగి నియోజకవర్గంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ యాత్రలో ముఖ్య ఉద్దేశం ప్రజలతో ప్రత్యక్షంగా మమేకం కావడం, వారి సమస్యలు తెలుసుకోవడం అని ఆయన స్పష్టంగా తెలిపారు. మేము అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజల మధ్యలో ఉండాలన్న ఉద్దేశంతోనే ఈ పాదయాత్రను ప్రారంభించాం. ఇది కేవలం ఒక రాజకీయ కార్యక్రమం కాదు. ప్రజల జీవితాల్లో ఎదుర వుతున్న వాస్తవాలను నేరుగా తెలుసుకోవడానికి, వారి సలహాలు, సూచనలు స్వీకరించడానికి ఇదొక సాధనంలా వుంది,' అని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. గాంధీ యాత్రల నుండి రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర వరకు పాదయాత్రలు దేశ ప్రజలను చైతన్యపరిచిన ఉదాహరణలుగా నిలిచాయని గౌడ్ గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేసిన పాదయాత్రలు కూడా ప్రజల్లో కొత్త ఆశలు నింపాయన్నారు. అదే దారిలో టీ-పీసీసీ ఈ పాదయాత్రకు శ్రీకారం చుట్టిందని చెప్పారు. ఈ యాత్రలో ఏఐసీసీ నాయకురాలు మీనాక్షి నటరాజన్‌తో పాటు- రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. తదుపరి పాదయాత్రలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పాల్గొననున్నట్లు మహేష్ గౌడ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏడున్నర లక్షల కోట్ల అప్పులతో తాము అధికారం చేపట్టామని, అయినప్పటికీ ప్రతి నెలా 6 వేల కోట్ల అప్పు చెల్లిస్తూ, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గౌడ్ వివరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల నిబంధనపై కాంగ్రెస్ ప్రభుత్వం కట్టు-బడి ఉందని స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షలకే స్పందనగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. వారికి న్యాయం చేయడమే మా లక్ష్యం, అంటూ ఆయన తన ప్రసంగాన్ని ముగించారు.

## సమస్యలపై పోరాటంలో కమ్యూనిస్టులది అగ్రభాగం

వార్షికోత్సవ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. తప్పు చేసేవాళ్లను గద్దె దించడంలో కమ్యూనిస్టులు ఎప్పుడూ ముందుంటారని అన్నారు. అబద్ధాల ప్రాతిపదికన రాజకీయాలు చేయకూడదని.. రాజకీయాల్లోకి వచ్చినప్పుడే నిర్ణయించుకున్నానని ఈ సందర్భంగా సిఎం అన్నారు. కమ్యూనిస్టులు ఉప్పు లాంటి వారు. ఎన్ని మసాలాలు ఉన్నా.. ఉప్పు లేకపోతే వంటకు రుచి రాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కమ్యూనిస్టులు చేసిన ఉద్యమాలు ఉపయోగపడ్డాయి. 2004లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందంటే.. ఆనాడు విద్యుత్ ఉద్యమాలను లోతుగా ప్రజల్లోకి తీసుకెళ్లింది కమ్యూనిస్టు సోదరులని నమ్ముతున్నానని అన్నారు.. 2023లో మేము అధికారంలోకి రావడానికి ప్రత్యక్షంగానో.. పరోక్షంగానో వీరభద్రం చేసిన పాదయాత్రలు, పోరాటాలు కారణం కావొచ్చన్నారు. ప్రజా పాలనను కొనసాగించడానికి కూడా మీ సహకారం కావాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇదిలావుంటే సీనియర్ పాత్రికేయులు రాసిన విశ్లేషణలు మాకెంతో ఉపయోగపడతాయని తెలిపారు. వార్తా కథనాలను నిశితంగా గమనిస్తూ ఉంటానని అన్నారు. పరిపాలనపై పట్టు సాధించాలంటే విశ్లేషణలు చదవాలని, అన్ని అంశాలు ఒకే చోట క్రోడీకరించి విశ్లేషణలు రాయడం ఎంతో ఉపయోగకరమని తెలియజేశారు. అయితే జర్నలిజం విలువలు దిగజారుతున్నాయని, ఇప్పుడు ప్రతి ఒక్కరు జర్నలిస్టుగా కనిపిస్తున్నారని అన్నారు. ఇందులో ఎవరు ఏమిటో మీరే చెప్పాలన్నారు. జర్నలిజం డెఫినేషన్ మారిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. జర్నలిజం వృత్తిలో ఉన్నవాళ్లు తమ బాధ్యతను మరవకూడదన్నారు. సోషల్ మీడియా పేరుతో జర్నలిజంలోకి వస్తున్నా వారి విషయంలో జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. సోషల్ మీడియా జర్నలిస్టులను వేరే చేయాలని.. వాళ్లను వేరుగా కూర్చోబెట్టాలని పాత్రికేయులకు సీఎం విజ్ఞప్తి చేశారు. వాళ్లు, మీరు ఒక్కటి కాదన్న భావనను ప్రజలకు కల్పించాల్సిన అవసరం ఉందని సీఎం స్పష్టం చేశారు. ఈ రోజు మీడియా, సోషల్ మీడియా, డిజిటల్ మీడియా ఎవరు పడితే వాడు జర్నలిస్ట్ అని గొప్పలు చెప్పుకుంటున్నారు. పెన్ను పేపర్ ఇస్తే ఏబీసీడీలు కూడా రాయలేని వారు కూడా నేను జర్నలిస్ట్‌ని అంటారన్నారు. ఏం జర్నలిస్ట్ అని అడిగితే సోషల్ మీడియా జర్నలిస్ట్ అంటున్నారు. పేరు పక్కనే జర్నలిస్ట్ అని పెట్టుకుంటారు అదేదో వాళ్ల ఇంటిపేరు అయినట్టు- అంటూ వ్యాఖ్యానించారు. వాళ్ల తాతలు, ముత్తాతల నుంచి జర్నలిజంలోనే పుట్టి పెరిగినట్టు. జర్నలిస్ట్ ఎల్లయ్య, జర్నలిస్ట్ పుల్లయ్యా అని పెట్టు-కుంటు-న్నారు. వాడు ఎప్పుడైన జర్నలిజం స్కూల్‌లో చదివిండా? లేకపోతే ఓనమాలు మొత్తం అయినా వస్తాయా అంటే రెండూ రావు. ఒకప్పుడు ఈ రాజకీయ పార్టీలు సిద్ధాంతాన్ని పూర్తిగా నమ్మిన కార్డు హోల్డర్స్ అయిన జర్నలిస్టులు ఉండేవాళ్లు. లేదా జర్నలిజం చదివిన వాళ్లకు ఈ బాధ్యతలు ఇచ్చే వాళ్లు. వాళ్ల పనితనాన్ని బట్టి వాళ్లకు బాధ్యత పెంచేవాళ్లు. కానీ ఈ రోజు అదేమీ లేదు. రోడ్లమీద ఆవారా గా తిరిగేటోడు .. ఎక్కువ తిట్లొచ్చినోడు, ఏందంటే అదే మాట్లాడేటోడే జర్నలిజం అనే ముసుగు తొడుక్కొని అందరి పట్ల అసహ్యకరమైన భాషను ఉపయోగించే పరిస్థితులు వచ్చాయని ఆవేదన చెందారు. ఇలా జర్నలిజం ముసుగులో కొందరు ప్రెస్‌మీట్‌లు పెట్టినప్పుడు ముందు వరుసలో ధిక్కారంగా కూర్చుంటారు. మనమేదో లోకువ అయినట్టు-, వాళ్లేదే పెత్తనాన్ని చెలాయించడానికి వచ్చినట్లు- మన కళ్లలోకి చూస్తుంటారు. ఇంకా నన్ను చూసి నమస్కారం పెడతలేవు. నన్ను చేసి ఇంకా తల వంచుకుంటలేవు అని చూస్తుంటాడు. స్టేజీ దిగిపోయి పల్ల పల్ల చెంపలు పగులగొట్టాలని నాకు అనిపిస్తది. కానీ, పరిస్థితులు, హోదా అడ్డం వస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఇకపోతే ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు నరేందర్‌రెడ్డి, సీపీఎం సీనియర్ నేతలు రాఘవులు, తమ్మినేని వీరభద్రం తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సాగునీటి జలాలపై అవగాహన తెచ్చుకోండి


**హైదరాబాద్,ఆగస్ట్1( వెలుతురు):**

సాగునీటి జలాల్లో నారా లోకేశ్‌కు అవగాహనం లోపం ఉందని, ఆయన యంగ్‌స్టర్.. భవిష్యత్‌ను చెడగొట్టుకుంటున్నారని, అవగాహన లేకుండా మాట్లాడి ప్రజల ముందు అభాసుపాలు కావద్దని, ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌పై బిఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఇది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాదు.. పొక్కలు కొట్టేందుకు అని నారా లోకేశ్‌కు హరీశ్‌రావు వార్నింగ్ ఇచ్చారు. బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. గురువారం నారా లోకేశ్ మాట్లాడుతూ.. మిగులు జలాలు సముద్రంలో కలుస్తున్నాయి.. కనబడుతలేదా అంటున్నాడు. అధికారం ఉంది కదా.. మందబలం ఉంది.. సీఎం రేవంత్, కేంద్రం మా చేతుల్లో ఉన్నారని ఏది మాట్లాడితే అది మాట్లాడితే చెల్లుతదనుకుంటే పొరపాటని అన్నారు. మిగులు జలాలు సముంద్రంలో కలుస్తున్నాయి అంటున్నారు కదా.. ఒక వేళ నీళ్లు ఉన్నదే నిజమైతే కేంద్ర ప్రభుత్వ సంస్థలు సెంట్రల్ వాటర్ కమిషన్ మీ డీపీఆర్‌ను ఎందుకు తిప్పి పంపింది. గోదావరి రివర్ మేనేజమెంట్ బోర్డు ఎందుకు తిప్పి పంపింది. కేంద్ర ప్రభుత్వ పర్యావరణ మంత్రిత్వ శాఖ కూడా తిరస్కరించింది. నీళ్లు ఉన్నది నిజమైతే నాలుగు కేంద్ర సంస్థలు బనచర్లకు ఎందుకు తిరస్కరించాయో లోకేశ్ సమాధానం చెప్పాలి. గోదావరిలో తెలంగాణ వాటా ఎంత..? ఏపీ వాటా ఎంతో సమాధానం చెప్పాలని నారా లోకేశ్‌ను హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు పొక్క కొట్టి తీసుకుపోతున్నామా..? పొక్క కొట్టేందుకు ఇది ఏమైనా శ్రీశైలం ప్రాజెక్టా..? పోతిరెడ్డిపాడు ప్రాజెక్టా..? ఇది ఏమైనా ఉమ్మడి ఆంధ్రప్రదేశా..? కాళేశ్వరం ఒక లిఫ్ట్ ఇరిగేష్ ప్రాజెక్టు.. దీనికి పొక్క కొట్టుడు, చిల్లు కొట్టు-డు ఉండదు. ఆనాడు ఉమ్మడి ఏపీలో ఈనాటి కాంగ్రెస్ నేతలు పదవుల కోసం పెదవులు మూసుకోవడం వల్ల మీరు ఆడిందే ఆట పాడిందే పాట.. పోతిరెడ్డి పాడుకు పొక్క కొట్టి నీళ్లు తీసుకుపోయారు.. ఈనాటి కాంగ్రెస్ నాయకుల మౌనం వల్ల తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగింది. కానీ ఇక్కడున్నది బీఆర్ఎస్ పార్టీ. తెలంగాణ రాష్ట్రంగా ఉంది. ఇష్టమొచ్చినట్టు- పొక్క కొడుతాం అంటే చూసుకుంటూ ఊరుకోం అని నారా లోకేశ్‌ను హరీశ్‌రావు హెచ్చరించారు. నారా లోకేశ్ అన్ని అబద్ధాలు మాట్లాడుతున్నాడు.కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుమతి లేదని మాట్లాడుతున్నాడు. ఒకటి కాదు రెండు కాదు 11 అనుమతులు ఉన్నాయి. అన్ని రకాల అనుమతులు సాధించి కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించింది బీఆర్ఎస్ ప్రభుత్వం. మీకు అనుమానం ఉంటే ఈ అనుమతుల లేఖలు పంపిస్తాను వెరిఫై చేసుకోండి అని హరీశ్‌రావు సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టును ఎప్పుడైనా అడ్డుకున్నామా..? టీడీపీ అడ్డుకోలేదు. తెలుగు ప్రజలంతా ఒక్కటే అని సన్నాయి నొక్కులు నొక్కుతున్నాడు. మీకు తెల్వకపోతే మీ నాన్నను అడగండి.. కాళేశ్వరం ప్రాజెక్టును అడ్డుకున్నామా..? లేకపోతే ఎన్నిసార్లు అడ్డుకున్నాం అని మీ నాన్నను అడగండి. అన్ని అనుమతులు వచ్చిన తర్వాత 2018లో రద్దు చేయండి, పనులు నిలిపివేయండి అని కేంద్రానికి సీఎం చంద్రబాబు లేఖ రాశారు. కాళేశ్వరం ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ బాబు ఏడు లేఖలు రాశారు. నిన్ననేమో మేం కాళేశ్వరం వ్యతిరేకించామా..? అని లోకేశ్ సన్నాయి నొక్కులు నొక్కుతున్నాడని హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు.మాజీ మంత్రి హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. హరీష్ రావు మాట్లాడుతూ.. 'బనకచర్ల కట్టి తీరుతాం అని లోకేష్ మాట్లాడుతున్నారు.. కేంద్రం బలం, రేవంత్ రెడ్డి బలం చూసుకొని లోకేష్ మాట్లాడుతున్నారు.. లోకేష్ అలా మాట్లాడినా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు స్పందించ లేదు.. సీఎం, మంత్రులు ఎవరూ కూడా ఖండించలేదు..ఎందుకు రాష్ట్ర ప్రభుత్వం నోరు మూసుకొని ఉంది.. మేము కడితే ఎవరు ఆపుతారో చూస్తాం అని లోకేష్ అంటుంటే ..బనకచర్ల కట్టట్లేదు అని రేవంత్ రెడ్డి అంటున్నాడు.. బనకచర్ల పై లోకేష్ బరితెగింపు మాటలు మాట్లాడుతున్నారు...సాగునీటి ప్రాజెక్టుల పై లోకేష్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మండి పడ్డారు. కృష్ణా నీళ్లను తరలించి నట్టుగా గోదావరి నీళ్లను తరలించుకు పోవాలని చూస్తున్నారు.. బనకచర్ల ప్రాజెక్టు ఎలా అడ్డుకోవాలో మాకు తెలుసు.. మా హక్కులకోసం మేము మాట్లాడుతున్నాం.. మాకు హక్కులకు ఇబ్బంది కలగకుండా చేసుకుంటే మేము మాట్లాడము.. ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడు తున్నాం అని మాట్లాడుతున్నారు.. తెలంగాణ ప్రజలకు కడుపు లేదా.. మా నీళ్లు మాకు రావొద్దా.. బతుకు దెరువు కోసం అడిగితే ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టడమా.. బాబ్లీ గురించి కొట్లాడిన మీ నాన్న కూడా ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టి నట్టేనా.. అవసరం అయితే బీఆర్ఎస్ పార్టీ సుప్రీం కోర్టు కు వెళుతుంది.. బనకచర్ల ప్రాజెక్టు ఆపే వరకు పోరాడతాము.. మీరు కట్టి తీరుతాం అంటే మేము అడ్డుకొని తీరుతాం.. తెలంగాణ ను అడ్డుకుంటే ఎలా తెచ్చుకున్నామో తెలుసు కదా.. కేంద్రం నీ చేతిలో ఉంది కాబట్టి సీడబ్ల్యూసీ ని ఒప్పిస్తాం అంటున్నావు.. లీగల్ గా కొట్లాడి బనకచర్ల ఆపుతామని హరీష్ రావు స్పష్టం చేశారు.అసలు నారా లోకేశ్ వ్యాఖ్యలపై సీఎం రేవంత్ ఎందుకు నోరు మెదపడం లేదని హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు.లోకేశ్ బనకచర్ల ప్రాజెక్టు కట్టి తీరుతాం అనుమతులు తెచ్చి తీరుతాం అని మాట్లాడితే కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు. సీఎం రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎవరూ మాట్లాడరు ఖండించరు. దీన్ని బట్టి కాంగ్రెస్, టీడీపీ, బీజేపీ లోపాయికారి ఒప్పందం చేసుకున్నారని అర్థమవుతుంది. చంద్రబాబు బుల్డోజింగ్ విధానాలకు కాంగ్రెస్ బీజేపీ వంత పాడుతున్నాయి. మీరు సహకరించడం వల్లే లోకేశ్ ధైర్యంగా మాట్లాడుతున్నారు అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. సీఎం రేవంత్ తన పదవిని కాపాడుకోవడం కోసం.. బీజేపీ తమ పీఠాన్ని ఢిల్లీలో కాపాడుకునేందుకు టీడీపీకి సహకరిస్తున్నారని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## జాతీయ ఉత్తమ చలనచిత్ర అవార్డుల ప్రకటన

**న్యూఢిల్లీ,ఆగస్ట్1( వెలుతురు):**

2023 సంవత్సరానికి సంబంధించిన 71వ జాతీయ చలన చిత్ర అవార్డులను కేంద్రం ప్రకటించింది. ఈ అవార్డుల జ్యూరీ కమిటీ- శుక్రవారం కేంద్ర సమాచారం, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు నివేదికను అందజేసింది. మొత్తం 15 విభాగాల్లో అవార్డులను జ్యూరీ ఈ సందర్భంగా ప్రకటించింది. ఇక జాతీయ ఉత్తమ చిత్రంగా '12 త్ ఫెయిల్'కు అవార్డు దక్కింది. జాతీయ ఉత్తమ నటుడి అవార్డును ఇద్దరు నటులు పంచుకోవడం విశేషం. షారుక్ ఖాన్ (జవాన్), విక్రాంత్ మస్సే (12క్లాస్ ఫెయిల్)లు ఉత్తమ నటుడి అవార్డుకు ఎంపికయ్యారు. ఉత్తమ నటిగా రాణీ ముఖర్జీ (మిస్సెస్ ఛటర్జీ వర్సెస్ నార్వే - హిందీ) అవార్డుకు ఎంపికైంది. ఉత్తమ దర్శకుడి అవార్డు 'ది కేరళ స్టోరీ' డైరెక్టర్ సుదీప్తో సేన్‌ను వరించింది. జాతీయ అవార్డుల్లో తెలుగు సినిమా సత్తా చాటింది. ఉత్తమ తెలుగు చిత్రంగా ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వంలో నందమూరి బాలకృష్ణ నటించిన 'భగవంత్ కేసరీ'కి అవార్డు దక్కడం విశేషం. ఉత్తమ యాక్షన్ (స్టంట్ కొరియోగ్రఫీ)లో హన్-మాన్ చిత్రం అవార్డు అందుకోగా.. ఉత్తమ గేయ రచయితగా కాసర్ల శ్యామ్ (బలగం) అవార్డు దక్కించుకున్నాడు. ఇక హన్-మాన్ చిత్రానికి యాక్షన్




డైరెక్టర్స్‌గా నందు, పృథ్వీ పని చేశారు. బలగం సినిమాలోని ఊరు పల్లెటూరు సాంగ్‌కు జాతీయ అవార్డు దక్కింది. ఇక ఉత్తమ స్క్రీన్ ప్లే అవార్డును సాయి రాజేశ్ , నీలమ్ (బేబీ తెలుగు), రామ్ కుమార్, బాలకృష్ణన్ (పార్కింగ్ - తమిళం) అందుకున్నారు. ఉత్తమ నేపథ్య గాయకుడు పీవీయన్‌యస్ రోహిత్ (బేబీ), ఉత్తమ బాలనటు-డు/నటి అవార్డును సుకృతి వేణి (సుకుమార్ కుమార్తె - గాంధీ తాత చెట్టు- - తెలుగు), కబీర్ కందరే (జిప్సీ మరాఠీ), త్రిష, శ్రీనివాస్, భార్గవ్ (నాల్ 2- మరాఠీ) అందుకోవడం విశేషం. భగవంత్ కేసరి' అవార్డు దక్కించుకుంది. ఆ చిత్రంలో హీరోగా నటించిన నందమూరి బాలకృష్ణ ఈ పురస్కారంపై స్పందించారు. భగవంత్ కేసరి' 71వ జాతీయ చలన చిత్ర పురస్కారాల్లో ఉత్తమ తెలుగు చిత్రంగా ఎంపికవడం ఎంతో గర్వకారణం. ఈ గౌరవం మా చిత్ర బృందానికే చెందుతుంది. నిర్మాతలు సాహు గారపాటి, హరీశ్ పెద్ది, ఈ కథను అద్భుతంగా ఆవిష్కరించిన దర్శకుడు అనిల్ రావిపూడి, నటులు, సాంకేతిక నిపుణులు.. ఇలా అందరి కృషి వల్లే ఈ విజయం సాధ్యమైంది. జాతీయ అవార్డుల జ్యూరీకి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. ఇతర విజేతలకు అభినందనలు. వారి ప్రతిభ భారతీయ సినీ రంగాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తుంది. ఈ గుర్తింపు మాకు మరింత స్ఫూర్తినిస్తూ.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకుల హృదయాలను తాకే శక్తిమంతమైన కథలను అందించాలన్న మా తపనను రెట్టింపు చేస్తోందని పేర్కొన్నారు. మా సినిమా 'హను-మాన్' రెండు కేటగిరీల్లో (యానిమేషన్- వీఎఫ్ఎక్స్, యాక్షన్ కొరియోగ్రఫీ) అవార్డులు దక్కించుకోవడం ఆనందంగా ఉంది. వీఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్ వెంకట్‌కుమార్, స్టంట్ మాస్టర్స్ నందు, పృథ్వీలకు శుభాకాంక్షలు అంటూ దర్శకుడు ప్రశాంత్ వర్మ తెలిపారు. ముఖ్యమైన విభాగాల్లో (బెస్ట్ స్క్రీన్‌ప్లే, బెస్ట్ మేల్ సింగ్) 'బేబీ' సినిమా అవార్డులు దక్కించుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఇది నా కెరీర్‌కు కీలకం. ఎందుకంటే స్క్రీన్‌ప్లేకు పురస్కారం దక్కడం మామూలు విషయం కాదు. నిర్మాత ఎస్కేఎన్ నన్ను నమ్మకపోతే ఈ సినిమా సాధ్యమై ఉండేది కాదని దర్శకుడు సాయి రాజేశ్ అన్నారు.

## తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషిస్తూ అందరినీ కలగలుపుకొని ముందుకు తీసుకెళ్లిన ఘనత లక్ష్మణ్ ది

**- టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎంబి కృష్ణ యాదవ్**



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 01:**

40 సంవత్సరాల నుంచి ఉద్యోగ పరంలో మరియు టీఎన్జీవో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా మరియు తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషిస్తూ అందరినీ కలగలుపుకొని ముందుకు తీసుకెళ్లిన ఘనత లక్ష్మణ్ పదవి విరమణ సందర్భంగా శేష జీవితము కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలతో ఉండాలని టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎంబి కృష్ణ యాదవ్ మరియు టీజీవో రాష్ట్ర నాయకులు టి లక్ష్మణ్ గౌడ్ . శివ కుమార్. గోపాల్. సత్యనారాయణ. తదితరులు పాల్గొన్నారు..

## తెలంగాణలో రేషన్ కార్డుల పండుగ

పరిష్కరిస్తున్నామని వెల్లడించారు. 56941 రేషన్ కార్డులు ఉంటే 2లక్షల మందికి సన్నబియ్యం అందజేస్తున్నామని ప్రకటించారు. అభివృద్ధి పనుల్లో తమ ప్రభుత్వం రాజకీయం చేయదని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. శుక్రవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం రేషన్ కార్డుల పంపిణీని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. స్థానిక ఫంక్షన్ హాల్లో ఏర్పాటు- చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరిచందన, కార్పొరేటర్లు సీఎన్ రెడ్డి, దేదీప్య, రాజ్‌కుమార్ పటేల్ తదితరులతో కలిసి లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. 11 ఏళ్ల తర్వాత తొలిసారిగా ప్రజాపాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులను అందజేసిందని ప్రకటించారు గత కేసీఆర్ ప్రభుత్వం పేదలకు ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించలేదని.. తమ ప్రభుత్వంలో రేషన్ కార్డుల కోసం ప్రజల ఎదురుచూపులకు తెరపడిందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ సభలో వెంగళరావు నగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్య మాట్లాడుతూ.. గత కేసీఆర్ ప్రభుత్వాన్ని విమర్శించడం సరికాదని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృతంలోని తెలంగాణ ప్రభుత్వం సుమారు 6 లక్షల పై చిలుకు కార్డులను అందజేశామని తెలిపారు. దేదీప్య మాట్లాడుతుండగా మంత్రి పొన్నం ప్రభాకర్ అడ్డు తగిలారు. అప్పుడు మీ ప్రభుత్వం చేసిన ప్రతి విషయం ప్రజలు గమనించారని అన్నారు. అనంతరం దేదీప్య మాట్లాడిన తర్వాత ఆక్వా చైర్మన్ రాఘవరెడ్డి గత కేసీఆర్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఆ సమయంలో దేదీప్య మాట్లాడేందుకు ప్రయత్నించగా చాల్లే అమ్మ కూర్చో అంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. పేదలకు నిజమైన సేవ చేసే పార్టీ కాంగ్రెస్ అని ఉద్ఘాటించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా తెలంగాణలో భారీ సంఖ్యలో రేషన్ కార్డులను తమ ప్రభుత్వం అందజేస్తోందని ఆక్వా చైర్మన్ రాఘవరెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశం అనంతరం వెంగళరావు నగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్య మీడియాతో మాట్లాడారు. రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని రాజకీయ సభగా నిర్వహించారని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గానికి సంబంధం లేని వ్యక్తులను సభపై కూర్చోబెట్టారని మండిపడ్డారు. గత కేసీఆర్ ప్రభుత్వాన్ని విమర్శించడం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. ఆరు గ్యారెంటీ-లు ఇస్తామని గద్దెనెక్కిన రేవంత్ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో విఫలమైందని ధ్వజమెత్తారు కార్పొరేటర్ దేదీప్య. ఉచిత కరెంటు-, గ్యాస్ పథకం సరిగా అమలు కావడం లేదని కార్పొరేటర్ దేదీప్య విమర్శించారు. ఇప్పటికైనా గత ప్రభుత్వాలను విమర్శించడం మాని ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని సూచించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికలో దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కుటుంబంలో కేసీఆర్ ఎవరికీ సీటు- కేటాయించిన బీఆర్ఎస్ శ్రేణులంతా కలిసి పనిచేస్తామని ఉద్ఘాటించారు. ఉప ఎన్నికలో సీటు- ఆశిస్తున్నారా అని మీడియా ప్రతినిధులు అడిగిన సమాధానానికి బదులుగా పార్టీ సీటు- కేటాయిస్తే బరిలో ఉండేందుకు తాను సిద్ధమని ప్రకటించారు. అదే సమయంలో పార్టీ తరఫున ఎవరికీ సీటు- కేటాయించిన పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని దేదీప్య పేర్కొన్నారు.

## అలా ఎన్‌కౌంటర్ నుంచి బయటపడ్డా

**- ఆనాటి ఘటనపై రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు**

**హైదరాబాద్,ఆగస్ట్1( వెలుతురు):**



తనను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్‌కౌంటర్ చేయాలని ప్లాన్ చేసినట్లు- ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓ టీ-వీ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. నాడు జరిగిన సంచలన విషయాలను వివరించారు. తాను హిందువాహినిలో చేరి యువతను ధర్మం వైపు ఆకర్శితులయ్యేలా కార్యక్రమాలు చేపట్టానని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో తమ కార్యక్రమాలకు ఎప్పుడూ ఏదో ఒక గొడవ సృష్టించేవారని, తాము ఎక్కడికి వెళితే అక్కడ 144 సెక్షన్ అమలు చేసేవారని రాజాసింగ్ తెలిపారు. ఎవరైనా హిందువులను మతం మార్చాలని ప్రయత్నిస్తే తాము అడ్డుకునే వాళ్లమన్నారు. మా వల్ల ఏదో ఒక గొడవ జరుగుతోందని అప్పటి కాంగ్రెస్ గవర్నమెంట్ కుట్రలు చేసింది. లేనిపోని కేసులు పెట్టి జైలుకు పంపారు. అప్పుడు కూడా ఆగలేదు. జైలుకు వెళ్లాం బయటకు వచ్చాం. మళ్లీ ధర్మం కోసం కార్యక్రమాలు చేశామని తెలిపారు. ఇలా ఎన్‌కౌంటర్ మిస్టరీని కూడా బయటపెట్టారు. కాంగ్రెస్ హయాంలో మమ్మల్ని ఎన్‌కౌంటర్ చేయాలని ప్లాన్ చేశారని రాజాసింగ్ తెలిపారు. నన్ను, నాతో పాటు- ఓ హిందూవాహిని కార్యకర్తను అడివిలోకి తీసుకెళ్లారు. ఎన్‌కౌంటర్ చేయడానికి ప్లాన్ చేశారు. నన్ను ఎన్‌కౌంటర్ చేయబోయే పోలీస్ కట్టర్ హిందు. నా గురించి ఆయనకు తెలియదు. ఉన్నతాధికారులు నన్ను ఎన్‌కౌంటర్ మాత్రమే చేయాలని ఆయనకు చెప్పారు. ఆ పోలీసు నన్ను అడవిలోకి తీసుకెళ్లి జీపు నుంచి కిందికి దింపారు. పరిగెత్తమని చెప్పాడు. ఆయన తన గన్ లోడ్ చేసుకుంటున్నాడు. అప్పుడే నాకు అర్థం అయ్యింది నన్ను ఎన్‌కౌంటర్ చేస్తారని.. 'ఉరకడం ఎందుకు సార్.. ఇక్కడే కాల్చేయండి.' అని నేను ఆ పోలీసు అధికారికి చెప్పాను. ధర్మం కోసం చావాలనే మా కల ఇక్కడే చంపేయండి అని చెప్పాను. దీంతో ఆ పోలీసు అధికారి ఆలోచనలో పడ్డారు. వీళ్లు ధర్మం గురించి మాట్లాడుతున్నారేంటి? అని ఆలోచించారు. ఇంతకు మీరు ఎవరు? అని ఆ ఆఫీసర్ అప్పుడు మమ్మల్ని అడిగారు. దాదాపు రెండు గంటల పాటు- మా చరిత్ర ఆయనకు చెప్పాం. మిమ్మల్ని చంపి ఉంటే పెద్ద పాపం అయి ఉండేది అని ఆ పోలీస్ ఫీల్ అయ్యారు. దీంతో కొన్ని ఛానెల్స్‌కి ఆ పోలీసే స్వయంగా 'రాజాసింగ్‌ను ఎన్‌కౌంటర్ చేయబోతున్నారు.' అని మీడియాకు లీక్ చేశారు. దీంతో టీవీల్లో ఈ వార్త వచ్చింది. దీంతో నన్ను ఎవరైతే ఎన్‌కౌంటర్ చేయాలని పోలీసులకు ఆదేశాలు ఇచ్చారో వాళ్లే ఆపేయాలని ఈ అధికారికి ఫోన్ చేశారు. అలా ఎన్‌కౌంటర్ నుంచి బయట పడ్డామని రాజాసింగ్ సంచలన విషయాలు బయటపెట్టారు.

## కమ్యూనిస్టులు కోరుకునే పరిపాలనను

# కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుంది

**- పేదల కనీస అవసరాలైన కూడు, గూడు, గుడ్డ కోసం కమ్యూనిస్టులు పోరాటం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేసుకుంటూ వస్తోంది.**

**- నవ తెలంగాణ పత్రిక పదవ వార్షికోత్సవం పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, సమాచార, పౌరసంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 01:**

నిజాన్ని నిర్భయంగా రాసే నవ తెలంగాణ పత్రిక పదవ



వార్షికోత్సవం సందర్భంగా హృదయపూర్వక అభినందనలు. పత్రికా నిర్వహణలో ఎన్నో ఇబ్బందులున్నా ఒక నిబద్ధతతో ముందుకు సాగుతోంది. కమ్యూనిస్టు సోదరులు పేదల పక్షాన నిలిచి ప్రభుత్వం చేసే తప్పులను ప్రశ్నిస్తుంటారు. పేదలకు అండగా నిలుస్తుంటారు. వారి పోరాటాలలో నిజాయితీని గుర్తించి ఈ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు కనీస అవసరాలైన కూడు, గూడు, గుడ్డ విషయంలో పనిచేస్తోంది. పేదల కోసం ఈ ప్రభుత్వం 200 శాతం నిజాయితీ పని చేస్తున్న విషయాన్ని ఈ 19నెలల ప్రజా ప్రభుత్వ పాలనలో గమనించవచ్చు. గడచిన పదేళ్ల కాలంలో పాలనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ ప్రజా ప్రభుత్వ పాలనను పరిశీలించండి. ఆ నాటి గులాబీ రంగు పార్టీ, గులాబీ రంగు ఛాయలు ఉన్నప్రతికలు మంచిని మంచిగా చెప్పకపోయినా, వక్రీకరించి, అడ్డదారిలో వార్తలను వ్రాసిన సంగతి మీకు విదితమే. ఎవరు వ్యతిరేకంగా వ్యవహరించినా ఉక్కుపాదంతో అణచివేత ధోరణి అవలంభిస్తూ ఆర్ధికంగా, భౌతికంగా ఛిన్నాభిన్నం చేసింది. ఈ ప్రభుత్వం పత్రికా స్వేఛ్ఛను గౌరవిస్తూనే సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆర్థికంగా సహకరించకపోయినా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను పట్టుదలతో ప్రజలకు అందిస్తున్నాం. గత ప్రభుత్వం చేసిన ఒకటి రెండు మంచి పనులను కూడా కొనసాగిస్తున్నాం. అయితే గులాబీ రంగు వేసుకున్న పత్రికలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోపాటు అధికారులు, ప్రభుత్వ ప్రజా ప్రతినిధులపై వారి స్వలాభం కోసం అసంబద్ధంగా వార్తలను పతాక శీర్షికలలో ప్రచురించినా ఈ ప్రజా ప్రభుత్వం సానుకూల దృక్పధంతో సాగుతోంది. నాటి నుంచి పత్రికా స్వాతంత్ర్యాన్ని అపహాస్యం చేస్తూ ఉక్కుపాదంలో ప్రత్యర్థులను వేధించే గులాబీరంగు పాత్రికేయాన్ని ఒక స్థాయి వరకు మాత్రమే ఉపేక్షిస్తాం. ఇక నవ తెలంగాణ పత్రిక విషయానికి వస్తే .. మీరు మమ్మల్ని పొగడవద్దు. నిజాన్ని నిర్భయంగా రాసే ప్రక్రియ కొనసాగించండి. మేం చేసే తప్పులను పత్రికా పరంగా మా దృష్టికీ తీసుకురండి. ప్రభుత్వ పరంగా నవ తెలంగాణకు మా సంపూర్ణ సహాయ సహకారాలను సమాచార శాఖ మంత్రి అందిస్తామని తెలియజేస్తున్నాం. నవతెలంగాణపై పూర్తి సానుకూలతతో ఉంటూ మీకు పూర్తి మద్దతు తెలియజేస్తున్నాం.



# బీజేపీ పార్టీ బీసీలకు వ్యతిరేకం

**తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్**



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 01:**

ఆగస్టు 02 శనివారం నాడు బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు ఆధ్వర్యంలో జరిగే బీసీల దీక్షా బీసీ సమాజానికి ద్రోహం తలపెట్టేదిగా ఉన్నది అని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ శనివారం ఇందిరా పార్కు లో జరిగే బీజేపీ బీసీ సభను ఉద్దేశించి ఎద్దేవా చేశారు, పార్లమెంట్ లో సమగ్ర కులగణ ను అడ్డుకున్న బీజేపీకి బీసీలగురించి మాట్లాడే నైతిక అర్హత లేదని ఆయన అన్నారు, బీజేపీ పార్టీ పుట్టిందే అగ్రకులాల అభ్యున్నతికోసమే తప్ప బలహీన వర్గాలకు మేలు చెయ్యడానికి కాదన్నారు, ఆగస్టు నెల 05- 2025,నాడు రాహుల్ గాంధీ నాయకత్వం లో తెలంగాణ రాష్ట్రం లోని బీసీల కు విద్య. ఉద్యోగ, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లకోసం పార్లమెంటు లో ఇచ్చే వాయిదా తీర్మానానికి బీజేపీ వ్యతిరేకమా అనుకూలమా అనిచెప్పి ఇందిరా పార్కు లో ధర్నా చెయ్యాలని డిమాండ్ చేశారు, బీసీ రిజర్వేషన్ల అంశం ఎప్పుడు తెర మీదికి వచ్చిన బీజేపీ పార్టీ బీసీలకు నష్టం చెయ్యాలని కుట్రలు షురూ చేస్తుంది, బి. పి, మండల్ ఉద్యమం ఉవ్వెత్తున వచ్చినప్పుడు ఆనాటి బీజేపీ అగ్ర శ్రేణి నాయకత్వం ఎల్. కె, అద్వానీ, కమండల్ ఉద్యమం పేరుతో బీసీలను మోసం చేసి బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవాలని కుట్రలు చేశారు,ఆనాటి ప్రధాని వి. పి. సింగ్ బీజేపీ కుట్రలను తిప్పికొట్టి మండల్ కమిషన్ రిపోర్ట్ ను అమలు చేశారు, ఇప్పుడు మళ్లీ బీసీల రిజర్వేషన్ల పెంపు డిమాండ్ తెరపైకి రాగానే వీటితో ఉన్న ముస్లిం రిజర్వేషన్ల ను సాకుగా చూపించి మొత్తనికే మోసం చెయ్యాలని బీజేపీ నాయకత్వం కుట్రలు చేస్తున్నారు, బీజేపీ పార్టీ లో బీసీ నేతలు ఆలోచించుకొని ఆ పార్టీ కి రాజీనామా చేసి బయటకు రావాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం డిమాండ్ చేస్తుంది, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు ప్రెస్ మీట్ పెట్టి తెలంగాణ 42% బీసీ రిజర్వేషన్లు, రాజ్యాంగ లోని 9వ షెడ్యూల్ చేర్చలేమని కుండ బద్దలు కొట్టి నట్టు చెప్పడమే బీసీల అభ్యున్నతిపై బీజేపీ పార్టీ కి చిత్తశుద్ధిలేదు అనేది అర్థం అవుతుంది, బీసీలపై బీజేపీది సవితి తల్లిప్రేమే తప్ప,మొసలి కన్నీరే తప్ప, నిజమైన ప్రేమ బీసీలపై లేదని బీసీ సమాజం గమనించాలి అందుకే బీసీ సమాజం బీజేపీ పార్టీ కి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన మాట్లాడుతూ అన్నారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్, ఎర్ర శ్రీహరి గౌడ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, గిరగాని భిక్షపతి రాష్ట్ర కార్యదర్శి, కొండపల్లి రజిత పటేల్ బీసీ మహిళ సంఘం రాష్ట్ర కార్యదర్శి, ఎర్రం సంజీవ్ రాష్ట్ర కార్యదర్శి. దోర్గి శ్రీనివాస్ రాష్ట్ర నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## సైబర్ వారియర్స్ కి సైబర్ క్రైమ్ నియంత్రణపై అవగాహన కార్యక్రమం

**-సైబర్ వారియర్స్ అందరికీ టిషర్ట్ పంపిణీ**

**-అవగాహన, అప్రమత్తతే ముఖ్యం**

**-జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు**



**మెదక్ వెలుతురు న్యూస్ ఆగస్టు 01:**

నేటి డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో,ప్రతి పోలీస్ సిబ్బంది ఈ రంగంలో పూర్తి అవగాహన కలిగి ఉండటం అవసరమని అందుకే మెదక్ జిల్లా పరిధిలో సైబర్ క్రైమ్ నియంత్రణపై సిబ్బందికి ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ సైబర్ నేరాలు నిరోధించేందుకు ప్రతి పోలీస్ అధికారి సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగుపరుచుకోవాలి.ప్రతి కేసును సీరియస్‌గా తీసుకుని బాధితులకు తక్షణ న్యాయం జరిగేటట్లు చూడాలి. సైబర్ నేరాలపై సమగ్ర అవగాహనతోనే సమర్థవంతమైన చర్యలు తీసుకోవచ్చు.అందుకే పోలీస్ సిబ్బంది నిరంతరం నూతనమైన జ్ఞానం నేర్చుకోవాలి.సైబర్ సెల్‌ను బలోపేతం చేయాలి.ప్రతి పోలీస్ స్టేషన్‌లో సైబర్ నేరాలపై నిపుణులుగా ఏర్పడాలి.ప్రజలకు తరచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.1930 మరియు https://www.cyber-crime.gov.in నెంబర్ ద్వారా వెంటనే ఫిర్యాదు చేయాల్సిన అవసరాన్ని ప్రజలకు తెలియజేయాలి.మెదక్ జిల్లా పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించేటటువంటి సైబర్ వారియర్స్ అందరికీ తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, హైదరాబాద్ వారి " టీ షర్ట్స్ " అందివ్వడం జరిగింది. పోలీసు స్టేషన్లో సైబర్ వారియర్స్ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటారని. ఎవరైనా సైబర్ నేరానికి గురి అయితే వెంటనే గోల్డెన్ అవర్లో సంప్రదించినట్లు అయితే డబ్బును తిరిగి తెచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని అన్నారు.నూతన పద్ధతులతో సైబర్ నేరగాళ్ళు ప్రజలకు ఆశ చూపి మోసాలకు పలు పడుతున్నారని కాబట్టి ప్రజలు పూర్తి అవగాహనతో, అప్రమత్తంగా ఉండాలన్నారు.



# సంపాదకీయం..

# విపత్తు సాయం కోసం ప్రత్యేక దళం !



విపత్తుల సమయంలో సకాలంలో స్పందించేలా వ్యవస్థను పటిష్టం చేసుకోవాల్సిన అవసరం ఉంది.విపత్తు నిర్వహణకు కూడా ఆర్మీలాంటి దళాన్ని ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తే మంచిది. భూకంపాలు, అగ్నిప్రమాలు, వరదలు లాంటి ప్రమాదాల సమయాల్లో తక్షణం స్పందించేలా శిక్షణ ఇవ్వాల్సి ఉంటుంది. దేశంలో ఎక్కడ ఏ మూల ప్రమాదం జరిగినా సహాయక చర్యలకు దిగేలా తీర్చిదిద్దాలి. ఇలాంటి దళాలను ఏర్పాటు చేయడంతో పాటు,ఆర్థిక సంపత్తిని కూడా కట్టిబెడితే మంచిది. దీనిద్వారా విపత్తు నిర్వహణతో పాటు, నిరుద్యోగ సమస్యకూడా కొంతమేర తీరవచ్చు. విపత్తు నిర్వహణ అన్నది ఉమ్మడి వ్యవహారంగా ఉంటనే ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు తక్షణం ఆదుకునేలా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. దీనికి ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటు చేసుకోవాలి. ప్రత్యేకంగా నిధులను సమకూర్చాలి. లేదా కేంద్ర,రాష్ట్రాలు ఉమ్మడిగా నిధులు సమకూర్చాలి. అలాగే దీనిని సైన్యంలో ఒక భాగంగా చేస్తే మంచి ఫలితాలు వస్తాయి. భారత్ లాంటి దేశానికి ఇది తక్షణావసరమని పాలకులు గుర్తించాలి. ఇప్పటివరకు జరిగిన అనేక విప్తతులను దృష్టిలో పెట్టుకుని తగిన తర్ఫీదు ఇచ్చి స్వయం శక్తిగా దీనిని రూపొదించాలి. దేశంలో ఎక్కడ ఏ మూలన ఎలాంటి ఉపద్రవం వచ్చిపడినా తక్షణం రంగంలోకి దిగేలా అన్ని రాష్ట్రాల్లో సన్నద్ధంగా ఉండేలా చూడాలి. ఈ దిశగా ఆలోచ నలు చేసి ఆచరణకు సిద్ధపడాలి. ఎన్డీఆర్ఎఫ్ దళాలు ఉన్నా దానిని మరితంగా పటిష్టం చేయాలి. దీనికి ఆర్మీ తరహా వ్యవస్థ అవసరం ఉంది. దేశంలో ఏ మూల ఎలాంటి ఉపద్రవం ముంచుకుని వచ్చినా సకాలంలో చేరుకుని సేవలు అందించే విధంగా తయారు కావాల్సి ఉంది. రైలు ప్రమాదాలు కావచ్చు.. వరదలు, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో సకాలంలో సత్వర సేవలు అందించే వీలు కలుగుతుంది. ఇటీవలి వరదలు, రైలు ప్రమాదాలు చూశాక శిక్షిత సిబ్బందంది అవసరముందని తెలుస్తోంది. దానికి సాంకేతికంగా సహాయ సహకారం అందించాలి. ప్రస్తుతానికి విపత్తులను ఎదుర్కోవడంలో ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు అనుసరించిన మార్గాలే ఇప్పుడు శరణ్యంగా మారాయి. ఈ దుస్తితి పోవాలంటే ఓ అత్యున్నత వ్యవస్థ అవసరం అన్నది గుర్తించాలి. కేంద్రరాష్ట్రాలు ఇందుకు ముందుకు రావాలి. ఉమ్మడిగా వ్యవస్థను తయారు చేసుకోవాలి. దీనిని ఆర్మీలో భాగంగా చేస్తే మరీ మంచిది. సాధారణ ఆర్మీ ఇలాంటి సమయాల్లో అంతగా పనిచేయకపోవచ్చు. కానీ అప్పుడు ఎక్కడ ఏ ఉపద్రవం వచ్చినా రంగంలోకి దిగేలా అవకాశం ఉంటుంది. ఏటా దేశవ్యాప్తంగా భారీ వర్షాల కారణంగా వరదలు ముంచెత్తుతున్నాయి. భారీ వర్షాల మూలంగా పెద్దయెత్తున నీరు వచ్చి చేరుతుండడంతో ప్రధానమైన డ్యాముల గేట్లను తెరవాల్సి రావడంతో దిగువన ఉన్న లోతట్టు ప్రాంతాలు జలదిగ్బంధనంలో చిక్కుకుని విలవిల్లా డుతున్నాయి. విపత్తుల సమయంలో స్వతంత్ర వ్యవస్థ రంగంలోకి దిగి ప్రజలను కాపాడడంతో పాటు, సహయాక చర్యల్లో నిమగ్నమయ్యేలా ఉంటే విమర్శలకు ఆస్కారం ఉండదు. హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక, కేరళ తమిళనాడు, తెలంగాణ, ఎపిల్లో ఏటా కుండపోతగా కురుస్తున్న వర్షాలతో ప్రజాజీవనం అతలాకుతలం అవుతున్నాయి. పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు, విరిగిపడుతున్న కొండ చరియలు, తెగిపోయిన రోడ్లు సాధారణ పౌర జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. లోతట్టు ప్రాంత ప్రజలను సకాలంలో సహాయక శిబిరాలకు తరలించడం, ప్రాణనష్టాన్ని తగ్గించగలగడం అన్నది ఇలాంటి సమయాల్లో ముఖ్యం. పునరావాస శిబిరాల్లో బాధితులకు మంచినీరు, ఆహారం, మందులు వంటి కనీస సదుపాయాలు కల్పించడం, అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం కూడా ముఖ్యమే. ప్రత్యేక యంత్రాంగం ఉండివుంటే వెంటనే రంగంలోకి దిగి యుద్ధ ప్రాతిపదికపై సహాయక చర్యలు చేపట్టే వీలుంటుంది. ప్రస్తుత వ్యవస్థలో ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షితంగా బయటకు తీసుకురావడంలో కేంద్ర, రాష్ట్ర విపత్తు, సహాయక బృందాలు ప్రశంసనీయమైన కృషిచేస్తున్నాయి. అయితే ఇందులో ప్రధాన భూమిక రాష్ట్రాలదిగానే ఉంటోంది. అలాగాకుండా వ్యవస్థ ఉంటే సాయం కోసం కేంద్రంవైపు చూడాల్సిన ఆగత్యం రాదు. ఇప్పటికే స్వచ్ఛంద సంస్థలు, సహకార సంఘాలు, చలన చిత్ర పరిశ్రమ, ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజలు ఉదారంగా ముందుకు వచ్చి విరాళాలందిస్తున్నారు. అయితే ఏటా ఎక్కడో ఓ చోట ఇలాంటి విపత్తులు సర్వ సాధారణంగా మారిన దశలో ప్రత్యేక,శాశ్వత ఏర్పాటు అవసరాన్ని గుర్తించాలి. అసాధారణ వరదలు కావడంతో పెద్దయెత్తున ఆస్తినష్టం కలిగించాయి. ఇటీవలి వరదల్లో వేల ఎకరాల్లో పంటలు తుడిచి పెట్టుకునిపోయాయి. రాష్ట్ర విపత్తుల నిర్వహణ, సహాయక అథారిటీని పటిష్టపరచినప్పటికీ ఇప్పుడు సంభవించిన విపత్తు అసాధారణమైనది. దీనిని ఎదుర్కోవడం అంత తేలికేమీ కాదు. అయినా, పరిస్థితి తీవ్రతకు మించిన వేగంతో ప్రభుత్వం కదిలింది. నదికి ఇరువైపులా వున్న ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసింది. ఇకపోతే విపత్త బృందం ఉంటే నష్టం అంచనా కూడా వెంటనే గుర్తించవచ్చు. లేకుంటే కేంద్రబృందం ఎప్పుడో నెల తరవాత రావడం...పోటోలు చూడడం.. అంచనా వేయడం జరుగుతోంది. అలా గాకుండా వెంటనే నష్టం అంచనాలు కూడా జరిగిపోవాలి. సహాయక చర్యలతో పాటు పునరావాస చర్యల్లో కూడా ఈ బృందాలు పాల్గొనేలా చేయాలి. ఇలా చేస్తే మంచి ఫలితాలతో పాటు సకాలంలో సాయం అందగలదు.

## చేనేత మరమగ్గాలకు ఉచిత విద్యుత్

**- ఇచ్చిన హామీ మేరకు చంద్రబాబు ఆమోదం**



**కడప,ఆగస్ట్1( వెలుతురు):**
చేనేతలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. శుక్రవారం ఆగస్టు1 నుంచే ఉచిత విద్యుత్ అమలుకు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశం ఇచ్చారు. మగ్గాలకు 200 యూనిట్లు-, మర మగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లు ప్రకటించారు. నేతన్నల ఉచిత విద్యుత్‌కు రూ.125 కోట్ల వ్యయాన్ని ఏపీ ప్రభుత్వం ఖర్చు చేయనుంది. అయితే, 50 వేల మగ్గాలు, 15 వేల మర మగ్గాలు కలిగిన కుటుంబాలకు ఉచిత విద్యుత్ ద్వారా లబ్ధి చేకూరనుంది. చేనేతలకు ఇచ్చిన ఎన్నికల హామీని సీఎం చంద్రబాబు దృష్టికిమంత్రి సవిత తీసుకెళ్లారు. జాతీయ చేనేత దినోత్సవానికి వారం ముందుగానే ఉచిత విద్యుత్ పథకం అమలుకు సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. చేనేతలకు ఇచ్చిన ఎన్నికల హామీని నెరవేర్చడంపై సీఎం చంద్రబాబుకు మంత్రి సవిత ధన్యవాదాలు తెలిపారు. కడప జిల్లాలోని జమ్మలమడుగులో శుక్రవారం సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా చేనేతల ఉచిత విద్యుత్ అమలుపై సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు, వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిన రాజధాని రైతు కూలీ పెన్షన్లను కూటమి ప్రభుత్వం తిరిగి మంజూరు చేసింది. ఈ సందర్భంగా కృష్ణయపాలెం గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు రాజధాని రైతులు పాలాభిషేకం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాజధాని రైతు కూలీ పెన్షన్లను నిలిపివేసింది. రాజధాని ప్రాంత రైతు కూలీలకు పెన్షన్లు మంజూరైన నేపథ్యంలో హర్షం వ్యక్తం చేశారు కూలీలు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్లను యథావిధిగా కొనసాగిస్తామని ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇచ్చిన మాటకు చంద్రబాబు కట్టుబడి పెన్షన్లను మంజూరు చేయటం పట్ల రాజధాని రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## జగన్ లిక్కర్ డెన్‌ల డాన్

### - ఆదినారాయణ



**కడప,ఆగస్ట్1( వెలుతురు):**
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పీ4 (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్టనర్‌షిప్) కార్యక్రమాన్ని పీ5గా భాజపా ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి అభివర్ణించారు. ఐదో 'పి'ని 'పవర్‌ఫుల్' అని ఆయన పేర్కొన్నారు. వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గం గూడెం చెరువులో సీఎం చంద్రబాబు పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం నిర్వహించిన ప్రజావేదికలో సీఎం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ.. మంత్రి లోకేశ్‌ను తండ్రికి మించిన తనయుడంటూ సీఎం చంద్రబాబు ఎదుటే ప్రశంసించారు. ఈ క్రమంలో జగన్‌పై ఆయన విమర్శలు గుప్పించారు. జగన్ లిక్కర్ డెన్‌ల డాన్. సూపర్ సిక్స్ పథకాలతో కడప జిల్లాలో జగన్‌కు సూపర్ చెక్ పెడతాంఅని ఆదినారాయణరెడ్డి అన్నారు. అబద్ధాలు, అసత్య ప్రచారాలకు జగన్ బ్రాండ్ అంబాసిడర్ అన్నారు.

## కానిస్టేబుళ్ల ఫలితాలు విడుదల

**అమరావతి,ఆగస్ట్1( వెలుతురు):**
ఏపీలో 6,100 పోలీసు కానిస్టేబుళ్ల పోస్టుల భర్తీకి సంబంధించి తుది ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయి. మంగళగిరిలోని డీజీపీ కార్యాలయంలో హోంమంత్రి అనిత వీటిని విడుదల చేశారు. డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఛైర్మన్ ఆర్.కె.మీనా పలువురు ఉన్నతాధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు. గండి నానాజి 168 మార్కులతో ప్రథమ స్థానంలో, జి.రమ్య మాధురి (159) రెండో స్థానంలో, మెరుగు అచ్యుతారావు(144.5) మూడో స్థానంలో నిలిచారు.

## బీహార్‌లో ముసాయిదా ఓటర్ల జాబితా

**- వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచిన ఇసి**

**- సబంధిత అధికారల వద్ద అభ్యంతరాల పరిశీలన**





**న్యూఢిల్లీ,ఆగస్ట్1( వెలుతురు):**
బీహార్‌లో ముసాయిదా ఓటర్ల జాబితాను భారత ఎన్నికల సంఘం శుక్రవారం ప్రచురించింది. ఓటర్లు ఇసిఐ వెబ్‌సైట్‌లో వారిపేర్లను తనిఖీ చేసుకోవచ్చు. ఇసిఐ జాబితా ప్రకారం.. జూన్‌లో ఎస్ఐఆర్ ప్రారంభం కావడానికి ముందు బీహార్‌లో 7.93 కోట్ల మంది నమోదిత ఓటర్లు ఉన్నారు. అయితే తాజాగా విడుదలై ముసాయిదా జాబితాలో ఎంతమంది ఓటర్లు ఉన్నారో తెలియాల్సి వుంది. ముసాయిదా జాబితా ప్రచురణతో పాటు- ' క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాల' పక్రియ కూడా ప్రారంభమైంది. ఇది సెప్టెంబర్ 1 వరకు కొనసాగనుంది. ఈ సమయంలో ముసాయిదాలో పేర్లను తప్పుగా తొలగించారనే ఫిర్యాదులు ఉన్నవారు సంబంధిత అధికారులను సంప్రదించవచ్చు. ఈ ఏడాది చివరలో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇసిఐ బీహార్‌లో చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల సవరణపై ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న కేంద్ర ఎన్నికల సంఘం.. ఇటీవల రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను చేపట్టిన సంగతి తెలిసిందే. ఆ పక్రియ అనంతరం ఓటరు ముసాయిదా జాబితాను ఈసీ శుక్రవారం విడుదల చేసింది. దీన్ని ప్రధాన రాజకీయ పార్టీలకు అందజేసింది. అయితే, ప్రస్తుతానికి ఈ ముసాయిదా జాబితాలో చేర్చిన వివరాలు ఇంకా వెబ్‌సైట్‌లో పూర్తిగా అందుబాటులోకి రాలేదు. కానీ, ఓటర్లు ఈసీ వెబ్‌సైట్‌లో తమ పేర్లను చెక్ చేసుకోవచ్చని అధికారులు వెల్లడించారు. ఈ జాబితాలో సవరణలకు నెల రోజులు అంటే సెప్టెంబరు 1 వరకు గడువు కల్పించారు. అర్హులైన వ్యక్తుల పేర్లను జాబితాలో చేర్చడానికి, అనర్హులుగా భావించినవారి పేర్లను తొలగించడానికి పౌరులు, రాజకీయ పార్టీలు ఈలోగా ప్రతిపాదనలు చేయొచ్చని అధికారులు స్పష్టంచేశారు. ముసాయిదా జాబితాను రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో.. గుర్తింపు పొందిన పార్టీలకు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రత్యేక సమగ్ర సవరణకు ముందు రాష్ట్రంలో 7.93 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈ సవరణ చేపట్టగా.. కీలక విషయాలు బయటపడిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో 52 లక్షల మంది ఓటర్లు సంబంధిత చిరునామాల్లో లేరని వెల్లడైంది. 18 లక్షల మంది ఓటర్లు చనిపోగా, 26 లక్షల మంది ఇతర నియోజక వర్గాలకు మారినట్లు- ఈసీ తెలిపింది. మరో ఏడు లక్షల మంది ఓటర్లు రెండుచోట్ల ఓటు- నమోదు చేసుకున్నట్లు- అధికారుల పరిశీలనలో తేలింది. అయితే, ఈ సమగ్ర సవరణను కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఉద్దేశపూర్వకంగానే ఓటర్లను తొలగిస్తున్నారని దుయ్యబట్టాయి. దీనిపై సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ప్రస్తుతం ఈ వ్యవహారం అత్యున్నత న్యాయస్థానం వద్ద పెండింగ్‌లో ఉంది.

## మాలెగావ్ కేసులో కొత్త విషయాలు

**- ఆర్ఎస్ఎస్ చీఫ్ భగవత్ అరెస్ట్‌కు అప్పట్లో కుట్ర**

**- మాజీ ఏటీఎస్ అధికారి మహబూబ్ ముజావ్ ప్రకటన**



**న్యూఢిల్లీ,ఆగస్ట్1( వెలుతురు):**
దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 2008 నాటి మాలేగావ్ బాంబు పేలుళ్ల కేసులో నిందితులందరినీ ముంబయిలోని ప్రత్యేక కోర్టు నిర్దోషులుగా ప్రకటించిన క్రమంలో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. నాటి యూపిఎ హయాంలో జరిగిన ఈ కేసులో సాధ్వి ప్రజ్ఞా ఠాకూర్‌పై నేరం మోపారు. తాజా తీర్పుతో ఆమెతో పాటు పలువురు నిర్దోషులుగా తీర్పువచ్చింది. ఈ క్రమంలో నాటి కేసు విచారణ బృందంలో ఉన్న మాజీ ఏటీఎస్ అధికారి మహబూబ్ ముజావ్ మాట్లాడుతూ కీలక ఆరోపణలు చేశారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్‌ను అరెస్టు చేయాలని అప్పట్లో తనకు ఆదేశాలు వచ్చాయని తెలిపారు. దీంతో ఇప్పుడు ఈ విషయం సంచలనంగా మారింది. అంటే ఇదంతా కుట్రపూరితంగా సాగిందని తెలుస్తోంది. శుక్రవారం ముజావ్ ఓ వార్తాసంస్థతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కేసు దర్యాప్తునకు సంబంధించి కొంతమంది వ్యక్తులను అరెస్టు చేయాలని తనకు ఆదేశాలు వచ్చాయని తెలిపారు. వారిలో రామ్ కల్సంగ్రా, సందీప్ దాంగే, దిలీప్ పాటిదార్‌తో పాటు- ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ కూడా ఉన్నారన్నారు. అలాంటి ప్రభావం చూపే వ్యక్తిని అరెస్టు చేయడం అంటే అది తన శక్తికి మించిందన్నారు. ఈ కేసు దర్యాప్తు అధికారిగా ఉన్న పరమ్‌బీర్ సింగ్‌తో పాటు- మరికొంతమంది ఉన్నతాధికారులు ఈ ఆదేశాలను తనకు ఇచ్చినట్లు- ఆయన తెలిపారు. వారి సూచనల ప్రకారం.. తనకు సాయం చేసేందుకు రాష్ట్రం నుంచి దాదాపు పది మంది సిబ్బందిని సమకూర్చారన్నారు. నిధులు సమకూర్చడంతో పాటు- అధికారికంగా రివాల్వర్ కూడా జారీ చేశారని ముజావ్ తెలిపారు. అయితే, ఉన్నతాధికారుల ఆదేశాలను పాటించేందుకు నిరాకరించడంతో తనపై తప్పుడు కేసు పెట్టారన్నారు. ఆ తర్వాత వాటన్నింటిలో తాను నిర్దోషిగా బయటకు వచ్చినట్లు- వెల్లడించారు. మహారాష్ట్రలోని మాలేగావ్ ప్రాంతంలో 2008 సెప్టెంబరు 29న పేలుడు సంభవించింది. ఓ మసీదు సమీపంలో మోటార్ సైకిల్‌కు అమర్చిన బాంబు పేలడంతో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో 100 మందికి పైగా గాయపడ్డారు. అప్పట్లో ఈ కేసు పెను సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై ప్రజ్ఞా ఠాకూర్, పురోహిత్‌తో పాటు- రమేశ్ ఉపాధ్యాయ్, అజయ్ రహీర్‌కార్, సుధాకర్ ద్వివేది, సుధాకర్ చతుర్వేది, సమీర్ కులకర్ణిలను ప్రధాన నిందితులుగా పేర్కొంటూ కేసు నమోదైంది. ఈ కేసుపై ముంబయిలోని ప్రత్యేక కోర్టులో గురువారం విచారణ జరగ్గా.. నిందితులందరి నీ నిర్దోషులుగా ప్రకటించింది. ఇదంతా ఒక ఎత్తయితే ముజావ్ చేసిన ప్రకటన ఇప్పుడు ప్రకంపనలు రేపనుంది.

## నన్స్ అరెస్ట్‌పై కొనసాగుతున్న ఆందోళన

**న్యూఢిల్లీ,ఆగస్ట్1( వెలుతురు):**
ఛత్తీస్‌గఢ్‌లో కేరళ నన్స్ అరెస్ట్ వ్యవహారం దేశవ్యాప్తంగా హాట్ టాపిక్ అవుతోంది. దుర్గ్ రైల్వేస్టేషన్‌లో జులై 25న కేరళకు చెందిన ఇద్దరు నన్స్ సిస్టర్ ప్రీతి మేరీ, సిస్టర్ వందన ఫ్రాన్సిస్‌ను ఛత్తీస్‌గఢ్ పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. మానవ అక్రమ రవాణా, బలవంతపు మతమార్పిడి ఆరోపణలపై ఈ అరెస్టులు జరిగాయి.

అయితే, ఈ ఘటన ఇప్పుడు దేశ రాజకీయ, సామాజిక వర్గాల్లో చర్చనీయాంశమైంది. పార్లమెంటు- వెలుపల సైతం కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ సహా పులువురు రాజకీయ నేతలు ప్లకార్డులు చేతబట్టి నిరసనలకు దిగారు. అటు-, కేరళ వ్యాప్తంగా క్రిస్టియన్ వర్గాలు నిరసన ప్రదర్శనలు చేస్తున్నాయి. ఛత్తీస్‌గఢ్‌లో అరెస్టు చేసిన ఇద్దరు కేరళ నన్స్ లను వెంటనే విడుదల చేసేలా జోక్యం చేసుకోవాలని కోరుతూ డీఎంకే ఎంపీ విల్సన్ .. కేంద్ర మంత్రులు అమిత్ షా, కిరణ్ రిజిజుకు లేఖ రాశారు. కాగా, ఛత్తీస్‌గఢ్‌లోని దుర్గ్ రైల్వేస్టేషన్ సమీపంలో ముగ్గురు గిరిజన యువతులతో కలిసి ప్రయాణిస్తున్న నన్స్‌ను బజరంగ్ దళ్ సభ్యులు అడ్డుకున్నారు. మానవ అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని, మతమార్పిడి చేస్తున్నారని నన్స్ మీద బజరంగ్ దళ్ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో వీరిన పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే, సదరు యువతులు స్వచ్ఛందంగా ఉద్యోగ అవకాశాల కోసం ఆగ్రా వెళ్తున్నారని, వారి దగ్గర చెల్లుబాటు- అయ్యే డాక్యుమెంట్లు- కూడా ఉన్నాయని నన్స్ వాదించారు. అయినప్పటికీ, ఈ ఆరోపణల ఆధారంగా నన్స్‌ను అరెస్టు చేసి దుర్గ్ సెంట్రల్ జైలులో ఉంచారు.

# ఆరుట్ల నల్ల పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజ

**పాల్గొన్న మంచాల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి, ఆరుట్ల మాజీ సర్పంచ్ కొంగర విష్ణు వర్ధన్ రెడ్డి**



**మంచాల ఆగస్టు 1వెలుతురు:**
మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో బోనాల పండుగ సందర్భంగా నల్లపోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మంచాల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి ఆరుట్ల మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొంగర విష్ణు వర్ధన్ రెడ్డి ఈసందర్భంగా మాట్లాడుతూ పోచమ్మతల్లి బోనాల ఉత్సవాల సందర్భంగా అన్ని కులాలు ఏకతాటిపైకి వచ్చి ఒకేసారి బోనాలు తీయడం చాలా సంతోషంగా ఉంది అన్నారు ప్రజలందరూ పాడిపంటలు బాగాపండి సుఖసంతోషా లతో జీవించాలని ఆపోచమ్మతల్లిని మొక్కుకున్నారు ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లెష్ నాయకులు పంబాల బుగ్గ రాములు నల్ల పోచమ్మ గుడి విగ్రహ దాత విశ్వనాథ్ విద్యకమిటి సభ్యుడు కంబాల పల్లి భాస్కర్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు మార బౌరమ్మ లక్ష్మణ్ చెరుకు నరసింహా గౌడ్ కోరె బాబు కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతటి రాజు గౌడ్ మార సురేష్ పొలమోని అనిల్ రాజ్ యండి అశ్రప్ భాస్కర్ కావలి దర్శన్ గ్రామస్తులు లాలగారి గణేష్ పాండల రవి గౌడ్ కోరే బుగ్గరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఆరుట్ల గ్రామంలో కూరగాయల మార్కెట్ నిర్మాణం చేస్తున్నము టెండర్లు వేస్తాం

**- మంచాల వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శి రమేష్**

**మంచాల ఆగస్టు 1 వెలుతురు:**
మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో మంచాల వ్యవసాయ సహకార సంఘనికి సంబంధించిన స్థలంలో రైతులకోసం కూరగాయల మార్కెట్ నిర్మాణం కోసం వ్యవసాయ సహకార.సంఘం పాలక మండలి తీర్మానంచేసి జనరల్ బాడీ లో ఆమోదించడం జరిగింది అని కార్యదర్శి రమేష్ ప్రకటనలో తెలిపారు దినికి సంబందించిమంచాల మండల పంచాయితీరాజ్ శాఖఅధికారులు డిఈ ఎఈ స్థలాన్ని కొలతలు వేసిఎస్టిమేషన్ వేసిఎస్టిమేషన్ విలువ 48లక్షలు అవుతుంది అని అధికారులు తెలిపారు మార్కెట్ నిర్మాణం చేయించే వారు టెండర్లు వేసే వారు దరఖాస్తులు మంచాల వ్యవసాయ సహకార సంఘంలో సమర్పించగలరు అని అన్నారు.

## బీసీ అధికారులకు ప్రాధాన్యత గల పోస్టులు ఇవ్వాలి

**- శక్తి సామర్థ్యాలున్న బీసీ అధికారుల పట్ల వివక్ష సరికాదు జాజుల లింగంగౌడ్**




**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 01:**
నీతి,నిజాయితీ,శక్తి సామర్థ్యాలు ఉన్న బిసి అధికారులకు ప్రాధాన్యత గల పోస్టుల్లో కాకుండా ప్రాధాన్యత లేని పోస్టులు కేటాయిస్తు వివక్షత చూపుతున్నారని ఇది సరికాదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో తెలివి ప్రతిభా పాటవాలు ఉన్నా బీసీ అధికారులకు ఎమ్మెల్యే పైరవీలు మంత్రుల సిఫార్సులు లేకపోవడం వలన వారికి కేవలం ఎలాంటి ప్రాధాన్యత లేని శాఖలు కేటాయిస్తూ కేవలం ఒకే ఒక సామాజిక వర్గానికి ప్రాధాన్యత గల పోస్టులు కేటాయిస్తున్నారని అన్నారు. గతంలో టిఆర్ఎస్ పాలనలో కూడా బీసీ అధికారులకు అన్యాయమే జరిగిందని ప్రస్తుతం కూడా అలాగే జరుగుతుందన్నారు బడుగు బలహీన వర్గాల అధికారులకు ప్రాధాన్యత గల పోస్టులు కేటాయించాలని ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకోవాలని లింగంగౌడ్ విజ్ఞప్తి చేశారు.

## గంజాయి మత్తులో యువకుల వీరంగం



**మేడిపల్లి వెలుతురు అగస్టు 01:**
గంజాయి మత్తులో యువకులు వీరంగం సృష్టించి అడ్డుకున్న మీడియా ప్రతినిధులపై దాడికి యత్నించిన సంఘటన మేడిపల్లి పీఎస్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది.శుక్రవారం సాయంత్రం సమయంలో మేడిపల్లి ప్రెస్ క్లబ్ సమీపంలో కొందరు యువకులు ప్రెస్ క్లబ్ సమీపంలో సిగరేట్ తాగుతుండగా ఇక్కడ తాగోద్దని ప్రెస్ క్లబ్ ప్రతినిధులు హెచ్చరించగా అప్పటికే గంజాయి మత్తులో యువకులు మీరేం ఏం చేయలేరు మేం లోకల్ మీరే ఎక్కడి నుండో వచ్చారు అంటూ దాడికి యత్నించగా ప్రెస్ క్లబ్ ప్రతినిధులు తిరగబడడంతో సదరు యువకులు ద్వీ చక్ర వాహనాలు వదిలి పరారు అయ్యారు.

## ఆదిబట్ల కొత్త సిఐ రవికుమార్ కి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు



**ఆదిభట్ల వెలుతురు ఆగస్టు 01:**
ఆదిభట్ల పోలీస్ స్టేషన్ కు నూతనంగా నియమితులైనటువంటి ఇన్స్పెక్టర్ రవికుమార్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికిన బిజెపి ఎస్సిమోర్చా రాష్ట్ర కోశాధికారి బచ్చిగళ్ళ రమేష్ తర్కయంజాల్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు ఎలిమినేటి నరసింహారెడ్డి బిజెపి సీనియర్ నాయకులు గంట ప్రభాకర్ రెడ్డి మున్సిపాలిటీ బీజేపీ ప్రధాన కార్యదర్శి నందగిరి సురేష్ గౌడ్

# చేనేతను ధరించండి నేత వృత్తిని కాపాడండి

**- ఎల్ రమణ ఎమ్మెల్సీ**



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 01:**
దేశ స్వతంత్ర సంగ్రామంలో కీలక భూమిక పోషించిన చేనేత ఈ పోటీ ప్రపంచంలో పోటీని తట్టుకోలేక కనుమరుగయ్యే వృత్తుల జాబితాలో చేరబోతుందని ఆవేదన వ్యక్తం చేశారు శుక్రవారం వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ మరియు తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహిళా విభాగం సంయుక్త ఆధ్వర్యంలో నారాయణగూడ పద్మశాలి భవన్లో ఏర్పాటుచేసిన హ్యాండ్లూమ్ ఎక్స్పోను మాజీ మంత్రి ఎమ్మెల్సీ ఎల్ రమణ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం నుంచి వీరు చేస్తున్న కృషి అభినందనీయమని ప్రతి ఒక్కరు చేనేత వస్త్రాలను ధరించి వృత్తిని కాపాడాల్సిన అవసరం ప్రతి పౌరుడుపై ఉందన్నారు గత సంవత్సరం ఈ ఎక్స్ పో ద్వారా కోటి 50 లక్షల రూపాయల వస్త్ర ఉత్పత్తుల విక్రయాలు జరిగాయని అట్టి విక్రయాలలో ఒక్కటి కూడా రిమార్క్ అనే కంప్లైంట్ రాలేదని దీనిబట్టి నాణ్యమైన వస్త్రాలు అందించే చేనేత ప్రదర్శనను ప్రోత్సహించాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు మరియు సెక్రటరీ జనరల్ కందగట్ల స్వామి, గడ్డం జగన్నాథం లు మాట్లాడుతూ ఇలాంటి ప్రదర్శనలలో కొనుగోలు చేస్తే ఈ ఉత్పత్తులని సమాజానికి అందించే చేనేత కార్మికులకు లబ్ధి చేకూరుతుందన్నారు ఈ సందర్భంగా తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు గుంటుక రూప మాట్లాడుతూ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి నేతన్నలను ప్రోత్సహించాల్సిన అవసరం మహిళలపై ఉందన్నారు చేనేత వస్త్రాలు పర్యావరణాన్ని పర్యావరణాన్ని కాపాడడంలో ఎంతో కృషి చేస్తాయన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్థపు మురళి ప్రధాన కార్యదర్శి మాచర్ల రామచంద్రావు , అఖిలభారత పద్మశాలి సంఘం యువజన విభాగం జాతీయ ఇంచార్జ్ అవ్వారి భాస్కర్, గుర్రం శ్రవణ్, శోభా,తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు గుంటక రూప సదాశివ్, టి పి ఎస్ మహిళా విభాగం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు శారద ప్రభాకర్ పోరండ్ల, టిపిఎస్ మహిళా విభాగం జనరల్ సెక్రటరీ స్వప్న రాజ్ కుమార్ చిన్నకోట్ల , టిపి పిఎస్ మహిళా విభాగం కోశాధి కారి రేఖా నోముల అరుణశ్రీ కైరం కొండ స్వరూప, బొమ్మరిల్లు విజయ, పున్న. నాగలక్ష్మి, సన్నపురి సరోజ, మౌనిక కటకం ,ఆడెపు శాంతి అర్షణ్ పల్లి, సుజాత తదితరులు పాల్గొన్నారు

# బీసీ రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వ వైఖరి అప్రజాస్వామికం




**రంగారెడ్డి జిల్లా వెలుతురు ఆగస్టు 01:**
తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం వివిధ సామాజిక శక్తులు మరియు టి.జె.ఎస్ పార్టీ చేసిన సుదీర్ఘ పోరాటాల ఫలితంగా ఈ రిజర్వేషన్లు సాధించగలిగామని, ఇప్పుడు వాటికి చట్టబద్ధమైన రక్షణ కల్పించడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత అని టి.జె.ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె వినయ్ కుమార్ తెలిపారు. శుక్రవారం రోజున టి.జె.ఎస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ శాసనసభ ఆమోదించిన బీసీ రిజర్వేషన్ల బిల్లును వెంటనే పార్లమెంట్‌లో ఆమోదించి, తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా నేడు (02-08-2025) హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో "బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు %-% కేంద్ర ప్రభుత్వ వైఖరి" పై రౌండ్ టేబుల్ సమావేశాన్ని టి.జె.ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కేంద్రం బిసి రిజర్వేషన్ల బిల్లు ఆమోదంలో జాప్యం చేయడం ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమని, ప్రజాస్వామ్యంలో బీసీలకు రాజకీయ, విద్య, ఉపాధి రంగాల్లో సమగ్ర హక్కులు అందించాలంటే రిజర్వేషన్లు అత్యంత కీలకమని తెలిపారు. ఈ రిజర్వేషన్ల అంశంలో బీజేపీ వాదన అసంబద్ధమని, ద్వంద వైఖరి ప్రదర్శిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ కూడా ఈ విషయంలో స్పష్టమైన వైఖరి ప్రకటించకపోవడాన్ని విమర్శించారు. నేడు జరిగే రౌండ్ టేబుల్ సమావేశంలో బీసీ సంఘాల నేతలు, మేధావులు, పౌరసంఘాల ప్రతినిధులు పాల్గొని, బీసీలకు న్యాయమైన రిజర్వేషన్ల సాధన కోసం కేంద్రంపై ఒత్తిడి తేవాల్సిన విధానాలపై చర్చ జరగనుందని తెలిపారు. ఈ సమావేశంలో టి.జె.ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి శ్రీనివాస, ప్రధాన కార్యదర్శులు నిజ్జన రమేష్, గోపగాని శంకర్ రావు, బీసీ సెల్ కన్వీనర్ జశ్వంత్ కుమార్, హైదరాబాద్ నగర అధ్యక్షుడు ఎం. నరసయ్య, భద్రాద్రి ఆంజనేయులు, ఆకుల శ్రీనివాస్, విద్యార్థి విభాగం అధ్యక్షుడు అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 2న బీసీల మహాధర్నకు తరలిరండి

- **బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి. కరీంనగర్ జిల్లా ఇన్చార్జి. నిట్టు శ్రీశైలం.**
- **బీసీల పట్ల కాంగ్రెస్ వైఖరి కడుపులో కత్తెర్లు నోట్లో చక్కెరలా ఉంది**
- **బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీ కడుపులో విషం నింపుకొని కపట నాటకాలు ఆడుతుంది**
- **బీసీలకు మంచి చేసే ఏకైక పార్టీ బిజెపినే**



**ఇబ్రహీంపట్నం వెలుతురు ఆగస్టు 01:**
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ డిమాండ్ చేస్తూ బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఆగస్టు 2 ఉదయం 10 గంటలకు ఇందిరాపార్క్ దగ్గర నిర్వహించే మహా ధర్నాకు బీసీలందరూ వేలాదిగా తరలిరావాలని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి. కరీంనగర్ జిల్లా ఇన్చార్జి నిట్టు శ్రీశైలం. పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అడుగడుగునా బీసీలను మోసాలకు గురి చేస్తుందని కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్లను ఇప్పటికీ అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని రాజునేత ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా హాలో బిసి చలో ఇందిరా పార్క్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం బీసీలందరూ సమాయత్తం కావాలని అన్ని జిల్లాల నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ మీద ప్రతి బీసీ ఒక సైనికుడి వలె యుద్ధం చేయాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. బీసీలకు తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో ప్రతి ఏడాది 20 వేల కోట్లు కేటాయిస్తాము ఐదేళ్లలో లక్ష కోట్లు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు ఏ ఒక్క హామీని బీసీలకు నెరవేర్చలేదని అన్నారు. కులవృత్తులను ప్రోత్సహించే పథకాలకు సబ్సిడీ కింద రుణాలను ఇచ్చే పథకాలకు కాంగ్రెస్ ప్రభుత్వం గండి కొట్టిందని తెలిపారు. 56 శాతానికి పైగా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంటాడి వేటాడుతామని అన్నారు ముస్లింలను 10 శాతం జనాభాగా చూపించి 42% రిజర్వేషన్లలో 10% ముస్లింలకు ఇచ్చే కుట్ర జరుగుతుందని దీన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిందేనని రాజు నేత అన్నారు. బీసీలకు విద్యా, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ, ఆర్థిక రంగాలలో సమానమైన వాటా దక్కేవరకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచైనా సాధించేవరకు పోరాటాలు చేస్తామని తెలిపారు. ఈ దేశానికి ప్రధానమంత్రి ఒక బీసీగా ఉన్న నరేంద్ర మోడీ గారు బీసీల అందరికీ పెద్దన్న పాత్ర పోషిస్తూ గత 11 ఏళ్లలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని, బీసీలను ఆదుకునే ఏకైక ప్రభుత్వం బిజెపి పార్టీని అని తెలిపారు. కాబట్టి బీసీలంతా తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ వైపే ముగ్గు చూపుతున్నారని రాబోయేది తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వమే అని అన్నారు.

# ప్రజా శాస్త్రవేత్త పీఎం భార్గవ

- **దేశంలో అశాస్త్రీయ అంశాల్ని పారద్రోలి శాస్త్రీయ ఆలోచనల్ని నింపడంలో జీవితాంతం కృషి చేసిన గొప్ప శాస్త్రవేత్త పీఎం భార్గవ**
- **విజ్ఞానదర్శిని వ్యవస్థాపకులు టి రమేష్**




**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 01:**
"దేశంలో అశాస్త్రీయ అంశాల్ని పారద్రోలి శాస్త్రీయ ఆలోచనల్ని నింపడంలో జీవితాంతం కృషి చేసిన గొప్ప శాస్త్రవేత్త పీఎం భార్గవ " అని విజ్ఞానదర్శిని వ్యవస్థాపకులు టి రమేష్ అన్నారు. శుక్రవారం రోజున పద్మభూషణ్ పీఎం భార్గవ 8 వ వర్ధంతి సభ అధ్యక్షత వహించి ఆయన భార్గవ గొప్పతనాన్ని వివరించారు. అందరూ ఒక నిమిషం పాటు మౌనం పాటించి భార్గవ కి సంతాపం తెలిపిన తర్వాత నినాదాలతో సభ కొనసాగింది. "మెథడ్ ఆఫ్ సైన్స్" అనే ఎగ్జిబిషన్. రూపకర్తగా, రాజ్యాంగంలో ఆర్టికల్ 51A(H) రూపకర్తగా, మానవవాద ఆలోచనలకు దన్నుగా నిలిచిన పీఎం భార్గవ కృషి ప్రజలకు తెలియజేయాలని మానవవికాస వేదిక సంయుక్త కార్యదర్శి డి. హనుమంతరావు అన్నారు. తెలంగాణ ప్రజాసాంస్కృతిక వేదిక (TPSK) కన్వీనర్ భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మూఢనమ్మకాలు రాజ్యం ఏలుతున్న ఈ సందర్భంలో భార్గవ గారి అవసరం ఈ సమాజానికి ఉంది అన్నారు. రాను రాను



కులమతాలను ప్రజలపై రుద్ది ప్రజల్ని మూఢత్వంలోకి నెడుతూ దాన్ని ప్రశ్నిస్తే దాడి చేస్తున్న ఈ పరిస్థితుల్లో భార్గవ కృషి స్ఫూర్తిని అందిస్తుంది అని దళిత బహుజన ఫ్రంట్ నాయకులు శంకర్ అన్నారు. కేవీపీఎస్ (కులవివక్ష వ్యతిరేక పోరాట సమితి) రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్ బాబు దేశంలో మూఢనమ్మకాల వెనుకనున్న దోపిడి కుట్రలను వ్యతిరేకించాలి. ప్రభుత్వాలే అశాస్త్రీయతను ప్రచారం చేయడం ఘోరం అన్నారు. డాక్టర్. పీఎం భార్గవ కృషి నేటి యువతకు చేరాలి. వీలైతే నేనే కరపత్రాలు ముద్రించి పంపిస్తాను అని కుల నిర్మూలన సంఘం గౌరవ అధ్యక్షులు గుత్తా జ్యోష్ణ అన్నారు. ఈ సమావేశంలో మానవ వికాస వేదిక అధ్యక్షులు బి సాంబశివరావు భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 51A(h) ఎలా రూపొందిందో, దాని వెనుక భార్గవ కృషి ఏమిటో వివరించారు. భారతదేశ శాస్త్ర సాంకేతిక ప్రగతికి భార్గవ చేసిన కృషి ఎనలేనిది అని అన్నారు. ఈ సభలో పాల్గొన్న వారిలో 5 జట్లుగా సైన్స్ క్విజ్ నిర్వహించి అందరికీ బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన దర్శిని కార్యదర్శి మొహమ్మద్ అలీ, జెవివి నాయకులు కొండల్ రావు, DYFI రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్, SFI కార్యదర్శి నాగరాజు, TPTLF రాష్ట్ర కార్యదర్శి విజయ్, నేత్ర శరీర దానాల సంఘం నాయకులు ఈశ్వర్ లింగం, విజ్ఞాన దర్శిని రాష్ట్ర నాయకులు జయప్రకాష్, శోభా రాణి, పద్మ, నవీన్, బన్నీ, మల్లికార్జున, తదితరులు పాల్గొనారు.

## కక్కిరేణి ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డి. ఇ. ఒ

**- విద్యార్థుల అడ్మిషన్ పెంచినందుకు ఉపాధ్యాయులను అభినందించిన డి.ఇ.ఓ..**

**- ప్రభుత్వ పాఠశాలను పరిరక్షించుకోవాలి.**

**- డి.ఇ.ఓ కె.సత్యనారాయణ పిలుపు.**



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 01**

మండలంలోని కక్కిరేణి గ్రామ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి కె.సత్య నారాయణ ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు.. అనంతరం ప్రతి తరగతి గదినీ సందర్శించి విద్యార్థులను వివిధ ప్రశ్నలను అడుగుతూ వెంటనే విద్యార్థుల నుంచి వచ్చిన ప్రతీ స్పందనలకు ఇంటరాక్ట్ అయి పూర్తిగా సంతృప్తి వ్యక్తం చేస్తూ పాఠశాల ఉపాధ్యాయులను అభినందించడం జరిగినది. మీలాంటి ఉపాధ్యాయులు ఉండడం వల్లనే మన ప్రభుత్వ పాఠశాలలు మనగలుగుతున్నాయి. అని ఇలాగే పాఠశాల పరిరక్షణ , అభివృద్ధి కొరకు పాటుప డాలని కోరారు . అలాగే స్టాఫ్ మీటింగ్ నిర్వహించి పాఠశాలలో విద్యార్థుల అడ్మిషన్స్ పెంచినందుకు మరియు సాయంత్రం పూట ప్రత్యేక తరగతులు,నిర్వహిస్తున్నందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. ఉపేందర్ ఉపాధ్యాయులు పి.గోపాల్ రెడ్డి , కె .కృష్ణను అభినందించి తగిన సలహాలు ఇవ్వడం జరిగిందనీ, కక్కిరేణి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. ఉపేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## బీసీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కని కలిసిన బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానగంటి విజయ్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 01:**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు బీసీలకు ఇచ్చిన హామీలను కామారెడ్డి డిక్లరేషన్ లో పొందుపరిచిన బీసీల అంశాల గురించి శుక్రవారం రోజున ప్రజాభవన్ లో డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క ని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ గారి ఆధ్వర్యంలో బీసీ సంఘాల నాయకులతో కలిసినట్లు బిసి యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానగంటి విజయ్ గౌడ్ తెలిపారు. హైదరాబాద్ లో బీసీలకు ఐదు ఎకరాలలో మహాత్మా జ్యోతిరావు పూలే విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. పెండింగ్ లో ఉన్న బీసీ విద్యార్థుల స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని, మహాత్మ జ్యోతిబాపూలే విదేశీ విద్య ఓవర్సీస్ స్కాలర్షిప్స్ 5 వేల మందికి ఇవ్వాలని., ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో కోర్సు పూర్తి అయిన విద్యార్థులకు కళాశాల యాజమాన్యాలు ఒరిజినల్ ధృవపత్రాలు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నాయన్నారు.

## టీజీఎండిసి అనుమతులతో ఇసుక రవాణా చేస్తున్న లారీలను అధికారులు వేధించొద్దు

**- ఇసుక లారీ యజమానుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్**



**హనుమకొండ వెలుతురు ఆగస్టు 01:**

వరంగల్ హనుమకొండ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర ఇసుక లారీ యజమానుల సంఘం ఆధ్వర్యంలో రవాణా శాఖ ఆఫీస్ ముందు మరియు విజిలెన్స్ ఆఫీస్ ముందు నిరసన తెలపడం జరిగింది వరంగల్ హనుమకొండ



లో రాత్రి పట్టుకున్న విజిలెన్స్ లారీలు ప్రభుత్వం నిర్వహిస్తున్న టీజీఎండీసీ ద్వారా నిర్వహిస్తున్న ఇసుక రీచ్ ల లో నుంచే ఇసుక రవాణా చేస్తున్నాం లారీ ఓనర్ మేము ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదు వరంగల్ విజిలెన్స్ అధికారులు మా ఇసుక లారీలు వదిలేయాలి, తెలంగాణ ఇసుక లారీ యజమానుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ వర్షాల కారణంగా రోజుల రోజుల తరబడి ఇసక వాగుల్లో లారీలు నిలిచి ఉండడం వల్ల ఓనర్లు ఫైనావన్సులు చెల్లింపులు నష్టాల్లో ఉన్నామంటే టీజీఎండీసీ ఇసుక రీచుల్లల్లో ఎక్కువ తక్కువ కాంటా నిర్వాకం వల్ల మా ఇసుక రవాణా చేసే లారీలకు విజిలెన్స్ అధికారులు మా లారీలపై పెనాల్టీలు వేయొద్దు తెలంగాణ రాష్ట్ర ఇసుక లారీల యజమాను సంఘం విషయం కరీంనగర్ జిల్లా తాడిచెర్ల ఇసుక రీచ్ లో లారీలు వెళ్లి ఆరు రోజులకు లోడింగ్ అయినవి అక్కడ ఉన్న టీజీఎండీసీ కాంట తూకం వేయడం జరిగింది 16 టైర్ల లారీ తో 49 టన్నులు పంపించడం జరిగింది కానీ వరంగల్ విజిలెన్స్ అధికారులు ఆపి కాంట వేయడంతో 16 టైర్ల లారీతో 50 టన్నుల 200 క్వింటాళ్లు చూపీయడం జరిగింది ఇసుక వాగులో ఉన్న కాంటా తప్పుడు ఉన్నందువల్ల అక్కడ నిర్వహిస్తున్న టీజీఎండీసీ అధికారులపై చర్య తీసుకోవాలి

## కొమ్మాయిగూడెం గ్రామ సమస్యలు పరిష్కరించాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య**



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 01**

కొమ్మాయిగూడెం గ్రామంలో తీవ్రంగా నెలకొన్న మంచిరు, కుక్కలు, కోతుల బెడద సమస్య నుండి ప్రజలను కాపాడాలని,వెంటనే అధికారులు చొరవ చూపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య అన్నారు. సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల కోసం ఇంటింటి సర్వే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ప్రజల సంఖ్య కనుగుణంగా సరిపడ మంచినీటి బోర్లు లేక ప్రజల తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. కుక్కల సమస్య తీవ్రంగా పేరుకుపోయి పశువులను, మనుషులను గాయాల పాలు చేస్తున్నాయని అన్నారు. ప్రత్యేక అధికారులు అందుబాటులో ఉండకపోవడంతో ప్రజా పాలన గాడిదప్పిందని గ్రామాల్లో సమస్యలు తీవ్రంగా పేరుకుపోయానని వాపోయారు. కోతులు ఇండ్లలో పెట్టిన ఆహార పదార్థాలను, పండ్ల చెట్లను ధ్వంసం చేస్తున్నాయని వెంటనే సమస్య పరిష్కారం కోసం అధికారులు చొరవ చూపాలని లేనిపక్షంలో గ్రామస్తులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శ శానగొండ వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ నాయకులు ఎర్ర కాటమయ్య, పొట్లచెర్వు నాగయ్య, శానగొండ రాము, జల్లెల మల్లేశం, ఆకిటి శ్రీను,మల్లేశం, మచ్చ నరేష్ బాత్క మారయ్య,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పిట్టల శ్రీనివాస్ ఆశయాలు సాధిద్దాం

**- ఘనంగా సిపిఎం నాయకుడి ప్రధమ వర్ధంతి కార్యక్రమం.**

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య.**

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 01**



మండలంలో ప్రజా సమస్యలపై సిపిఎం చేసే పోరాటాల్లో పిట్టల శ్రీనివాస్ వన్నెతెగ్గని పాత్ర వహించారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అన్నారు. సిపిఎం మాజీ మండల కమిటీ సభ్యుడు పిట్టల శ్రీనివాస్ ప్రథమ వర్ధంతి సందర్భంగా నాయకులు, కుటుంబ సభ్యులతో కలిసి స్మారక స్థూపం వద్ద నివాళులర్పించి అనంతరం సుభాష్ సెంటర్లో చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డివైఎఫ్ఐ నాయకుడిగా ఎదిగి మండలంలో సిపిఎం చేసే అనేక ప్రజా పోరాటాల్లో ముందుండి నడిచాడని అన్నారు. క్రమశిక్షణ, కార్యదీక్షతో నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు కార్యకర్తగా చివరిదాకా నమ్మిన సిద్ధాంతం కోసం పని చేశాడన్నారు. టైలర్ వృత్తి చేస్తూ టైలర్ల సమస్యపై అనేక కార్యక్రమాలు నిర్వహించి వ్యవసాయ కార్మికులు,మత్స్య కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాడన్నారు. పిట్టల శ్రీనివాస్ లేని లోటు ప్రజాతంత్ర్య పోరాటాల్లో కనబడుతుందని తన ఆశయ సాధన కోసం సిపిఎం కార్యకర్తలు కంకణబద్దులై కదలాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు, మత్స్య సొసైటీ అధ్యక్షుడు కందుల హనుమంతు, జిల్లా కమిటీ సభ్యుడు వనం ఉపేందర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్, మండల కమిటీ సభ్యులు బావండ్లపల్లి బాలరాజు, గాదె నరేందర్,గొరిగే సోములు,పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, నాగటి ఉపేందర్,ఎండి రషీద్, తొలుపునూరి శ్రీనివాస్, వేముల సైదులు, మేడి గణేష్, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివకుమార్, నీల అయిలయ్య, పాల్వంచ జగతయ్య, పల్లె సత్యం,పులి బిక్షం, గొరిగే మల్లేష్,మెట్టు శ్రవణ్, శానగొండ రాము,రసాల రమేష్, శానకొండ వెంకటేశ్వర్లు, గుండాల ప్రసాద్, కుటుంబ సభ్యులు పిట్టల పద్మ మల్లేశం,దేవసరి శ్వేత రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలకు రేషన్ కార్డులే ప్రామాణికం

**-మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,**

**నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి.**



**మెదక్ వెలుతురు న్యూస్ ఆగస్టు -01:**

అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో రేషన్ కార్డులు ప్రామాణికంగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.శుక్రవారం జిల్లాలోని వెల్దుర్తి మండల కేంద్రంలో గల రైతు వేదికలో ఏర్పాటు చేసిన నూతన రేషన్ కార్డుల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్,నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి,తూప్రాన్ ఆర్డీవో జైచంద్రారెడ్డి,ఇతర ప్రజాప్రతినిధులు,రెవిన్యూ అధికారులతో కలిసి ఆయన హాజరయ్యారు. వెల్దుర్తి మండలంలో 385 నూతన రేషన్ కార్డులలో,1489 కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేయడం జరిగిందన్నారు.వెల్దుర్తి మండలంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు చేరడంలో రేషన్ కార్డులే ప్రామాణికంగా నిలుస్తాయని తెలిపారు.ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో అర్హులైన వారి నుండి రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు సేకరించి క్షేత్రస్థాయిలో విచారించి అర్హులైన పేదవారికి ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేసిందని తెలిపారు.ప్రభుత్వం ప్రతి రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం చౌక ధరల దుకాణాల ద్వారా ఉచితంగా పంపిణీ చేస్తుందని,లబ్ధిదారులు సన్నబియ్యంను సద్వినియోగం చేసుకోవాలని,సన్న బియ్యం పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఆహార భద్రత కార్డుల ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. రేషన్ కార్డు కుటుంబానికి గుర్తింపు అన్నారు,దీని ద్వారా బియ్యం తీసుకోవడంతో పాటు సంక్షేమ పథకాలకు విద్యా,స్కాలర్షిప్, సీఎంఆర్ఎఫ్,ఆరోగ్యశ్రీ వంటి పథకాలకు ఇది ఉపయోగపడుతుందని అన్నారు. అనంతరం లబ్ధిదారులకు ఆహార భద్రత కార్డులు కలెక్టర్ ఎమ్మెల్యే అందించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సాయి శంకర్ బర్త్ డే..

- ఆసుపత్రిలో పండ్లు పంపిణీ..



**నెల్లికుదురు వెలుతురు ఆగస్టు01:**

కాంగ్రెస్ యువజన సంఘం రాష్ట్ర నేత,ఎంపీ పోరిక బలరాం నాయక్ తనయుడు సాయి శంకర్ పుట్టినరోజు పురస్కరించుకొని శుక్రవారం ఆ పార్టీ యువ నాయకులు పెరుమాండ్ల జగన్ బాబు ఆధ్వర్యంలో స్థానిక పీహెచ్సీలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ శారద,దర్శనం ప్రశాంత్, వరిపల్లి రాజశేఖర్, గుగులోతు దేవేందర్, ఆసిఫ్ ఖాన్, మహేష్, శీను,ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిన్న నాగారం ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ.

**- అధ్యక్ష ప్ర.కార్యదర్శిగా వెంకన్న సాయికుమార్**



**ఇనుగుర్తి వెలుతురు ఆగస్టు01:**

మానుకోట జిల్లా ఇనుగుర్తి మండలం చిన్ననాగారం ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని స్థానిక అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ వద్ద శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.వీహెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పోలేపాక శంకర్,ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జ్ కొమ్ము నాగరాజు,విహెచ్పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెడపక లక్ష్మయ్య ల సమక్షంలో నూతన కమిటీ నిర్మాణం చేశారు.అధ్యక్షులుగా చెడు పాక యాకన్న,ఉపాధ్యక్షులు చెడుపాక నరేష్, జల్లె హరీష్,ప్రధాన కార్యదర్శి చెడుపాక సాయికుమార్,కార్యదర్శి సుమన్,సహాయ కార్యదర్శి చెడుపాక కుమార్,కార్యవర్గ సభ్యులు మునిగంటి రంజిత్, గుండేటి దిలీప్ లను ఎంపిక చేశారు. అనంతరం హెూలేపాక శంకర్ మాట్లాడుతూ.. ఆగస్టు 13న హైదరాబాదులో జరిగే పెన్షన్ దారుల సభకు అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చెడుపక యాకూబ్, వెంకన్న తుళ్ల యాకన్న, ప్రగతి వెంకన్న,మునుగంటి వెంకన్న,చెడుపాక రమేష్ చెరుపాక చిన్న దర్గయ్య చెడుపాక శేఖర్,వెంకన్న మేస్త్రి,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సింహుల గూడెం లో.. రైతులకు భూభారతి నోటీసులు.



**నెల్లికుదురు వెలుతురు ఆగస్టు1:**

మానుకోట జిల్లా నెల్లికుదురు మండలం నరసింహుల గూడెం గ్రామంలో జూన్ 5న ప్రభుత్వం భూభారతి కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా 60 మంది రైతులు తమ భూ సమస్యలపై అందజేసిన దరఖాస్తులకు రెవెన్యూ శాఖ నుంచి నోటీసులు వచ్చినట్లు ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి పిట్టల మణిదీప్ తెలిపారు.ఈ మేరకు శుక్రవారం నోటీసులను ఆయన గ్రామపంచాయతీ ముందు ఉంచారు.నోటీసులపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే వారం రోజుల్లో తొర్రూరు ఆర్డీవో ఆఫీసులో రాతపూర్వకంగా తెలుపాలని సూచించారు.

## డ్రగ్స్, గంజాయి, బెట్టింగ్ సైబర్ నెరగాళ్లు, లోన్ యాప్ గురించి, బోగారం గ్రామంలో పోలీస్ వారు అవగాహన సదస్సు

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 01**




రాచకొండ సి పి జి. సుధీర్ బాబు ఆదేశాను సారం బోగారం గ్రామంలో ప్రజలకు సైబర్ నేరలగురించి, లోన్ యాప్ గురించి, బెట్టింగ్ యాప్ గురించి, ఓటిపి ఫ్రాడ్ నేరలగురించి మరియు డ్రగ్స్ గురించి, గంజాయి గురించి మరియు పేకాట గురించి అవగాహనా కల్పించి ప్రజలు, మరియు యువత వీటి బారిన పడి కష్ట పడి సంపాదించినా డబ్బులను పోగొట్టు కుంటున్నారని మరియు యువత చెడి పోతున్నారని వీటి జోలికి పడకుండా జాగ్రతగా ఉండాలని సూచించారు. పైన తెలిపిన నేరాలకు ఎవరైనా పాల్పడినట్లయితే చట్ట ప్రకారం చర్యలు తిసుకోనబడునని సూచించారు. ఇట్టి కార్యక్రమం లో చౌటుప్పల్ ఏ సి పి పి. మదుసూదన్ రెడ్డి, రామన్నపేట్ సీ ఐ ఎన్. వెంకటేశ్వర్లు, రామన్నపేట్ ఎస్ ఐ డి.నాగరాజు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# అమ్మ పాలు అమృతం



**వెలుతురు నారాయణఖేడ్ ఆగస్టు 01 :**
నారాయణఖేడ్ మండలంలోని లింగాపూర్ అంగన్వాడీ సెంటర్ -2 లో తల్లి పాల వారోత్సవాల సందర్భంగా తల్లి పాల ప్రాముఖ్యత గురించి తల్లులకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీడీపీఓ సుజాత, నిజాంపేట్ మెడికల్ ఆఫీసర్ డి ఆర్. తరని, ఏసీడీపీఓ సుశీల, ఎమ్మెల్ హెచ్పి డి. అరవింద్, గ్రామ పంచాయతీ సెక్రటరీ నాగలక్ష్మి, ఏఎన్ఎం శాంత,అంగన్వాడీ టీచర్స్ జట్ల ఇందిర, విజయ, ఆశా కార్యకర్తలు లక్ష్మి, అనురాధ,తల్లులు మొదలగు వారు పాల్గొన్నారు.

# ఇండస్ట్రీయల్ స్మార్ట్ సిటీ నిధుల కోసం వివరాలు సమర్పించాలి

**-జహీరాబాద్ బిజెపి నేత అప్పం శ్రావణ్ కుమార్**



**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 01:**
కేంద్ర ప్రభుత్వం జహీరాబాద్ డెవలప్మెంట్ కోసం కోట్ల రూపాయల నిధులను కేటాయిస్తోందని బిజెపి నేత అప్పం శ్రావణ్ కుమార్ అన్నారు. వాటిని సకాలంలో పొంది సద్వినియోగం చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ విషయమై శుక్రవారం ఆయన మాట్లాడుతూ హైదరాబాద్-నాగపూర్ ఇండస్ట్రీయల్ కారిడార్ లో భాగంగా జహీరాబాద్ లో ఇండస్ట్రీయల్ స్మార్ట్ సిటీ నిర్మిస్తున్నారని తెలిపారు. అయితే దానికి కావాల్సిన భూ వివరాలను రాష్ట్ర ప్రభుత్వం నేషనల్ ఇండస్ట్రీయల్ కారిడార్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కు అందించాల్సి ఉందన్నారు. కేటాయించిన భూముల వివరాలు, ఖస్రా నెంబర్లు, మ్యాప్ లను అందజేస్తే కేంద్ర ప్రభుత్వం నుంచి ఈక్విటీ క్రింద రూ.596 కోట్లు, రుణం క్రింద రూ.655 కోట్లు మంజూరు అవుతాయని పేర్కొన్నారు. ఇదే విషయాన్ని ఇటీవల జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర వాణిజ్య శాఖ సహాయమంత్రి జితిన్ ప్రసాద భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అడిగిన ప్రశ్నకు బదులుగా తెలిపారని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం నిధులను కేటాయించేందుకు సిద్ధంగా ఉన్న నేపథ్యంలో జహీరాబాద్ యువత, నిరుద్యోగులకు మేలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేయాలని కోరారు.

## మృతుడు కుటుంబానికి ఉప్పల వెంకటేష్ ఆర్థిక సహాయం



**వెలుతురు, కల్వకుర్తి 01 ఆగస్ట్ :**
కల్వకుర్తి పట్టణంలోని పద్మశ్రీ నగర్ కాలానికి చెందిన జంగయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సూర్యా ప్రకాష్ రావు ద్వారా తెలుసుకు న్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్. మృతుడి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్య క్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా అధ్య క్షుడు దారమోని గణేష్, బిఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ అధ్యక్షుడు వట్టేపు కిషోర్, ఉప్పల వెంకటేష్ అన్న సైన్యం సభ్యులు పూరి రమేష్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మధు, వెంకటేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.2.50 లక్షల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే..



**వెలుతురు, కల్వకుర్తి 01 ఆగస్ట్:**
కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి బాధిత కుటుంబానికి సీఎం సహాయనిధి ఎల్ఓసి అందజేశారు. మండల పరిధి లోని గుండూర్ గ్రామానికి చెందిన శేఖర్ అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శుక్రవారం హైదరాబాద్ లోని ఆయ న నివాసంలో రూ.2.50 లక్షల ఎల్ ఓసి పత్రాన్ని ఆయన కుటుంబ స భ్యులకు అందజేశారు. నియోజ కవర్గ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటానని ఈ సందర్భంగా ఎమ్మె ల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్ట ర్ సురభి వెంకటేశ్వరరావు, నాయ కులు రామకృష్ణ, రామకృష్ణ, నంబి శంకర్, జూపల్లి రాములు యాదవ్, వెంకట య్య యాదవ్, వెంకటరెడ్డి, పోతర పల్లి మహేందర్, సురేందర్ రెడ్డి తది తరులు పాల్గొన్నారు.ం

# సిఎం రేవంత్‌పై కేసు కొట్టివేత

**హైదరాబాద్,ఆగస్ట్1( వెలుతురు):**
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. భాజపా ఫిర్యాదుతో రేవంత్‌రెడ్డిపై నమోదైన కేసును ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. గతేడాది మే 4న కొత్తగూడెంలో జరిగిన సభలో సీఎం ప్రసంగం వల్ల భాజపా పరువుకు భంగం కలిగిందని ఆ పార్టీ నేత కాసం వెంకటేశ్వర్లు ఫిర్యాదు చేశారు. భాజపా రిజర్వేషన్లు రద్దు చేస్తుందని అన్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రజాప్రతినిధుల కోర్టు విచారిస్తున్న ఈ కేసును కొట్టివేయాలని రేవంత్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేయగా.. విచారణ జరిపిన హైకోర్టు ఇవాళ ఆదేశాలు జారీ చేసింది.

# ప్రతీ ఒక్కరు బాధ్యతయుతంగా తమ ఇంటి పరిసరాలలో మొక్కలు నాటాలి...

**- మొక్కలు పంపిణీచేసిన కాంగ్రెస్ యువ నాయకుడు మహమ్మద్ అయూబ్**

**- కాలోనివాసులందరూ భాగస్వాములు కావాలి...**





**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 01:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఆదేశానుసారంగా జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్, ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకట స్వామి, మాజీ మంత్రి, జహీరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ ఏ. చంద్రశేఖర్ సూచన మేరకు శుక్రవారం "స్వచ్ఛదనం - పచ్చదనం" కార్యక్రమంలో భాగంగా జహీరాబాద్ పురపాలక సంఘం పరిధిలోని మోమిన్ మహిలా 17వ వార్డులో వార్డుకు చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు మహమ్మద్ అయూబ్ ఇంటింటికి పూల మొక్కలు, పండ్ల మొక్కలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మహమ్మద్ అయూబ్, కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పచ్చదనం పరిశు భ్రతలో భాగంగా ప్రతి ఇంటికి పూల మొక్కలు, పండ్ల మొక్కలు ఉచితంగా ఇస్తుందని వీటిని కాలోనిలోని ప్రతీ ఒక్కరు బాధ్యతగా తమ ఇంటి పరిసరాలలో, ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణ, పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 17వ వార్డుకు చెందిన కాలనీవాసులు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

# ఇంటర్మీడియట్ అధికారి డిఐఈఓ గోవిందరావు పై చర్యలు తీసుకోండి

**- జిల్లా డిఆర్ఓ కి వినతి పత్రం సమర్పించిన ఎం సురేష్ పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు...**



**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 01:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్, పటాన్చెరు పట్టణాలలో ఎలాంటి గుర్తింపు లేకుండా జూనియర్, డిగ్రీ కళాశాలను ఒకే బిల్డింగ్లో నడిపిస్తూ విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు పిడిఎస్యు జిల్లా జిల్లా అధ్యక్షులు ఎం. సురేష్ ఆరోపించారు. ఈ మేరకు వారు శుక్రవారం జిల్లా డిఆర్ఓ కి వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ...ఎలాంటి గుర్తింపు లేకుండా జూనియర్, డిగ్రీ కళాశాలను నడిపిస్తూ విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులను అడ్మిషన్ చేసుకుంటున్న జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డిఐఈఓ గోవిందరావు చూసి చూడనట్లు వ్యవహరించడం సరైనది తీరు కాదు అని విద్యార్థుల జీవితాలను బాగు చేయాలని డిమాండ్ చేశారు. పటాన్చెరు, జహీరాబాద్ పట్టణంలో గుర్తింపు లేకుండా ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండా ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా మిక్స్ ఆకుపేషన్ పర్మిషన్ ఫైర్ సేఫ్టీ పాటించకుండా డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాలలో రెండు ఒకే దగ్గర పక్కపక్కనే క్లాస్ రూమ్ లో రన్ చేస్తున్నారన్నారు. వారికి ఎలాంటి గుర్తింపు లేకున్నా, మా కళాశాలకు ప్రభుత్వం నుండి గుర్తింపు ఉందని విద్యార్థులకు మాయ మాటలు చెప్పి అడ్మిషన్ తీసుకున్నారన్నారు. ప్రభుత్వ నుండి ఇప్పటివరకు జాగృతి, మంజీరా జూనియర్ కళాశాలకు ఎలాంటి అనుమతులు రాలేదు కానీ విచ్చలవిడిగా అడ్మిషన్ తీసుకున్నారన్నారు. వారికి ప్రభుత్వం నుండి అనుమతి రాకపోతే విద్యార్థులకు పరీక్షలు రాసే అవకాశం రాదని వారు తెలిపారు. దీనివల్ల విద్యార్థులు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉందని వారు పేర్కొన్నారు. కావున విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని ఇలా గుర్తింపు లేకుండా రన్ చేస్తున్న యజమాన్యంపై చట్టరీత్యా చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. గతంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డిఐఈఓ గోవిందరావుకు వినత పత్రం ఇచ్చిన ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక బాధ్యతగల అధికారి అయ్యుండి విద్యార్థుల జీవితాలతో ఇలా నిమ్మకు నీరేతినట్లు వ్యవహరించడం సరైన తీరు కాదని, వారిని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలకు సన్సిద్ధమవుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీకాంత్. అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలతో మమేకం కావడమే జనహిత పాదయాత్ర ప్రధాన లక్ష్యం

**- జనహిత పాదయాత్రలో పాల్గొన్న మాజీ మంత్రి, జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎ.చంద్రశేఖర్...**





**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 01:**
సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం లోని సంగు పేట్ చౌరస్తా నుండి జోగిపేట్ వరకు చేపట్టిన జనహిత పాదయాత్ర, జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర వైద్యరోగ్య మంత్రి దామోదర్ రాజ నరసింహా, జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి, జహీరాబాద్ ఎంపీ. సురేష్ కుమార్ శెట్కార్ లతో కలిసి మాజీ జహీరాబాద్ నియోజ కవర్గ ఇంచార్జ్ డాక్టర్ ఎ.చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలతో మమేకం కావడమే జనహిత పాదయాత్ర ప్రధాన ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రతి అడుగూ ప్రజల అభిమానం, ఆశీర్వాదాలతో నిండిపోయిందని అభివర్ణించారు. ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ సహచర్యంలో ఈ పాదయాత్ర తెలంగాణలో ప్రజల విశ్వాసాన్ని ప్రతిబింబిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గిరిజ శెట్కార్, ఆత్మ కమిటీ ఛైర్మెన్ రామలింగారెడ్డి, మండల అధ్యక్షులు హన్మంత్ రావ్ పాటిల్, శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కండెం నర్సిములు, ఏ.యం.సి. వైస్ ఛైర్మెన్ తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు హుగ్గెలి రాములు, షౌకత్, శంశీర్, షాకీర్ అలీ, శంకర్ నాయక్, శాంసన్, గౌసోద్దీన్, మాజీద్, మొయిజ్, రాజ్ కుమార్, అయూబ్, యూత్ కాంగ్రెస్ నాయకులు మొజ్జామిల్, ఫైజ్, శ్రీనివాస్ నాయక్, రవి చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ నిమ్జ్ లో పరిశ్రమల ఏర్పాటుకు SPV, NICDC, TSIIC భాగస్వామ్యంలో అభివృద్ధి

**- భూసేకరణ, మౌలిక వసతుల ఏర్పాటుపై జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సమీక్ష...**



**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 01:**
భూసేకరణను వేగవంతం చేసి పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పాటునందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో అభివృద్ధి చేస్తున్న నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ జోన్ (NIMZ) పరిధిలో భూసేకరణ పురోగతిపై జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఆర్.డి. మధురి, SDC(LA) NIMZ కార్యాలయం తరపున, జహీరాబాద్ ఆర్ డి ఓ పి.రామ్ రెడ్డి, TGIIC జోనల్ మేనేజర్ రథన్ రాథోడ్, సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో TG రాష్ట్ర ప్రభుత్వ సంస్థ TGIIC (TSIIC), కేంద్ర ప్రభుత్వ సంస్థ NICDC (నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) సంయుక్తంగా నిర్వహించనున్న స్పెషల్ పర్పస్ వెహికల్ (SPV) , అనగా ప్రత్యేక ప్రయోజనం కొరకు భూమిని కేటాయించేందుకు సమీక్షించారు. ఈ సందర్భముగా కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలో ఉన్న NICDC కార్యాలయం ద్వారా పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధి కోసం ప్రాజెక్ట్ డెవలప్‌మెంట్ భాగస్వామిగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు.

ఇప్పటికే NICDC, రాష్ట్ర సంస్థ TGIIC మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. TGIIC ఆధ్వర్యంలో అవసరమైన భూమిని NICDCకి అప్పగించిన, తర్వాత కేంద్ర ప్రభుత్వం మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిధులను మంజూరు చేయనుందని తెలిపారు. పారిశ్రామిక కారిడార్ లో రహదారులు, విద్యుత్, నీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాల ఏర్పాటుకు అనంతరం పరిశ్రమలకు భూములను లీజుకు ఇవ్వనున్నట్లు తెలిపారు. 2016 ప్రాంతంలో రెండు దశలుగా నిర్వహించిన భూసేకరణ ప్రక్రియలో మొదటి దశకు చెందిన ప్రాంతాన్ని NICDC అభివృద్ధి చేయనుందన్నారు. మొత్తం 12,635 ఎకరాల భూమిని ఝరాసంఘం, న్యాల్కల్ మండలాల్లోని 17 గ్రామాల్లో సేకరించాల్సి ఉండగా, ఇప్పటివరకు దాదాపు 6790 ఎకరాల భూసేకరణ పూర్తయ్యిందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో నిమ్స్ డి టి ఆనంద్ కుమార్, కలెక్టరేట్ జి సెక్షన్ సూపరింటెండెంట్ రసియా బేగం తదితర అధికారులు పాల్గొన్నారు.

# పదర మండల స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల

**- బిజెపి పదర మండల అధ్యక్షులు నీలం రవి**



**అచ్చంపేట/అమ్రాబాద్ ఆగస్టు1 వెలుతురు:**
ముదిరాజ్ గారి అధ్యక్షతన నాగర్ కర్నూల్ జిల్లా పెదరా మండల కేంద్రంలోని శివాలయ ప్రాంగణంలో పదరా మండల స్థానిక సంస్థల ఎన్నికల కార్యా శాల నిర్వహించమని మండల బిజెపి అధ్యక్షులు నీలం రవి అన్నారు. ఈ సమావేశనికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి మండల ప్రభారి వరికుప్పల ఆంజనేయులు మాట్లాడుతూ స్థానిక ఎన్నికలు ఈసారి ఎంతో ముఖ్యమైనవి. ప్రతి కార్యకర్త అనుకున్న లక్ష్యాన్ని చేరుకునే దిశగా కష్టపడి పని చేయాలని తెలిపారు. బిజెపి కేంద్ర ప్రభుత్వ పథకాలు, ప్రత్యేకంగా గ్రామాల అభివృద్ధికి తీసుకొచ్చిన కొత్త ఆలోచనలు, మౌలిక సదుపాయాల రూప కల్పన పునర్నిర్మాణం ప్రజలకు వివరించి బిజెపి గెలుపు కు కార్యకర్తలు కృషి చేయాలని ఆయన సూచించారు. కేంద్ర ప్రభుత్వం గ్రామాలకు చేసిన అభివృద్ధిలో భాగంగా రోడ్లు, నీటి సరఫరా ఎలక్ట్రిసిటీ వంటి మౌలిక సదుపాయాలు మెరుగయ్యాయని అన్నారు. ఆరోగ్య సౌకర్యాలు ప్రజలకు ఆరోగ్య సేవలు అందించేందుకు కొత్త ఆస్పత్రులు నిర్మించబడ్డాయి. పాఠశాలల నిర్వహణ విద్యా రంగంలో కూడా కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. కావున ఇట్టి విషయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు శ్రీనుయాదవ్,జనరల్ సెక్రటరీ రవి కుమార్ ఆంజనేయులు సీనియర్ నాయకులు హనుమంత్ నాయక్, చంద్రయ్య యాదవ్ రామ్ యాదవ్ ఎల్లయ్య యాదవ్ ,శివ , భీమయ్య ప్రతాప్ నాయక్ కొయ్యల ఆంజనేయులు సైదులు ,పవన్,అంజి,సంపత్,మల్లికార్జున్ రాహుల్ ,వంశీ తదితరులు పాల్గొన్నారు.



## అచ్చంపేట ఏరియా హాస్పిటల్ లో నిర్వహించే మూడవ ఉచిత మేఘ సర్జికల్ క్యాంపు ఆగస్టు10వ తేదీకి వాయిదా

- ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**వెలుతురు న్యూస్, అచ్చంపేట ఆగస్టు1:** అచ్చంపేట నియోజకవర్గం లోని ప్రజలకు మూడవ ఉచిత మేఘ సర్జికల్ క్యాంపు ఆగస్టు6 తేదీన నిర్వహిస్తున్నామని ప్రకటన చేశామని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. కానీ కొన్ని అనివార్య కారణాల వలన ఈనెల 6న నిర్వహించబోయే మేఘ సర్జికల్ క్యాంపును ఆగస్టు10న నిర్వహిస్తున్నామని తెలిపారు. కావున నియోజకవర్గ ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. అచ్చంపేట ఏరియా హాస్పిటల్ లో ఇది ఉచిత మూడవ మెగా సర్జికల్ క్యాంపు నిర్వహిస్తున్నామని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని క్యాంపు విజయవంతం చేయాలన్నారు. రిజిస్ట్రేషన్ మాత్రం ఆగస్టు పదవ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు.

## ఆదిలాబాద్ లోని బుద్ధ విహార్లలో పెండింగ్ అభివృద్ధి పనులు పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకుంటా

- ఎమ్మెల్యే పాయల్ శంకర్



**ఆదిలాబాద్ వెలుతురు ఆగస్టు 01:**
ఆదిలాబాద్ లోని బుద్ధ విహార్లలో పెండింగ్ అభివృద్ధి పనులు పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు, శుక్రవారం కైలాస్ నగర్ లోని అశోక బుద్ధ విహార్లు కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ముందుగా బౌద్ధ వందనం సమర్పించారు. రూ:60 లక్షల నిధులు వ్యయంతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. బౌద్ధ సమాజం పేదలకే కాకుండా మిగతా వారికి కూడా ఉపయోగపడే విధంగా మంచి కమ్యూనిటీ హాల్ ఉపయోగంలోకి రావాలని ఆకాంక్షించారు. అనేక సంవత్సరాలుగా బుద్ధ విహార్లు పెండింగ్లో లో అభివృద్ధి పనులు ఉన్నాయన్నారు. ఈ పనులు త్వరగా పూర్తయ్య విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంఘ నాయకులు భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నూతన రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 01:**
శుక్రవారం రోజున ఖైరతాబాద్ నియోజకవర్గంలో నూతన రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమానికి నగర ఇంచార్జ్ మినిస్టర్ పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యే దానం నాగేందర్ తో కలిసి హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఆరోవరైనా లబ్ధిదారులందరకు రేషన్ కార్డ్ సౌకర్యాన్ని అందిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ధన్యవాదాలు తెలుపడం జరిగింది.

## తూప్రాన్ పురపాలక పరిధిలో అంగన్వాడీ కేంద్రాల్లో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు



**మెదక్ తూప్రాన్ వెలుతురు న్యూస్ :**
మెదక్ జిల్లా తూప్రాన్ పురపాలక పరిధిలో ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో జిల్లా సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు.ప్రతి ఏటా ఆగస్టు 1 నుండి 7 వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో భాగంగా తల్లులు పిల్లలకు 2 సంవత్సరాల వయస్సు వచ్చేవరకు తల్లి పాలు ఇవ్వాలని అప్పుడే శిశువులకు ఆరోగ్య సమస్యలు రాకుండా ఉంటాయని అందుకే గర్భిణులు బాలింతలకు ప్రభుత్వం సంపూర్ణ ఆరోగ్యంతో కూడిన ఆహారాన్ని అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్రాల టీచర్లు ఆశా కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## జాతీయ అవార్డు గర్వకారణం: కాసర్ల

**హైదరాబాద్,ఆగస్ట్1( వెలుతురు):**
తన పాటకు జాతీయఅవార్డు రావడంపై రచయిత కాసర్ల శ్యామ్ ఆనందం వ్యక్తం చేశారు. ఎందరో ప్రముఖుల తర్వాత 'ఊరు పల్లెటూరు' పాట రాసిన తనకు జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం అదృష్టంగా భావిస్తున్నానని కాసర్ల శ్యామ్ అన్నారు. ఆయన ఉత్తమ గేయ రచయితగా జాతీయ అవార్డుకు ఎంపికయ్యారు. తెలంగాణ పల్లె వాతావరణం, అనుబంధాల నేపథ్యంలో వేణు యెల్దండి దర్శకత్వంలో వచ్చిన చిత్రం 'బలగం' (ఇశశెగశప ః÷ఎ।). భీమ్స్ సిసిరోలియో స్వరాలు సమకూర్చగా, 'ఊరు పల్లెటూరు' అంటూ అందరి హృదయాలను హత్తుకునేలా సాహిత్యం అందించిన కాసర్ల శ్యామ్‌కు అవార్డు దక్కింది. ఈ సందర్భంగా ఆయన ఆనందం వ్యక్తం చేశారు.

# ఎస్సీ వర్గీకరణతో మాలలకు తీవ్ర అన్యాయం

- **గ్రూప్3 లో కేటాయించిన రోస్టర్ విధానాన్ని వెంటనే మార్చాలి**
- **అచ్చంపేట నియోజకవర్గ మాల మహానాడు అధ్యక్షులు కల్ముల బాలస్వామి**



**వెలుతురు న్యూస్, అచ్చంపేట ఆగస్టు1:** అచ్చంపేట పట్టణంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో గ్రూప్ 3లో కేటాయించిన రోస్టర్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని అచ్చంపేట నియోజకవర్గ మాల మహానాడు నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అచ్చంపేట నియోజకవర్గం మాల మహానాడు అధ్యక్షులు కలువల బాలస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అంశం పై సుప్రీంకోర్టు తీర్పులో గత సంవత్సరం ఆగస్టు 1న ఇచ్చిన తీర్పులో సూచనలు పరిగణలోకి తీసుకోకుండా తీర్పు పై సరైన అధ్యయనం చేయకుండా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు తొందరపడి ఎస్సి వర్గీకరణ పై నిర్ణయం తీసుకున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.సుప్రీంకోర్టు ఇచ్చిన సూచనల ప్రకారం ఎంపరికల్ డాటా జరగలేదని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఎస్సి వర్గీకరణ, రోస్టర్ పాయింట్ల కేటాయింపు విషయంలో మాలలకు జరిగిన అన్యాయం పై, తెలంగాణ రాష్ట్రంలో విడుదలైన వివిధ నోటిఫికెషన్స్ లో ఎస్సి వర్గీకరణ, రోస్టర్ పాయింట్స్ అమలు చేయడం వలన మాల సామజిక వర్గ విద్యార్థులు, ఉద్యోగులు తీవ్రంగా ఎలా నష్టపోతున్నారనేది వివరించడం జరిగిందని అలాగే జివో నంబర్99 లోని రోస్టర్ పాయింట్స్ లో గ్రూప్ 3 కి 22 వ రోస్టర్ పాయింట్ (మహిళ) ని కేటాయించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు.మాల సామజిక వర్గానికి 20లోపు రెండు రోస్టర్ పాయింట్లు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే మాల సామజిక వర్గానికి 7% రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వానికి సూచించారు. తెలంగాణ లో TGEAPCET, NEET, ఓయూలో పీహెచ్డీ అడ్మిషన్స్ లో ఎస్సి క్లాసిఫికేషన్ అమలు చేయకూడదని పై మూడు నోటిఫికెషన్స్ ఎస్సి వర్గీకరణ కంటే ముందు వచ్చాయని తెలిపారు.ఇంజనీరింగ్ సీట్ల భర్తీ విషయంలో పునరాలోచన చేసి పాత పద్దతిలో సీట్ల కేటాయింపు చేయాలనీ తెలియచేయడం జరిగింది. ఎస్సీల విద్యా ,ఉద్యోగ రాజకీయ ఆర్థిక స్థితిగతులను జనాభాను శాస్త్రీయబద్ధంగా సర్వే చేయకుండా రాజకీయ లబ్ధి కోసం ఎస్సీ వర్గీకరణ మూడు గ్రూపులుగా చేశారు. దానికి రోస్టర్ విధానంగా జీవో నెంబర్ 99 తీసుకొచ్చారు. ఈ విధానంతో ఎస్సీలకు ముఖ్యంగా గ్రూప్ 3 గ్రూప్లో ఉన్న మాల, మాల ఉపకులాల అందరికీ తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు. అందుకని జీవో నంబర్99 ని వెంటనే రద్దు చేయాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణ జీవో రాకముందు ఇచ్చిన అడ్మిషన్స్, ఉద్యోగ నోటిఫికేషన్స్ సంక్షేమ పథకాలలో వర్గీకరణ అమలు చేయకూడదని తెలిపారు ... రోస్టర్ విధానం వలన తీవ్ర నష్టం జరుగుతుందని వెంటనే రోస్టర్ పాయింట్లను సరిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు అవుట రామకోటి, కుంద మల్లికార్జున్, ఎన్పోతుల అనిల్ కుమార్, కిన్నెర పాండు ,పెరుముల రాజేష్, నీరటి సత్యం , వెంకట్ నారాయణ, గడదాసు అంజి, ప్రభాకర్, ఆంజనేయులు, స్వామి, వేద వ్యాస్, గిరి, రాము , రాజు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి టీచర్ సస్పెండ్ ను వెంటనే ఎత్తివేయాలి

- **3 సంవత్సరాల నుండి టీచర్ పోస్టును ఎందుకు భర్తీ చేయలేదు ప్రభుత్వం చెప్పాలి**
- **టేకుమల సమ్మయ్య ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి**



**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 01:**
గంగాధర ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామలో అంగన్వాడి టీచర్ సస్పెండ్ ను వెంటనే ఎత్తివేయాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ జిల్లా సమితి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తుంది. గంగాధర ప్రాజెక్టు పరిధిలోని చొప్పదండి మండలంలోని రుక్మాపూర్ గ్రామంలోనీ అంగన్వాడీ కేంద్రం ప్రైవేటు రూము నుండి ప్రభుత్వ పాఠశాలకు తరలించి వస్తువులను ఒకే గదిలో పెట్టి పిల్లలను ఆరు బయట కూర్చుండబెట్టి ధని బాత్రూం తాళం వేసిందని జిల్లా కలెక్టర్ విజిట్ కు పోయి టీచర్ను సస్పెండ్ చేయడం సరైనది కాదని ఆ కేంద్రంలో టీచర్ పోస్టు మూడు సంవత్సరాల నుండి ఖాళీగా ఉన్నది ఇప్పుడున్న టీచర్ కు ఆ కేంద్రం అదనపు బాధ్యతలు ఇచ్చి వర్క్ భారం పెంచి ఆమె సెంటర్ ను చూసుకున్న తర్వాత మిగతా బాధ్యతలు అప్పగించిన కేంద్రానికి రావాలి మూడు సంవత్సరాల నుండి అదన పనులు చేస్తున్న అదనపు వేతనం ఇవ్వకుండా వర్క్ భారం పెంచడం ఎంతవరకు సమంజసం దీనిపైన ప్రభుత్వం ఆలోచించాలన్నారు టీచర్ కు ఇబ్బంది పరిస్థితి ఉందని మరోపక్క పిల్లలను కేంద్రానికి తీసుకురావడానికి అనేక ఇబ్బందులు పడుతూ కేంద్రాలను నడుపుతుంటే జిల్లా కలెక్టర్ వాళ్లకు సర్ది చెప్పకుండా మొదటి మేము ఇవ్వకుండా నేరుగా సస్పెండ్ చేయడం అనేది సరి అయింది కాదు.... దీని వల్ల టీచర్ మనోవేదన గురై తన అంగన్వాడి కేంద్రం కాకుండా వేరే కేంద్రానికి ఏ కారణం వల్ల సెంటర్ అప్పగించారు మరి అదనపు పనికి అదనపు వేతనం ఇస్తున్నారా ఇవన్నీ కూడా పరిగణంలోకి తీసుకోకుండా ఒకేసారి జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేయడం భావ్యం కాదు వెంటనే పునరాలోచించాలని ఇప్పటికైనా జిల్లాలో ఖాళీ గా ఉన్న అంగన్వాడీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని దీంతోపాటు వర్కు భారం పెంచడం అనేది జరుగుతుంది. జిల్లాలో ప్రతి శుక్రవారం అంగన్వాడి కేంద్రాలలో కార్యక్రమాలు తీసుకోవడం దీనివల్ల కూడా అంగన్వాడీ టీచర్లకు వర్క్ భారంతో పాటు ఆర్థిక భారం పెరుగుతుంది ఈరోజు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పతకాలు అమలులో అంగన్వాడీ టీచర్ల కీలక పాత్ర పోషిస్తున్నారు వారి శ్రమను గుర్తించకుండా వారికి రావలసినటువంటి బెనిఫిట్స్ ను అమలు చేయకుండా వారిని ఈరోజు సస్పెండ్ చేయడం అనేది సరైనది కాదు మళ్ళీ సస్పెండ్ పై పునరాలోచన చేయాలినీ కోరుతూ వెంటనే ఖాళీ పోస్టులను భర్తీ చేసి అదనపు పనులకు అదనపు వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్ అసోసియేషన్ ఏఐటియుసి కరీంనగర్ జిల్లా సమితి తరుపున డిమాండ్ చేశారు

# లంబాడీలను ఎస్టీ జాబితాల నుంచి తొలగించాలనడం సరికాదు

- **సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్ వెంటనే వెనక్కు తీసుకోవాలి**
- **భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాజీ ఎంపీ సోయం బాబూరావుపై కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకుని వారిని పార్టీ నుండి సస్పెండ్ చేయాలి.**
- **గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్**



**మెదక్ జిల్లా వెలుతురు న్యూస్ ఆగస్టు 01: :**
భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాజీ ఎంపీ సోయం బాబూరావుపై కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకుని వారిని పార్టీ నుండి సస్పెండ్ చేయాలి. ఎస్టీ జాబితా నుంచి లంబాడీ,సుగాలి,బంజారా తెగలను తొలగించాలని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్,మాజీ ఎంపి సోయం బాబురావులు సుప్రీంకోర్టులో పిటిషన్ వేయడం సరికాదని దీని వెనక కుట్ర దాగి ఉందని గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్ నాయక్ అన్నారు.ఈ మేరకు శుక్రవారం సంగారెడ్డి గిరిజన సంఘం కార్యాలయం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ లండాడీలకు వ్యతిరేకంగా కేసు వేసింది కాంగ్రెస్ పార్టీ కు చెందిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాజీ ఎంపీ సోయం బాపూరావులపై కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకొని వారిని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు లంబాడాల ఓట్లతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ఇప్పుడు లంబాడీలపై విషం చిమ్మడం సరికాదన్నారు.ఇదంతా లగచర్లలో లంబాడీలు తిరుగుబాటు చేసినందుకే తమ వర్గాన్ని ఇబ్బంది పెట్టేందుకు కుట్రలు చేస్తున్నారని విమర్శించారు.ఇప్పటికే మంత్రివర్గంలో లంబాడీలకు చోటు కల్పించలేదనీ అన్న దమ్ముల లాంటి ఆదివాసీ,గిరిజనుల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని దీన్ని యావత్ లంబాడీ జాతి గమనిస్తుందని దీన్ని సిఎం రేవంత్ రెడ్డి సరిదిద్ది వారితో మాట్లాడి పిటిషన్ వెనక్కు తీసుకునేలా కృషి చేయాలన్నారు.లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈసమావేశంలో గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు రాజేందర్ నాయక్, ప్రధాన కార్యదర్శి పూల్ సింగ్ నాయక్,గిరిజన సంక్షేమ సంఘం జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్,మాజీ ఎంపీటీ సుదర్శన్ నాయక్,అరుణ్ నాయక్,రాజు నాయక్,శివాజీ నాయక్,శ్రీనివాస్ నాయక్,సుధీర్ రాథోడ్,తదితరులు పాల్గొన్నారు.

# రష్యాతో చమురు బేరం కొనసాగుతుంది

- **భారత్ తన వాణిజ్య అవసరాల మేరకు నడుచుకుంటుంది**
- **ట్రంప్ వ్యాఖ్యల నేపథ్యంలో విదేశాంగ ప్రతినిధి స్పష్టీకరణ**



**న్యూఢిల్లీ,ఆగస్ట్1( వెలుతురు):**
భారత్‌పై 25 శాతం దిగుమతి సుంకాలు విధించడంతో పాటు– రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకోవడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై భారత్ ఆచితూచి స్పందించింది. ఆ రెండు దేశాలు పతనమైన ఆర్థిక వ్యవస్థలంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై చెప్పడానికి ఏమీ లేదని భారత్ పేర్కొంది. ముఖ్యమైన ఎజెండాపైనే తమ రెండు దేశాలు దృష్టి సారించాయని, అదే విధంగా రష్యా నుంచి చమురు కొనుగోలుకు భారత్ కట్టుబడి ఉందని స్పష్టం చేసింది. భారత విదేశాంగ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ శుక్రవారం నాడిక్కడ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. భారత్– అమెరికా దేశాల భాగస్వామ్యం అనేక మార్పులు, సవాళ్లను ఎదుర్కొందని తెలిపారు. ఇందుకు అనుగుణంగానే ముఖ్యమైన ఎజెండాపైనే తాము దృష్టి సారించామని చెప్పారు. ఈ భాగస్వామ్యం కొనసాగుతుందని విశ్వసిస్తున్నట్టు– ఆశాభావం వ్యక్తం చేశారు. రక్షణ సంబంధాల్లో అమెరికాతో భారత్ బలమైన భాగస్వామ్యాన్ని కలిగి ఉందన్నారు. గత కొన్నేళ్లుగా ఇవి మరింత బలపడ్డాయని చెప్పారు. ఏ రెండు దేశాల మధ్య సంబంధాలు మూడో దేశం కోణంలో చూడకూడదని, వివిధ దేశాలతో మన సంబంధాలు వేటికవే సొంత అర్హతలు కలిగి ఉన్నాయని జైశ్వాల్ అన్నారు. భారత్–రష్యా సంబంధాలపై మాట్లాడుతూ.. రెండు దేశాల మధ్య నిలకడైన సంబంధాలు ఉన్నాయని, కాలపరీక్షకు నిలిచిన భాగస్వామ్యం తమదని చెప్పారు. అంతర్జాతీయ పరిస్థితులకు అనుగుణంగానే తమ నిర్ణయాలు ఉంటాయని, దేశ ఇంధన ప్రయోజనాలను కాపాడుకోవడంతో భాగంగా అంతర్జాతీయ మార్కెట్లో అత్యుత్తమంగా ఉన్న వాటిని ఎంపిక చేసుకుని భారత్ ముందుకు సాగుతుందని అన్నారు. దేశ ఇంధన ప్రయోజనాలను కాపాడుకోవడంలో భాగంగా అంతర్జాతీయ మార్కెట్లో అత్యుత్తమంగా ఉన్న వాటిని ఎంపిక చేసుకుంటూ ముందుకు వెళ్తామన్నారు.

## సచివాలయ సందర్శకులకు ఈ-పాస్

**హైదరాబాద్,ఆగస్ట్1( వెలుతురు):**
రాష్ట్ర సచివాలయంలోకి సందర్శకుల ఎంట్రికి ఈ –పాస్ విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ విధానం విజిటర్ ఈ పాస్ మేనేజ్ మెంట్ సిస్టమ్ నుంచి అమలులోకి వచ్చింది. ఇకపై సచివాలయంలోకి నిత్యం ఎంతమంది సందర్శకులు ప్రవేశిస్తున్నారు, ఏయే ప్రభుత్వ శాఖల వద్దకు ఎంత మంది సందర్శకులు వెళ్తున్నారనే వివరాలు స్పష్టం అయ్యే అవకాశం ఉంది. కొత్త సచివాలయం నిర్మాణం పూర్తి అయ్యాక గత ప్రభుత్వం సచివాలయంలోకి సందర్శకులను, మీడియా ప్రతినిధులను అనుమతించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎల్బీ స్టేడియంలో ప్రమాణ స్వీకారం రోజు నుంచి సచివాలయంలో మీడియాను, సందర్శకులను అనుమతిస్తున్నారు. అయితే ఇటీవల కాలంలో సచివాలయంలోకి సందర్శకుల తాకిడితో పాటు–వాహనాల రాకపోకల సంఖ్య గణనీయంగా పెరిగి పోయింది. వాహనాలను భద్రతా తనిఖీలు నిర్వహించడం కూడా గగనంగా మారింది. అందరూ విఐపిలకు సంబంధించిన వారు కావడం వల్ల వారి వాహనాలను నిలిపితేనే కసురుకునే పరిస్థితులను భద్రతాసిబ్బంది ఎదుర్కొంటు–న్నారు. సచివాలయంలో మంత్రులఅ వద్దకు వచ్చే పెద్దలు కొందరు వాహన భద్రత ప్రమాణాలు పాటించకపోవడం గమనార్హం. ఎవ్వరిని నొప్పించకుండా భద్రతా సిబ్బంది తమ విధులను నిర్వహిస్తున్నప్పటికీ అప్పుడప్పుడు మంత్రుల పేషీల నుంచి వారికి మందలింపులు ఎదుర్కొనక తప్పడంలేదు. సచివాలయంలో పార్కింగ్ స్థలానికి మించి వాహనాల సంఖ్య ఎక్కువగా ఉండడం వల్ల సచివాలయం భద్రతాసిబ్బందికి కూడా ఇబ్బందికరంగా మారింది.

## ఎన్నికల అక్రమాలపై అణుబాంబు లాంటి ఆధారాలు

**- ఇసిపై విపక్షనేత రాహుల్ గాంధీ విమర్శలు**



**న్యూఢిల్లీ,ఆగస్ట్1( వెలుతురు):**

ఎన్నికల సంఘంపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సంఘం ఓట్లను చోరీ చేస్తోందని ఆయన ఆరోపించారు. ఆ అక్రమాలకు సంబంధించి పూర్తి ఆధారాలున్నాయని అన్నారు. ఈ ఓట్ల చోరీ అక్రమాలను తీవ్రంగా పరిగణిస్తున్నామని.. బిజెపి కోసం ఇసి ఓట్లను చోరీ చేస్తోందని మండిపడ్డారు. మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో, లోక్‌సభ ఎన్నికల్లో, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందని ధ్వజమెత్తారు. మధ్యప్రదేశ్, మహారాష్ట్రలో కొత్తగా కోటి ఓట్లు- చేర్చారని పేర్కొన్నారు. ఇసి అక్రమాలపై ఆరు నెలలపాటు- దర్యాప్తు చేశామన్నారు. అణుబాంబు లాంటి ఆధారాలు తమ వద్ద ఉన్నాయని.. ఆ అణుబాంబు పేలితే ఎన్నికల సంఘమే ఉండదని హెచ్చరించారు. ఇసిలో అక్రమాలకు పాల్పడిన ఏ స్థాయి అధికారినైనా, ఒకవేళ రిటైరైనా వదిలి పెట్టామని స్పష్టం చేశారు.

## గొర్రెల పథకంలో వెయ్యికోట్లకు పైగా అక్రమాలు

**● దర్యాప్తులో గుర్తించిన ఇడి అధికారులు**

**హైదరాబాద్,ఆగస్ట్1( వెలుతురు):**

తెలంగాణలో సంచలనం సృష్టించిన గొర్రెల పంపిణీ పథకంలో రూ.వెయ్యి కోట్లకుపైనే అక్రమాలు జరిగినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రాథమిక దర్యాప్తులో గుర్తించింది. గొర్రెల పెంపకం, అభివృద్ధి పథకం అమలులో భారీ అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ అవినీతి నిరోధక శాఖ నమోదు చేసిన రెండు ఎఫ్‌ఐఆర్‌ల ఆధారంగా ఈడీ అధికారులు రంగంలోకి దిగారు. ఈ మేరకు అవినీతిపై దృష్టి సారించారు. డబ్బు భారీగా చేతులు మారిన కారణంగా ఇడిరంగంలోకి దిగింది. గత ప్రభుత్వంలోని పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ ఓఎస్డీగా ఉన్న జి. కల్యాణ్ కుమార్, ఇతర లబ్ధిదారులు, మధ్యవర్తుల నివాసాల్లో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో అనేక ఆధారాలు సేకరించినట్లు- ఈడీ అధికారులు ప్రకటించారు. వివిధ ప్రభుత్వ అధికారులకు ముడుపుల రూపంలో అక్రమ చెల్లింపులు జరిగినట్లు- సూచించే పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. 200కుపైగా బ్యాంక్ ఖాతాలకు సంబంధించిన చెక్‌బుక్‌లు, పాస్‌బుక్‌లు, డెబిట్ కార్డులు, 31 సెల్‌ఫోన్లు, 20 సిమ్‌కార్డులను సీజ్ చేశారు. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) నివేదిక కూడా గొర్రెల పంపిణీలో కుంభకోణం జరిగినట్లు- గుర్తించింది. మార్చి 2021తో ముగిసిన కాలానికి సంబంధించిన కాగ్ నిర్వహించిన ఆడిట్‌లో పథకం అమలులో అనేక అవకతవకలు జరిగినట్లు- వెల్లడైంది. లబ్ధిదారుల వివరాలను సరిగ్గా నిర్వహించకపోవడం, రవాణా ఇన్వాయిస్ రికార్డులు అసంపూర్ణంగా ఉండటం, నకిలీ వాహన నంబర్లతో కూడిన ఇన్వాయిస్‌కు చెల్లింపులు చేయడం వంటివి గుర్తించారు. చనిపోయి/???నికిలో లేని వ్యక్తుల పేరుతో కూడా గొర్రెల యూనిట్లను కేటాయించినట్లు- తేలింది. మొత్తం తెలంగాణవ్యాప్తంగా రూ.వెయ్యి కోట్లకుపైగా అక్రమాలు జరిగాయని ఈడీ అంచనా వేసింది. ఈ కుంభకోణంలో ఎవరి పాత్ర ఎంత, ఇంకా ఎంతమంది అక్రమాలకు పాల్పడ్డారనే విషయంపై దర్యాప్తు కొనసాగిస్తోంది.

## నేను ఏ తప్పు చేయలేదు

**● పోలీసుల విచారణలో నమ్రత**

**● సృష్టి కేసులో డాక్టర్ నమ్రత కస్టడీ విచారణ**

**హైదరాబాద్,ఆగస్ట్1( వెలుతురు):**



తెలుగు రాష్ట్రాల్లోసంచలనం సృష్టించిన సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. శుక్రవారం డాక్టర్ నమ్రతను పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. సృష్టి కేసు వ్యవహారంలో తొలిరోజు కస్టడీలో భాగంగా డాక్టర్ నమ్రతను పోలీసులు విచారించారు. సుమారు ఐదు గంటలుగా నమ్రతకు గోపాలపురం పోలీసులు ప్రశ్నలు సంధించారు. నార్త్ జోన్ డీసీపీ కార్యాలయంలో విచారణ కొనసాగుతోంది. అయితే.. చైల్డ్ ట్రాఫికింగ్‌పై అడిగిన ప్రశ్నలకు నమ్రత నోరు మెదపడం లేదని సమాచారం. ఎటువంటి తప్పు చేయలేదంటూ సమాధానం చెబుతున్నట్లు తెలుస్తోంది. తాను ఎవరినీ బెదిరించలేదని, మోసం చేయలేదని పేర్కొంది. నిజనిజాలు త్వరలోనే బయటపడుతాయని పోలీసులతో నమ్రత చెప్పినట్లు- తెలుస్తోంది. నమ్రత ఏజెంట్లు, ఆశా వర్కర్ల పాత్రపైనా పోలీసులు ఆరా తీస్తున్నారు. ఒక్కొక్క దంపతుల వద్ద ఎంత పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేశారని ప్రశ్నిస్తున్నారు. విజయవాడ, వైజాగ్, హైదరాబాద్ సృష్టి ఫెర్టిలిటీ- బ్రాంచీలపై వివరాలు సేకరిస్తున్నారు. ఇప్పటివరకూ ఎంతమంది తల్లిదండ్రులకు పిల్లలను సరోగసి పేరుతో విక్రయాలు జరిపారు..? న్యాయవాది వృత్తి పేరుతో కొడుకు జయంత్ కృష్ణ బాధితులను బెదిరించడంపై పోలీసులు ప్రశ్నిస్తున్నారు. ఫెర్టిలిటీ సెంటర్లో నమోదు చేసుకున్న తల్లిదండ్రుల వివరాలపైనా ఆరా తీస్తున్నారు. ఎలాంటి పశ్చాతాపం లేకుండా పిల్లలను దత్తతకు అరేంజ్ చేశామని బహిరంగంగానే నమ్రత చెబుతున్నట్లు- సమాచారం. హైదరాబాద్‌లోని చంచల్‌గూడ జైలో ఖైదీగా ఉన్న డాక్టర్ నమ్రతను శుక్రవారం పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. ఐదు రోజులపాటు- నమ్రతను గోపాలపురం పోలీసులు విచారించనున్నారు. నమ్రతపై హ్యూమన్ ట్రాఫికింగ్‌తోపాటు- పలు కేసులు నమోదు అయ్యాయి. పిల్లలు లేని దంపతులను టార్గెట్‌గా చేసుకుని భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసినట్లు గుర్తించారు. సృష్టి ఫెర్టిలిటీ- సెంటర్లో సరోగసి మాటు-న శిశువుల విక్రయాలు, అలాగే ఇతరుల స్పర్మ్ తో పిల్లలు పుట్టేలా చేశారనే ఆరోపణలపై డాక్టర్ నమ్రతను పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.

## కెటిఆర్, జగదీశ్ రెడ్డిలపై కేసు కొట్టివేత



**హైదరాబాద్,ఆగస్ట్1( వెలుతురు):**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి జగదీష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. ఇరువురిపై మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును న్యాయస్థానం కొట్టేసింది. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా తనపై సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేశారని తీన్మార్ మల్లన్న ఫిర్యాదు మేరకు కేటీ-ఆర్, జగదీష్ రెడ్డిపై కేసు నమోదు చేశారు పోలీసులు. అయితే తమపై నమోదైన కేసును కొట్టేయాలని కేటీఆర్, జగదీష్ రెడ్డిహైకోర్టును ఆశ్రయించారు. గత కొన్ని నెలలుగా న్యాయస్థానంలో వాదనలు వినిపించారు ఇరువైపు న్యాయవాదులు. ఇరువైపులా వాదనలు ముగియడంతో గత నెల 11న తీర్పు రిజర్వ్ చేసింది హైకోర్టు. ఫేక్ వీడియోలపై ఎలాంటి ఆధారాలు లేవని తీన్మార్ మల్లన్న దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. ఈ మేరకు ఇవా(శుక్రవారం) కేసును కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో కేటీఆర్, జగదీష్ రెడ్డికి భారీ ఉపశమనం లభించింది.

# నిబంధనలకు విరుద్ధంగా స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల ప్రమోషన్లు

విజ్ఞప్తి చేశారు. శుక్రవారం హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నాలుగేళ్లకు పైగా పరారీలో ఉన్న వి. లచ్చిరెడ్డికి నిబంధనలకు విరుద్ధంగా సుమారు కోటి రూపాయల ప్రభుత్వ జీతం చెల్లించడమే కాకుండా అక్రమంగా ప్రమోషన్ ఎలా ఇచ్చారని రెవెన్యూ అధికారులను ప్రశ్నించారు. స్పెషల్ గ్రేడ్ డిప్యూటి కలెక్టర్ల ప్రమోషన్లలో కేవలం వి.లచ్చిరెడ్డి అనే ఒక చీడ పురుగు తాను యూనియన్ నాయకుడినని చెప్పుకుంటూ CCLA ను అడ్డా చేసుకొని వివిధ సెక్షన్లలో వున్న ఉద్యోగులు రాంబాబు (CCLA సూపరింటెండెంట్) మరియు వేణు (సెక్షన్ ఆఫీసర్ సెక్రటేరియట్) లతో కుమ్మక్కై తనకు ప్రమోషన్ వచ్చేందుకు తన ముందు వున్న అర్హులను తప్పించి ఏ మాత్రం అర్హత లేని తను చట్టవిరుద్ధంగా ప్రమోషన్ తీసుకున్నాడని ఆరోపించారు. 2019 అక్టోబరులో కీసర ఆర్డీఓగా లచ్చిరెడ్డిని గత ప్రభుత్వం బదిలీ చేసి స్పెషల్ డిప్యూటీ కలెక్టరుగా భూపాలపల్లి జిల్లాకు బదిలీ చేస్తే ఆ పోస్టింగ్ ను తిరస్కరిస్తూ విధుల్లో చేరకుండా బయట వివిద వ్యాపారాలు చేసుకుంటూ ఉద్యోగానికి రాజీనామా చేశారు. లచ్చిరెడ్డి శంషాబాద్ మండలంలో తహసీల్దారుగా వుండి అక్కడి నుండి బదిలీ ఐన తరువాత కూడ పాత తేదీలతో ఆర్డర్స్ ఇచ్చినందుకు (దీనిపై అప్పటి రాజేంద్రనగర్ ఆర్డీఓ సుందర్ అబ్బర్ కూడా విచారణ చేసి నిజమే అని రిపోర్ట్ కూడా ఇచ్చాడు) గాను లచ్చిరెడ్డిపై రంగారెడ్డి కలెక్టరేట్లో నమోదైన కేసు పెండింగ్లో వున్నదని అప్పటి చీఫ్ సెక్రటరీ సోమేష్ కుమార్ లచ్చిరెడ్డి రాజీనామాను తిరస్కరిస్తే...ఉద్యోగంలో రిపోర్ట్ చేయకుండానే నిబంధనలకు వ్యతిరేకంగా బయట వివిధ వ్యాపారాలు చేసుకున్నాడు. 2023 డిసెంబరులో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీకి రిపోర్ట్ చేయగా...ఎలాంటి విచారణ చేయకుండానే



సుమారుగా 4 సంవత్సరాల రెండు నెలలు (1500 రోజులు) సెలవులో వున్నా అతనికి PD CMRO గా CCLA లో పోస్టింగ్ ఇవ్వడం చట్టవిరుద్ధం. అలాంటి వ్యక్తికి నిబందనలకి వ్యతిరేకంగా తన సెలవు కాలాన్ని రెగ్యులరైజ్ చేసి పరారీలో ఉన్న లచ్చిరెడ్డికి సుమారుగా కోటి రూపాయలు జీతం చెల్లించటం దారుణమన్నారు. మళ్లీ అలాంటి వ్యక్తికి 29-7-2025 న స్పెషల్ గ్రేడ్ డిప్యూటి కలెక్టరుగా ప్రమోషన్ ఇవ్వడం అత్యంత దారుణమన్నారు.

సహజంగా ఒక ఉద్యోగికి గరిష్టంగా 300 రోజులు ఈ ఆర్జిత సెలవులు మరియు 20 ఏళ్ల సర్వీసు వుంటే 400 ఆఫ్ పే లీవ్స్ ఉంటాయన్నారు. ఒక ఉద్యోగి గరిష్టంగా 300+200=500 సెలవులను మాత్రమే ఉపయోగించి జీతం తీసుకోవచ్చు కాని ప్రభుత్వం ఏకబిగిన లచ్చిరెడ్డికి సుమారు 1500 రోజులు ఇంట్లో కూర్చోబెట్టి జీతం ఇవ్వటమే కాకుండా వెంటనే ప్రమోషన్ కూడా ఇచ్చిందన్నారు. వాస్తవంగా ఇలాంటి కేసులో సీనియారిటీలో అప్పటికే ఆ కేడర్లో పని చేస్తున్న అందరి కన్నా చివరలో పెట్టాలి కాని లచ్చిరెడ్డి మాత్రం పరారీలో ఉండి నాలుగేళ్లు వ్యాపారం చేసుకుని మళ్లీ వచ్చి ఉద్యోగంలో చేరి అక్రమంగా, చట్టవిరుద్ధంగా సుమారు కోటి రూపాయల జీతం తీసుకున్నాడని మండిపడ్డారు. పైగా తనపై కేసులు పెండింగ్లో ఉన్నా అతడికి స్పెషల్ గ్రేడ్ డిప్యూటి కలెక్టరుగా ప్రమోషన్ ఇవ్వడం అధికారుల తప్పిదమన్నారు.

అసలు ఏదైన చిన్న తప్పు చేస్తే పెద్ద పెద్ద శిక్ష లు వేసే అధికారులు, ఎలాంటి నిబంధనలు పాటించకుండా... ఏ మాత్రం అర్హత లేని లచ్చిరెడ్డికి ప్రమోషన్లు ఇచ్చి అర్హులకు అన్యాయం చేయడమేంటని ప్రశ్నించారు. అదే విదంగా గడిచిన ఏడాదిన్నర గా CCLA ను అడ్డాగా చేసుకొని ఎలాంటి డ్యూటీ చేయకుండా సంఘ నాయకుడిగా చలామణి అవుతూ హైదరాబాద్ మేడ్చల్ రంగారెడ్డి జిల్లాలోని తహశీల్దార్లకు ఫోన్లు చేసి బెదిరిస్తూ, తను ముఖ్యమంత్రికి రెవెన్యూ మంత్రికి చాలా దగ్గర అని ఒక వేళ తన మాట వినకుంటే బదిలీ చేయిస్తా అంటూ వారిని బెదిరిస్తూ రియల్ ఎస్టేట్ దందా కొనసాగిస్తున్నాడని పలు ఆరోపణలు అతనిపై ఉన్నాయన్నారు. లచ్చిరెడ్డిపై అక్రమాలపై విజిలెన్స్ డిజి గారిచే విచారణ జరిపి, అతనిపై చర్యలు తీసుకుని, మూడు రోజుల కిందట ఇచ్చిన స్పెషల్ గ్రేడ్ డిప్యూటి కలెక్టర్ల ప్రమోషన్లను పున: పరిశీలించి అర్హులకు న్యాయం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి నాయకులు బడేసాబ్, వివి గౌడ్, గాలిగల్ల సాయిబాబా, సయ్యద్ గూడూషా, గోటూరి రవీందర్ గౌడ్, బత్తుల జితేందర్, అంజన్న యాదవ్, దివాకర్ గౌడ్, నరసింహ యాదవ్, రేనట్ల మల్లేష్, ధర్మేంద్ర సాగర్, అస్కని రమేష్ తదితరులు

# హంద్రీనీవా లైనింగ్ పనులు, చెరువుల మరమ్మతులు

కోట్లతో హంద్రీవా పనులు చేపట్టామని, త్వరలోనే హంద్రీనీవా పనులు పూర్తి చేసి చెరువులన్నీ నింపుతాం అని తెలియజేశారు. సముద్రంలోకి వెళ్లే నీటిని వాడుకుంటే కరువు అనేదే ఉండదని, రాయలసీమకు పరిశ్రమలు రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఉపాధి కోసం యువత వేరే ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం రాకూడదని, త్వరలోనే కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులు జరుగుతాయని హామీ ఇచ్చారు. 2028 డిసెంబర్ నాటికి స్టీల్ ప్లాంట్ తొలిదశ పనులు పూర్తి చేస్తామని, రేపు అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభిస్తున్నామని అన్నారు. ఎపి రూ. 14 వేలు, కేంద్రం రూ. 6 వేలు మొత్తంగా రైతులకు రూ. 20 వేలు ఇవ్వబోతున్నాం అని చంద్రబాబు పేర్కొన్నారు. దేశంలోనే ఎక్కువ పింఛను ఇచ్చే రాష్ట్రం ఏపీ అని సీఎం చంద్రబాబు అన్నారు. అర్హులైన వితంతువులకు సాయం చేస్తున్నామని చెప్పారు. పింఛన్ల విషయంలో మన తర్వాత తెలంగాణ, కేరళ ఉన్నాయన్నారు. పేదలకు సాయం చేస్తే కలిగే తృప్తి మరిదేంట్లోనూ రాదని చెప్పారు. ఈ సందర్భంగా జగన్, వైకాపా నేతల తీరుపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య జరిగితే మాపై విషం చిమ్మారు. అనేక మాటలు మారుస్తూ నాపై అభాండాలు వేసి అసత్యాలు రాశారు. మహిళా ఎమ్మెల్యేపైనా దూషణలకు దిగుతున్నారు. కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి గురించి ఇష్టానుసారంగా నోరుపారేసుకున్న వ్యక్తిని మందలించాల్సింది పోయి ఇంకా రెచ్చగొట్టేలా వ్యవహరించిన వ్యక్తి జగన్. పార్టీలో ఎవరైనా తప్పు చేస్తే కట్టడి చేయాలి.. ఖండించాలి. నాయకుడే రెచ్చగొడితే ఇక కిందిస్థాయి నేతలు ఇష్టారాజ్యంగా మాట్లాడతారు. ప్రతిచోటా డ్రోన్లు పర్యవేక్షిస్తున్నాయి.. జాగ్రత్తగా ఉండాలి. మభ్యపెట్టి, మోసం చేసి ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే చర్యలు తప్పవు. సాక్షి పత్రికలో వచ్చిందని నమ్మితే కుక్కతోక పట్టుకుని గోదారి ఈదినట్లేనని అన్నారు. కడప స్టీల్‌ప్లాంట్ పనులు ప్రారంభమయ్యాయి. 2028 డిసెంబర్ నాటికి తొలి దశ పనులను పూర్తిచేయాలని స్పష్టంగా ఆదేశాలిచ్చా. స్టీల్‌ప్లాంట్‌తో జమ్మలమడుగు ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. మంచి కార్యక్రమాన్ని చెడగొట్టడం.. పడగొట్టడం ఈజీ.. నిలబెట్టడమే కష్టం. వైకాపా హయాంలో ఐదేళ్ల పాటు- విధ్వంసం చేశారు.. కేంద్ర పథకాలను నిలిపివేశారు. తల్లికి వందనం హామీని నిలబెట్టుకున్నాం.. ఏడుగురు పిల్లలున్నా ఇచ్చాం. అమెరికాకు గ్రాండ్ క్యానియన్‌లా మనకు గండికోట ఉంది. దాన్ని ఆకర్షణీయ ప్రాంతంగా తయారు చేస్తాం. అక్కడ రూ.85కోట్లతో పనులు ప్రారంభిస్తాం. శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ఏర్పాటు- చేస్తాం. గతంలో గండికోట ప్రాజెక్టును ఎన్టీఆర్ ప్రారంభిస్తే నేను పూర్తిచేశా. హంద్రీనీవా లైనింగ్ పనులు, చెరువుల మరమ్మతులు చేపట్టాం. 2024 ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో పదికి ఏడు సీట్లు గెలిచాం. వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో పదికి పది సీట్లు- గెలిపించేందుకు ఇక్కడి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చంద్రబాబు అన్నారు. మంత్రి సవిత, ఎ÷-మెల్యేలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

**మహిళా ఎమ్మెల్యేను అవమానించిన వ్యక్తికి పరామర్శలా**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్ట్రాం÷-రగ్ వార్నింగ్ ఇచ్చారు.కడప జిల్లా జమ్మలమడుగులో సీఎం చంద్రబాబు శుక్రవారం పర్యటించారు. గూడెంచెరువులో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోవూరు టీడీపీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై అసభ్యంగా మాట్లాడిన వైసీపీ నేత నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి మాటలని జగన్ సమర్థిస్తున్నారా? అని ప్రశ్నించారు. ప్రసన్నని జగన్ పరామర్శించడం ఏంటనీ ధ్వజమెత్తారు. పార్టీలో ఎవరైనా తప్పు చేస్తే కట్టడి చేయాలి.. ఖండించాలని హితవు పలికారు. నల్లపురెడ్డిని మందలించాల్సింది పోయి.. జగన్ ప్రోత్సహిస్తు న్నారని దుయ్యబట్టారు. మహిళలపై ఇంకా విరుచుకుపడాలనే ధోరణిలోనే జగన్ వైఖరి ఉందని మండిపడ్డారు. నాయకుడే రెచ్చగొడితే కిందిస్థాయి నేతలు ఇష్టానుసారం మాట్లాడరా? అని చంద్రబాబు నిలదీశారు. జగన్ అండ్ కో లాంటి వ్యక్తులు రాజకీయాలకు అవసరమా? అని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. ఏపీలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే తోక కట్ చేస్తానని హెచ్చరించారు. ఇటీవల బంగారుపాళ్యంలో జగన్ పర్యటన దృశ్యాలను.. నెల్లూరులో ఆయన పర్యటనకు వచ్చినట్లు-గా చూపించారని విమర్శించారు. వితండవాదం చేయడంలో వైసీపీ నేతలు ఎప్పుడూ ముందుంటారని ఆరోపించారు. ప్రతి చోటా డ్రోన్లు పర్యవేక్షిస్తున్నా యని.. తస్మాత్ జాగ్రత్త అంటూ సీఎం చంద్రబాబు హెచ్చరించారు. గూడెంచెరువు గ్రామం నుంచి ప్రజావేదిక వద్దకు ఆటోలో పెళ్లారు సీఎం చంద్రబాబు. ఈ క్రమంలో ఆటో కార్మికుడికి బాడుగ ఇవ్వగా.. చంద్రబాబుకు ఆటోవాలా పాదాభివందనం చేశారు. అనంతరం గూడెంచెరువులో సీఎం చంద్రబాబు పేదల సేవలో ప్రజావేదిక బహిరంగసభలో ప్రసంగించారు. ఎన్టీఆర్ ఆలోచన నుంచే రాయలసీమకు సాగునీటి ప్రాజెక్టుల రూపకల్పన చేసినట్లు- సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. రూ.3,800 కోట్లతో హంద్రీనీవా పనులు చేపట్టామని చెప్పుకొచ్చారు. త్వరలోనే హంద్రీనీవా పనులు పూర్తిచేసి చెరువులన్నీ నింపుతామని స్పష్టం చేశారు. సముద్రంలోకి వెళ్లే నీటిని వాడుకుంటే కరవు అనేదే ఉండదని వివరించారు. రాయలసీమకు పరిశ్రమలు రావాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు. త్వరలోనే కడప స్టీల్ఎ÷-లాంట్ నిర్మాణ పనులు చేపడతామని తెలిపారు. 2028 డిసెంబర్ నాటికి స్టీల్ఎ÷-లాంట్ తొలిదశ పనులు పూర్తి చేస్తామని వెల్లడించారు. రేపు అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభిస్తున్నామని ప్రకటించారు. ఏపీ ప్రభుత్వం రూ.14 వేలు, కేంద్ర ప్రభుత్వం రూ.6 వేలు ఇవ్వబోతున్నాయని స్పష్టం చేశారు. మొత్తంగా రైతులకు రూ.20 వేలు ఇవ్వబోతున్నామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఈ సమావేశానికి కడప జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సవిత, టీడీపీ ఎమ్మెల్యేలు, 4 బంగారు కుటుంబాల మార్గదర్శకులు, చేనేతలు, ప్రజలు హాజరయ్యారు.

# ఆర్థికస్థితి విషమంగా ఉన్నా సంక్షేమం ఆగడం లేదు

**- ఏడాది పాలనలో పెద్ద ఎత్తున అభివృద్ధి సంక్షేమం**

**- ఓటమి నుంచి పాఠం నేర్చుకోని జగన్**

**- జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు**

**కాకినాడ,ఆగస్ట్1( వెలుతురు):**

రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి విషమంగా ఉన్న పెద్ద ఎత్తున సంక్షేమం అమలు చేస్తున్నామని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఏడాది పాలనలో పెద్ద ఎత్తున అభివృద్ధి సంక్షేమం చేస్తున్నామన్నారు. ఓటమి నుంచి పాటలు నేర్చుకోకుండా జగన్మోహన్ రెడ్డి అదే విధ్వంసం సృష్టిస్తున్నారన్నారు. తూర్పుగోదావరి జిల్లా అనపర్తి పర్యటనలో వైయస్ జగన్మోహన్ రెడ్డి పై మంత్రి నిమ్మల రామానాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ఒకటో తారీకు వస్తే పండగ వాతావరణం నెలకొంటుందని.. వైసీపీ పాలనలో వెయ్యి రూపాయలు పెన్షన్ పెంచేందుకు ఐదేళ్లు పట్టిందన్నారు. జగన్ పింఛన్లు పెంచుతామని ప్రజలను మోసం దగా చేశారని..ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని గాడిలో పెట్టి 2047 కి రాష్ట్రాన్ని ప్రపంచంలోనే తెలుగుజాతిని అగ్రస్థానంలో ఉంచాలని కృషి చేస్తున్నారన్నారు. కానీ జగన్మోహన్ రెడ్డి ధ్వంసం చేయాలని ఆలోచించడం దురదృష్టకరమన్నారు. గంజాయి బ్యాచ్లకు బ్లేడ్ బ్యాచ్లకు బెట్టింగ్ బ్యాచ్లకు పరామర్శలు చేయడం ఏంటని ప్రశ్నించారు. అవినీతిలో భాగస్వాములై, ప్రజలను లూటీ- చేసి జైల్లో ఉన్న వ్యక్తులను జగన్ పరామర్శిస్తున్నారు.. జగన్మోహన్ రెడ్డి రాజ్యాంగం ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్నారని, వాటి గురించి మాట్లాడే అర్హతయే జగన్ కు లేదని విమర్శించారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బయటకు వచ్చేవారు కాదన్నారు మంత్రి నిమ్మల రామానాయుడు. ఒకవేళ



బయటకు వస్తే ప్రతిపక్ష నాయకులను హౌస్ అరెస్టులు చేసేవారు. ఐదేళ్లపాటు- కక్షలు వేధింపులు పాలనను ఎవ్వరూ మర్చిపోలేదు. జగన్ కు ప్రజాస్వామ్యం గురించి రాజ్యాంగం గురించి మాట్లాడే అర్హత లేదు. ఐదేళ్లపాటు- ఒక హిట్లర్ ముషారఫ్ వంటి వ్యక్తులు కూడా అసూయపడేలా పాలన చేశారు. ఐదేళ్ల జగన్ పాలన నుంచి ప్రజలు విముక్తి పొందారు. 1947లో బ్రిటిష్ పాలన నుంచి స్వతంత్రం లభిస్తే 2024లో రాక్షస పాలన నుంచి విముక్తి పొంది ప్రజలు స్వేచ్ఛగా ఉన్నారు. జగన్ దొంగ ఏడుపులను అబద్దాలను నమ్మే పరిస్థితి రాష్ట్రంలో లేదు. అన్యాయం గా అరెస్టు చేస్తున్నారంటూ జగన్ మాట్లాడటం హాస్యాస్పదం. చట్టం తన పని తాను చేసుకోని వెళ్తుంది. తప్పు చేసిన వారే జైల్లో ఉన్నారని కక్ష సాధింపుగా ఎవరిని జైల్లో పెట్టలేదు. మిథున్ రెడ్డిని కూడా కూటమి అధికారంలోకి వచ్చాక జైల్లో పెట్టలేదని సంవత్సరం పాటు- విచారణ దర్యాప్తు చేసి ఆధారాలు అన్నిటిలతోనే అరెస్టు చేశాం. అరెస్టు అవకుండా మిథున్ రెడ్డి న్యాయస్థానానికి వెళితే అవి కూడా తిరస్కరించాయి. ప్రజల సొమ్ములను లూటీ- చేసారని ఆధారాలు ఉండబట్టే కోర్టులు బెయిల్ ఇవ్వడానికి తిరస్కరించాయి. ప్రైవేట్ చేతిలో ఉండే లెక్కల వ్యాపారాన్ని జగన్ తన చేతిలోకి తీసుకున్నారా లేదా చెప్పాలి. బ్రాందీ అమ్మకం సర్కార్ పేరు మీద జగన్ చేతిలో ఉందో లేదో చెప్పాలి. రోడ్డు పక్కన అమ్మే జామకాయలు బండి దగ్గర కూడా ఫోన్ పే ఉంటు-ందని, సర్కార్ నిర్వహించే బ్రాందీ షాపుల్లో ఎందుకు ఫోన్ పే పెట్టలేదు. ఐదేళ్లపాటు- సర్కార్ పేరు చెప్పి విచ్చలవిడిగా ప్రజల సొమ్ము లూటీ- చేశారు. వైసీపీ పాలనలో జగన్ వెనకేసిన కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని వెనక్కి తీసుకురావాలని కూటమి ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి నిమ్మల వ్యాఖ్యానించారు.

## రాహుల్ వ్యాఖ్యలు బాధ్యతా రాహిత్యం

**- తీవ్రంగా ఖండించిన కేంద్ర ఎన్నికల సంఘం**

**న్యూఢిల్లీ,ఆగస్ట్1( వెలుతురు):**
మహారాష్ట్రలో ఏవిధంగా ఓట్ల చోరీ జరిగిందో బిహార్‌లోనూ అదే తరహా ప్రయత్నాలు జరుగుతున్నాయంటూ కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలను భారత ఎన్నికల సంఘం శుక్రవారం నాడు తోసిపుచ్చింది. ఈ ఆరోపణలు పూర్తిగా నిరాధారమని, బాధ్యతా రహితమని పేర్కొంది. ప్రతిరోజూ వచ్చే ఇలాంటి బెదిరింపులను తాము పట్టించుకోమని తెలిపింది. పారదర్శకంగా పని చేస్తూ రాహుల్ వంటి వారు చేస్తున్న బాధ్యతారహిత వ్యాఖ్యలను పట్టించుకోనవసరం లేదని తమ అధికారులకు కూడా చెప్పామని ఈసీ స్పష్టం చేసింది. బిహార్‌లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను రాహుల్ మొదటు–÷–నంచీ వ్యతిరేకిస్తున్నారు.

## తెలుగు చిత్రాలకు అవార్డులు గర్వకారణం

**- సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**



**హైదరాబాద్,ఆగస్ట్1( వెలుతురు):**
తెలుగు సినిమాలకు ఏడు జాతీయ చలనచిత్ర అవార్డులు లభించడంపై తెలంగాణ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఇది తెలుగువారికి గర్వకారణమని అన్నారు. అవార్డులు పొందిన చిత్రాలకు, ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి, చిత్ర బృందాలకు మంత్రి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఉత్తమ తెలుగు చిత్రంగా బాలకృష్ణ నటించిన 'భగవంత్ కేసరి' ఎంపిక కావడం, తెలంగాణలోని పల్లె ఆప్యాయతను కళ్లకు కట్టినట్లు– చూపిన 'బలగం' సినిమాలో పాట రాసిన రచయిత కాసర్ల శ్యామ్‌కు జాతీయ అవార్డు లభించడం అభినందనీయమని చెప్పారు. బేబీ, హను–మాన్ చిత్రాలకు రెండేసి అవార్డులు.. గాంధీ తాత చెట్టు– సినిమాలో నటించిన సుకృతి వేణి ఉత్తమ బాలనటిగా ఎంపిక కావడం తెలుగు సినీ పరిశ్రమ ప్రతిభను చాటిచెబుతోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటిసారి సినీ పరిశ్రమను తెలంగాణ గద్దర్ ఫిలిం అవార్డులతో సత్కరించి ప్రోత్సహించినట్లు– గుర్తు చేశారు. రానున్న రోజుల్లో అంతర్జాతీయ స్థాయిలో తెలుగు సినీ రంగాన్ని నిలిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు.

## కవిత దీక్షకు పోలీసుల అనుమతి నిరాకరణ

**హైదరాబాద్,ఆగస్ట్1( వెలుతురు):**
కవిత 72 గంటల దీక్షకు పోలీసులు అనుమతి నిరాకరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనలో భాగంగా 72 గంటల నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు– ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రకటించిన విషయం తెలిసిందే. ఆమె దీక్షకు పోలీసులు అనుమతి నిరాకరించారు. దీంతో కవిత హైకోర్టును ఆశ్రయించనున్నట్లు– సమాచారం. ప్రభుత్వం అడ్డుకున్నా.. ఎన్ని ఆటంకాలు సృష్టించినా 72 గంటల నిరాహార దీక్ష చేస్తానని కవిత స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు విశ్రమించేది లేదన్నారు.

## సిఎంకు కాళేశ్వరం కమిషన్ నివేదిక అందచేత

**హైదరాబాద్,ఆగస్ట్1( వెలుతురు):**
కాళేశ్వరంపై పీసీ ఘోష్ కమిషన్ సమర్పించిన నివేదికను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అధికారులు అందచేశారు. నీటిపారుదల శాఖ సెక్రెటరీ ప్రశాంత్ పాటిల్, జాయింట్ సెక్రెటరీ శ్రీనివాస్, ప్రభుత్వ ప్రధానకార్యదర్శి రామకృష్ణారావు కమిషన్ నివేదికను ముఖ్యమంత్రికి అందజేశారు. పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను అధ్యయనం చేసి పూర్తి సారాంశాన్ని తయారు చేసేందుకు ప్రభుత్వం కమిటీ–ని నియమించింది. నీటిపారుదల శాఖ సెక్రెటరీ, న్యాయ శాఖ సెక్రెటరీ, జీఏడీ సెక్రటరీ సభ్యులుగా నియమిస్తూ ఏర్పాటు– చేసిన ఈ కమిటీ– ఈ నెల 4న నివేదికను అధ్యయనం చేసి పూర్తి సారాంశాన్ని రాష్ట్ర కేబినెట్ కు సమర్పించనుంది.

# ప్రజ్వల్ రేవణ్ణ రేపిస్టే

**- దోషిగా తేల్చిన ప్రత్యేక కోర్టు**

**- నేడు తీర్పును ప్రకటించే అవకాశం**



**బెంగళూరు,ఆగస్ట్1( వెలుతురు):**
అత్యాచారం కేసులో జేడీఎస్ అధినేత దేవెగౌడ మనవడు, కర్ణాటక మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ దోషిగా తేలాడు. బెంగళూరు ప్రత్యేక న్యాయస్థానం శుక్రవారం ఈ తీర్పును వెలువరించింది. దీనిపై శనివారం శిక్ష ఖరారు చేయనుంది. ఈ తీర్పు వినగానే ప్రజ్వల్ కోర్టు గదిలోనే కంటతడి పెట్టుకున్నాడు. ప్రజ్వల్ అత్యాచారానికి పాల్పడ్డాడని, ఆ దారుణాన్ని రికార్డు చేసి బెదిరించే వాడంటూ ఓ మహిళ సైబర్ క్రైమ్ స్టేషన్‌లో గతేడాది ఫిర్యాదు చేశారు. దీనిపై ప్రత్యేక బృందం దర్యాప్తు చేసి 2వేల పేజీల ఛార్జిషీట్ దాఖలు చేసింది. విచారణలో భాగంగా 123 ఆధారాలను సేకరించింది. దీనిపై ప్రత్యేక న్యాయస్థానంలో డిసెంబర్ 31, 2024న విచారణ ప్రారంభమైంది. ఫోరెన్సిక్ ఆధారాలను కూడా పరిగణనలోకి తీసుకున్నారు. గతేడాది లోక్‌సభ ఎన్నికల వేళ హాసన సెక్స్ కుంభకోణం కర్ణాటకలో ప్రకంపనలు సృష్టించిన సంగతి తెలిసిందే. అప్పుడు ఓ మహిళ షాకింగ్ విషయాలు వెల్లడించింది. తన తల్లిపై కొన్నేళ్ల క్రితం బెంగళూరులోని నివాసంలో ప్రజ్వల్ రేవణ్ణ అత్యాచారానికి పాల్పడినట్లు– ఆరోపించింది. దీనికి సంబంధించి సిట్ అధికారుల ఎదుట వాంగ్మూలాన్ని ఇచ్చింది. అంతే కాకుండా ప్రజ్వల్ వీడియో కాల్‌లో బెదిరించి తన దుస్తులు విప్పించినట్లు– తెలిపింది. అందుకు నిరాకరిస్తే.. నాకు, మా అమ్మకు హాని తలపెడతానని బెదిరించేవాడని ఆమె పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. తాము ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయగానే.. తన తండ్రిని ఉద్యోగం నుంచి తొలగించారని పేర్కొంది. తన నివాసంలో పనిచేసే మహిళలను ప్రజ్వల్ వేధింపులకు గురిచేశాడని తెలిపింది. ప్రజ్వల్ బాధితుల్లో ఎంతో మంది మహిళలు ఉన్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది.

# అవినీతిపై అధికారులకు ఫిర్యాదు చేయండి

**- లంచం అడిగితే సమాచారం ఇవ్వండి**

**- గత నెలలోనే 22 కేసులు నమోదు**

**- ఎసిబి అధికారుల వెల్లడి**

**హైదరాబాద్,ఆగస్ట్1( వెలుతురు):**
ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది లంచం డిమాండ్ చేస్తే వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని రాష్ట్ర ప్రజలకు తెలంగాణ అవినీతి నిరోధక శాఖ ఉన్నతాధికారులు శుక్రవారం హైదరాబాద్‌లో సూచించారు. అవినీతిని నిరోధించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు విస్తృతంగా కార్యక్రమాలు చేపడుతున్నట్లు– వివరించారు. అందులో భాగంగా బహిరంగ ప్రదేశాల్లో పోస్టర్లు, స్టిక్కర్లు ద్వారా అవినీతికి వ్యతిరేకంగా ఫిర్యాదులు చేసేలా ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. అయితే రాష్ట్రంలో అవినీతి అధికారులపై మెరుపు దాడులు చేసినట్లు– చెప్పారు. ఆ క్రమంలో 2025 జులై మాసంలో మొత్తం 22 అవినీతి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఆ జాబితాలో ట్రాప్ చేయడం, లెక్కకు మించిన ఆదాయం కలిగి ఉండడం, క్రిమినల్ మిస్ కండక్ట్ తదితర కేసులు ఉన్నాయని పేర్కొన్నారు. ట్రాప్ కేసుల్లో రూ.5.75 లక్షలు, లెక్కకు మించిన ఆదాయం కేసులో రూ.11.5కోట్ల విలువైన ఆస్తులు వెలుగులోకి వచ్చాయన్నారు. అలాగే ఆర్టీఏ, చెక్ పోస్టులు, సబ్ రిజిస్ట్రార్ తదితర కార్యాలయాల్లో ప్రత్యేక తనిఖీలు చేపట్టినట్లు– తెలిపారు. ఆ సమయంలో లెక్కల్లోకి రాని రూ.1.49 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. అయితే ఈ ఏడాది జనవరి నుంచి జులై మాసం వరకు 148 కేసులు నమోదు చేసినట్లు– తెలిపింది. ఈ కేసులో ప్రమేయం ఉన్న మొత్తం 145 ప్రభుత్వ ఉద్యోగులు ఔట్ సోర్సింగ్ సిబ్బందిని అరెస్ట్ చేశామన్నారు. అలాగే మొత్తం రూ.30.32 లక్షలు ట్రాప్ కేసుల్లో స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. లెక్కకు మించిన ఆదాయం కేసుల్లో ఆస్తుల విలువ రూ.39కోట్లకు పైగా ఉందన్నారు. మరోవైపు నీటి పారుదల శాఖలో పలువురు ఇంజనీర్లు.. ఇంజనీర్ ఇన్ చీఫ్ మరళీధర్ రావు, నూనె శ్రీధర్‌తోపాటు– మరో ఇంజనీర్ హరిరామ్‌ను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ ముగ్గురు అధికారుల వద్దే దాదాపు రూ.1000 కోట్లకు పైగా అవినీతి నగదు ఉన్నట్లు– ఈ సందర్భంగా ఏసీబీ అధికారులు నిర్ధారించారు.

# యాదాద్రి థర్మల్ కేంద్రం జాతికి అంకితం

**- మొదటి యూనిట్ గ్రిడ్‌కు అనుసంధానం**

**- 800 మెగవాట్ల సామర్థ్యం కలిగిన యూనిట్ ప్రారంభం**





**నల్లగొండ,ఆగస్ట్1( వెలుతురు):**
నల్గొండ జిల్లా దామరచర్లలోని యాదాద్రి థర్మల్ విద్యుత్కేంద్రం లోని 800 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి సామర్థం కలిగిన మొదటి యూనిట్ అందుబాటులోకి వచ్చింది. దీనిని జాతికి అ÷–కితం చేశారు. మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ శుక్రవారం నాడిక్కడ జరిగినకార్యక్రమంలో జాతికి అంకితం చేశారు. కార్యక్రమంలో మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి కూడా పాల్గొన్నారు. అంతకుముందు యాదాద్రి థర్మల్ విద్యుత్కేంద్రం లో ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్‌కు మంత్రులు శంకుస్థాపన చేశారు. 55 ఎకరాల్లో రూ.970 కోట్లతో టౌన్‌షిప్‌ను నిర్మించనున్నారు. వనమహోత్సవంలో భాగంగా మంత్రులు ఇక్కడ మొక్కలు నాటారు. అనంతరం భూనిర్వాసితులతో మాట్లాడారు. ఆగస్టు 15 లోపు వారికి ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం 2015లో 800 మెగావాట్ల సామర్థం గల 5 కేంద్రాల నిర్మాణం చేపట్టింది. 2017లో పనులు ప్రారంభించారు. సుమారు రూ.30వేల కోట్ల అంచనా వ్యయం కాగా మరో రూ.5వేల కోట్లు అదనంగా ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

రెండో యూనిట్‌ను గతేడాది డిసెంబరు 7న సీఎం ప్రారంభించారు. ఇప్పుడు ఒకటో యూనిట్‌ను జాతికి అంకితం చేసి పవర్‌గ్రిడ్‌కు అనుసంధానం చేశారు. 3, 4వ యూనిట్ నిర్మాణ పనులు దాదాపు పూర్తి కావొచ్చాయి. ఈ ఏడాది చివరి నాటికి అందుబాటులోకి రానున్నాయి. 5వ యూనిట్ 2026 మార్చిలోగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టారు. ప్లాంటుకు మూడు కిలోమీటర్ల సమీపంలో దుబ్బతండా వద్ద ఉద్యోగుల నివాస సముదాయాల కోసం సుమారు 60 ఎకరాల్లో మెగా టౌన్‌షిప్ నిర్మించనున్నారు.

# గుంటూరు జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

**- కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్**

**గుంటూరు,ఆగస్ట్1( వెలుతురు):**
గుంటూరు జిల్లా అభివృద్ధిపై కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రత్యక దృష్టి సారించారు. శుక్రవారం పొన్నూరు మండలం మామిళ్ళపల్లిలో రూ.40 లక్షల నిధులతో నూతనంగా నిర్మించనున్న బీసీ కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెమ్మసాని మీడియాతో మాట్లాడారు. రాఘవేందప్రసాద్, కల్యాణి దంపతులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం రూ.4 కోట్లు– విరాళం ఇవ్వడం అభినందనీయమని ప్రశంసించారు. దాతల విరాళంలోని రూ.40 లక్షలతో బీసీల కమ్యూనిటీ–భవన నిర్మానానికి శంకుస్థాపన చేశామని తెలిపారు. బీసీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఈ భవన నిర్మాణ శంకుస్థాపన చేపట్టిందని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. అంతకు ముందు.. గుంటూరు నగరాభివృద్ధిపై నగర కార్పొరేషన్‌లో ఇవా(శుక్రవారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు మేయర్ కోవెలమూడి రవీంద్ర, ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా



కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు. గుంటూరు నగరంలోని సమస్యలపై ప్రతి మూడు నాలుగు వారాలకు సమీక్ష నిర్వహిస్తు న్నామని తెలిపారు. శంకర్ విలాస్ బ్రిడ్జి పనులు జరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. శంకర్ విలాస్ బ్రిడ్జి పనుల్లో నష్టపోయిన 74 మందికి నష్టపరిహారం అందించామని గుర్తుచేశారు. ఎనిమిది నెలల్లో నంది వెలుగు బ్రిడ్జి పూర్తి చేస్తామని సంబంధిత పనుల కాంట్రాక్టర్ చెప్పారని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు. సెప్టెంబర్‌లో ఇన్నర్ రింగ్ రోడ్డు థర్డ్ ఫేజ్ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. పీవీకే నాయుడు మార్కెట్ స్థానంలో రూపొందించిన డిజైన్ నచ్చలేదని చెప్పారు. ఆ డిజైన్ మార్చాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. గుంటూరు నగరంలో శానిటేషన్ బాగా ఇంప్రూవ్ అయిందని తెలిపారు. నగర సుందరీకరణపై ప్రత్యేక దృష్టి పెట్టామని ఉద్ఘాటించారు. మూడు వంతెనల వద్ద నీరు నిల్వకుండా చేయాలంటే 200 ఆక్రమణలను తొలగించాల్సి ఉంటు–ందని చెప్పారు. దీర్ఘకాలిక ప్రక్రియలో భాగంగా ఆక్రమణలను తొలగిస్తామని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఏపీ అభివృద్ధికి విరాళం ప్రకటించిన దాతల సహకారం అభినందనీయమని తెలుగుదేశం ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పేర్కొన్నారు. బీసీల ఆత్మగౌరవం నిలబెట్టడానికే తమ ప్రభుత్వం పనిచేస్తోందని ఉద్ఘాటించారు. ఈ ప్రాంతంలో ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్యను కేంద్ర మంత్రి పెమ్మసాని ద్వారా పరిష్కరించడం అభినందనీయమని ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ప్రశంసించారు.

## జగన్‌ను ఆపటం మీ తరం కాదు

**- హోంమంత్రి శాంతిభద్రతలు చూసుకోవాలి**

**- విమర్శలుచేస్తూ కూర్చుంటే ఎలా**

**- మాజీమంత్రి, వైకాపా నేత అంబటి విమర్శలు**

**అమరావతి,ఆగస్ట్1( వెలుతురు):**
ఇచ్చిన హామీల పక్రియ సంగతి మర్చిపోయి జగన్ కట్టడి కోసం పనిచేస్తున్నారని, 164 సీట్లు తెచ్చుకుని మంచి పాలన చేయాల్సిన మీరు జగన్ నామ జపం చేస్తున్నారని వైసీపీనేత, మాజీమంత్రి అంబటి రాంబాబు విమర్శించారు.. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. .. చిట్టి నాయుడు దెబ్బకు చంద్రబాబు బుర్ర కూడా పోయిందన్నారు.. జగన్ ను ఆపటం మీ తరం కాదు.. జగన్ వస్తే విపరీతంగా జనం వస్తున్నారని మీరే ప్రచారం చేస్తున్నారు.. లా అండ్ ఆర్డర్ చూసుకోవాల్సిన హోం మంత్రి ఆ పని చేయటం లేదు.. హోం మంత్రి జగన్ విషయాలు మాట్లాడటం, తిట్టే కార్యక్రమాలు మాత్రమే చేస్తుందని రాంబాబు ఫైర్ అయ్యారు.. తల్లి, చెల్లి వాటాల గురించి చెప్తుంది.. మీ కుటుంబం గురించి మాకు తెలియదా అని రాంబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. మీరు ఇష్టానుసారం పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారు.. రాజధాని, పోలవరం నిర్మాణం సంగతి మర్చి పోయారని



మండిపడ్డారు.. తమ మంత్రి వర్గంలో ఉన్నవాళ్ళు జైళ్లకు పంపుతున్నారు.. అయితే ఏమవుతుంది.. రేపు మావాళ్ళు అధికారంలోకి వచ్చాక మా వాళ్ళు ఇదే చేయమంటారు కదా..? అన్నారు.. కొంతమంది ఐపీఎస్ అధికారులపై టీ–డీపీ అధికారంలోకి అక్రమ కేసులు పెట్టిందని.. మీరేమీ అతీతులు కాదన్నారు. రాజకీయంగా మమ్మల్ని అణగదొక్కాలని చూస్తే ఊరుకునేది లేదని.. నిబంధనల ప్రకారం పనిచేయాలని సూచించారు.. లోకేష్ ఇప్పుడు హై క్యాష్.. అధికారం మూన్నాళ్ళ ముచ్చట అని తెలుసుకోవాలన్నారు.. ప్రసన్న కుమార్ రెడ్డి ఒక మహిళను ఇష్టానుసారం మాట్లాడారని మీ అభియోగం.. ఆయన మీద కేసులు పెట్టారు కదా.. ఎందుకు దాడి చేశారు.. మా నాయకుడ్ని మేం పరమర్శకు తప్పేంటి. వాళ్ళు నేరారోపణ చేయబడిన వ్యక్తులు తప్ప నేరస్తులు కాదు.. ఆ లెక్కకు వస్తే చంద్రబాబు కూడా జైల్లో ఉన్నారు.. చిట్టినాయుడు పిట్ట కథలు గతంలో పర్యటనల సందర్భంగా చాలా విన్నాం.. ఈశ్వర్ కు వీళ్లకు జరిగిన లావాదేవీలపై సెటిల్మెంట్ కోసం సింగపూర్ వెళ్ళారు.. డౌట్ ఉంటే కనుక్కోవాలి.. డిస్టిల్లరి కంపెనీ లు ఏమి కొనుక్కుంటే ఎవరికి సంబంధం.. కట్టు–కదలతో వైసీపీ వాళ్లను వేధిస్తున్నారు.. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి జైలులో ఉన్న సమయంలో ప్రజాధారణకు ఇప్పుడు ఉన్న ప్రజాదరణకు చాలా తేడా ఉంది.. జగన్ పర్యటనల సమయంలో జనం వచ్చిన విజువల్స్ చూపించాల్సిన అవసరం లేదు.. విజువల్స్ మార్ఫింగ్ చేయాల్సిన దుస్తితి మాకు లేదు.. జనం రాకపోతే అసలు లాఠీఛార్జ్ ఎందుకు చేశారు.. హోం మంత్రి గారు సమాధానం చెప్పాలి.. వాళ్ళు ఎంత కట్టడి చేస్తే అంత జనం వస్తున్నారు.. చంద్రబాబు మా తోకలు కట్ చేయటం కాదు.. మా తోకలు జనం కట్ చేశారు.. మీ తోకలు కట్ చేయకుండా చూసుకోండి.. మీరు ఎన్ని ప్రయత్నాలు చేసినా జగన్ మీద ఎన్ని మాటలు చెప్పినా నమ్మరు.. గతంలో వైఎస్ మీద ఇప్పుడు జగన్ మీద వ్యక్తిత్వ హననం చేయాలని చూస్తున్నారు.. టీ–డీపీ హయాంలో మామీద పెట్టిన కేసులు ఒక్కటి నిలబడ్డా నన్ను అడగండి.. ఒక్క కేసు కూడా నిలబడదు.. అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు.


https://epaper.velthuru.com

వెలుతురు

cinema


# కింగ్డమ్ పార్ట్ -2 పై అప్పుడే ప్రకటన

విజయ్ దేవరకొండ అభిమానులు కోరుకున్నట్టుగానే 'కింగ్డమ్' పార్టీ 2 ఉంటుందని తేలిపోయింది. నాగవంశీయే ఈ విషయం చెప్పారు. కింగ్డమ్‌తో తో ఆయన విజయాన్ని అందుకోవడం ఆనందంగా ఉందని నిర్మాత సూర్యదేవర నాగవంశీ అన్నారు. విజయ్ ప్రస్తుతం చేస్తున్న సినిమాలు పూర్తవ్వగానే 'కింగ్డమ్ 2' మొదలవుతుందని, అందులో మరో అగ్ర హీరో కూడా ఉంటారని చెప్పారు. ఆయన ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంస్థతో కలిసి సితార ఎంటర్–టైన్‌మెంట్స్ పతాకంపై నిర్మించిన చిత్రమే 'కింగ్డమ్'. విజయ్ దేవరకొండ, భాగ్యశ్రీ బోర్సే జంటగా నటించారు. గౌతమ్ తిన్ననూరి దర్శకుడు. ఈ చిత్రం గురువారం ప్రేక్షకుల ముందుకొచ్చింది. చిత్రానికి లభిస్తున్న స్పందనపై ఆనందం వ్యక్తం చేసారు. మేం ఊహించినట్టుగానే సినిమాకి మంచి స్పందన లభిస్తోంది. సాంకేతికంగా గొప్పగా ఉందనే ప్రశంసలు లభిస్తున్నాయి. ఒక తెలుగు సినిమాని హాలీవుడ్ స్థాయి సాంకేతికతతో తీశాం. థియేటర్‌కి వచ్చిన ప్రేక్షకులంతా తప్పకుండా సినిమాని ఆస్వాదిస్తారు. త్వరలోనే ఆంధ్రలో విజయోత్సవాన్ని నిర్వహిస్తాం' అన్నారు. 'కింగ్డమ్ 2'లో హీరోయిన్ పాత్రకి ప్రాధాన్యం ఉంటుందని, ఈ సినిమాలో పాట పెట్టేందుకు అవకాశం లభించలేదని ఆయన చెప్పారు. సినిమాలో కీలక పాత్ర పోషించిన నటుడు సత్యదేవ్ మాట్లాడుతూ విజయ్ గెలిస్తే నేను గెలిచినట్టే. ఏదైనా సాధించాలనే తపనతో సొంతంగా వచ్చే ఎంతోమందికి విజయ్ స్ఫూర్తి. ఇందులోని అన్నదమ్ముల బంధం గురించి, నటుల అభినయం గురించి అంతా మాట్లాడుతున్నారు. ఈ సినిమా ఇచ్చిన ఉత్సాహంతో మరిన్ని మంచి సినిమాల్ని అందించడానికి ప్రయత్నిస్తాం అన్నారు.




## ఆసక్తికరంగా వచ్చివన వాడు గౌతమ్ టీజర్

యంగ్ హీరో అశ్విన్ బాబు చేస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'వచ్చినవాడు గౌతమ్' టీజర్ సినిమా మీద ఆసక్తి ఏర్పరిచింది. ఈ సినిమాకి మామిడాల ఎం.ఆర్ కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. అరుణశ్రీ ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రొడక్షన్ నెంబర్ 3గా రూపొందుతున్న ఈ సినిమాని నిర్మాత టి.గణపతి రెడ్డి గ్రాండ్ గా నిర్మిస్తున్నారు. ప్రవల్లిక యోగి కో – ప్రొడ్యూసర్. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రెమండస్ రెస్పాన్స్ తో సినిమాపై అంచనాలు పెంచింది. ఆగస్ట్ 1 హీరో అశ్విన్ బాబు బర్త్ డే సందర్భంగా ఆయనకి విషెష్ అందిస్తూ మేకర్స్ ఒక పవర్ ఫుల్ పోస్టర్ రిలీజ్ చేశారు. అశ్విన్ బాబు ఇం–టె–న్స్ లుక్ లో కనిపించిన ఈ పోస్టర్ అదిరిపోయింది. ఇటీవలే భారీ బడ్జెట్ తో హైవోల్టేజ్ –ల్గ÷కె–మాక్స్ యాక్షన్ సీక్వెన్స్ షూట్ పూర్తి చేశారు. హై




టెక్నాలజీని వాడి ఈ యాక్షన్ సీక్వెన్స్ షూట్ చేశారు. రియా సుమన్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రంలో అయేషా ఖాన్, మురళీ శర్మ, సచిన్ ఖేడేకర్, అజయ్,÷ఎ గణేష్, కీలక పాత్రలు పోహిస్తున్నారు. ఈ చిత్రానికి ఎం.ఎన్. బాల్ రెడ్డి సినిమాటోగ్రఫీ, గౌర హరి మ్యూజిక్ అందిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే మేకర్స్ రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేయనున్నారు.

## రామాయణ మ్యూజిక్‌లో కొత్త ఒరవడి

### రుద్రవీణను ఉపయోగిస్తున్న ఏఆర్ రహమాన్



బాలీవుడ్ నుంచి వస్తున్న ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్‌లలో 'రామాయణ'దాదాపు రూ.4000 కోట్ల బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌లో సాయిపల్లవి, బాలీవుడ్ నటు–డు రణ్‌బీర్ కపూర్, కన్నడ స్టార్ నటుడు యష్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమాకు దంగల్ సినిమా దర్శకుడు నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తుండగా.. నమిత్ మల్హోత్రా నిర్మిస్తున్నాడు. రణ్‌బీర్ కపూర్ రాముడి పాత్రలో నటిస్తుండగా.. సాయి పల్లవి సీత పాత్రను పోషిస్తుంది. కన్నడ స్టార్ నటు–డు యష్ రావణుడి పాత్రలో నటించబోతున్నాడు. ఇక హనుమంతుడి పాత్రలో సన్నీ డియోల్, –కై–కేయి పాత్రలో లారా దత్తా నటిస్తుండగా.. లక్ష్మణుడి పాత్రలో రవి దూబే నటించబోతున్నాడు. రెండు పార్టులుగా ఈ సినిమా రాబోతుంది. అయితే ఈ సినిమాకు ఆస్కార్ దిగ్గజాలు, ప్రముఖ సంగీత దర్శకులు ఆ.. రెహమాన్, హన్స్ జిమ్మర్ కలిసి సంగీతం అందిస్తున్నారు. ఇదిలావుంటే తాజాగా ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి ఆసక్తికర విషయం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది.రామాయణం సినిమాలో బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కోసం భారతీయ వాయిద్యాలలో పురాతనమైన రుద్ర వీణను రెహమాన్ ఉపయోగించబోతున్నట్లు– సమాచారం. దీనికి సంబంధించి ఇప్పటికే మ్యూజిక్ పనులు కూడా మొదలు పెట్టినట్లు– తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన వెలుబడలేదు.

# రామయణ కోసం కిశోర్‌ను వదిలేసిన రణ్‌బీర్

రణ్‌బీర్ కపూర్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతోన్న చిత్రం 'రామాయణ'. ఈ సినిమా కోసం కిశోర్ కుమార్ బయోపిక్‌ను రణ్‌బీర్ వదులుకున్నారని బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ బసు తెలిపారు. మంచి నిర్ణయమే తీసుకున్నారని ప్రశంసించారు. దివంగత గాయకుడు, నటు–డు కిశోర్ కుమార్ బయోపిక్ గురించి కూడా అనురాగ్ బసు మాట్లాడారు.నేను రణ్‌బీర్‌తో మరో సినిమా చేయాలని ఎన్నో రోజుల నుంచి ఎదురుచూస్తున్నాను. కానీ, మా ప్రయత్నాలు ఫలించడం లేదు. రణ్‌బీర్ తన జీవితంలో ఏ విషయంలోనైనా నిజాయతీగా నిర్ణయాలు తీసుకుంటాడు. రామాయణఆఫర్ వచ్చినప్పుడే కిశోర్ కుమార్ బయోపిక్‌లోనూ అవకాశం వచ్చింది. ఈ రెండింటిలో ఏదోఒకటి ఎంపిక చేసుకోవడం చాలా కష్టం. రెండూ గొప్ప చిత్రాలే. ఫైనల్‌గా రణ్‌బీర్ రామాయణను ఎంపిక చేసుకున్నాడు. ఈ సినిమా కోసం ఆ బయోపిక్‌ను వదులుకున్నారని తెలిపారు. అనురాగ్ బసు కాంబినేషన్‌లో రణ్‌బీర్ హీరోగా 'బర్ఫీ', 'జగ్గా జాసూస్' రెండు సినిమాలు తెరకెక్కిన విషయం తెలిసిందే. ఇక కిశోర్‌కుమార్ బయోపిక్‌లో ఆమిర్ ఖాన్ నటించనున్నట్లు– వస్తోన్న వార్తలపై అనురాగ్ బసు స్పందించారు. దాని గురించి ఇప్పుడే చెప్పలేనన్నారు. అన్నీ ఓకే అయ్యాక అగ్రిమెంట్ మీద సంతకం చేసిన తర్వాతనే అధికారికంగా వెల్లడిస్తానన్నారు. ఇక రణ్‌బీర్ ప్రధాన పాత్రలో నితేశ్ తివారీ దర్శకత్వంలో రెండు భాగాలుగా 'రామాయణ' రానుంది. వచ్చే ఏడాది దీపావళికి మొదటి పార్ట్ ప్రేక్షకుల ముందుకు రానుండగా.. 2027లో రెండో భాగం విడుదల కానుంది.







## చకచకా పెద్ది మూవీ షూటింగ్

కీలకమైన సన్నివేశాల చిత్రీకరణతో 'పెద్ది' సినిమా చకచకా ముందుకు సాగుతోంది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ రామోజీ ఫిల్మ్‌సిటీలో జరుగుతోంది. అందులో భాగంగా రామ్‌చరణ్‌తోపాటు–, ఇతర తారాగణంపై ఓ వేడుక నేపథ్యంలో సాగే సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా కోసం ప్రత్యేకంగా సెట్‌ని తీర్చిదిద్దారు. ఉత్తరాంధ్ర నేపథ్యంలో సాగే పీరియాడిక్ చిత్రమిది. బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. రామ్‌చరణ్ సరసన జాన్వీకపూర్ నటిస్తున్నారు. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పిస్తున్నాయి. ఈ చిత్రం కోసం శారీరకంగా ప్రత్యేకంగా సన్నద్ధమయ్యారు రామ్‌చరణ్. వచ్చే ఏడాది మార్చి 27న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రంలో కన్నడ నటు–డు శివరాజ్ కుమార్‌తోపాటు–, జగపతిబాబు, దివ్యేందు శర్మ తదితరులు నటిస్తున్నారు.

## మహావతార్ నరసింహకు జనం నీరాజనం



## గౌహతిలో శ్రీవారి ఆలయ నిర్మాణం

**- సీఎం శర్మతో టిటిడి ఛైర్మన్ భేటీ**



**తిరుమల, ఆగస్ట్1( వెలుతురు):**

అస్సాం రాజధాని గౌహతిలో శ్రీవారి ఆలయం నిర్మించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానంచర్యలు చేపట్టింది. ఈ మేరకు అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మతో తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు శుక్రవారం భేటీ- అయ్యారు. గువాహటిలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి సంబంధించి పలు కీలక అంశాలపై సీఎంతో తితిదే ఛైర్మన్ చర్చించారు. ఆలయ నిర్మాణానికి ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించాలని ముఖ్యమంత్రిని ఆయన కోరారు. దీనికి స్పందించిన సీఎం హిమంత.. ఐదు ఎకరాల స్థలంతోపాటు- ప్రభుత్వం నుంచి అన్నిరకాల సహాయ సహకారాలు అందిస్తామని వెల్లడించారు. తమ రాష్ట్ర రాజధానిలో తిరుమల శ్రీవారి అద్భుతమైన ఆలయం నిర్మించాలని తితిదే నిర్ణయం తీసుకోవడం ఎంతో గొప్పగా భావిస్తున్నట్లు సీఎం అన్నారు. తితిదే ఆధ్వర్యంలో నిర్మించబోయే శ్రీవారి ఆలయం ద్వారా హిందూధర్మ పరిరక్షణ, సంప్రదాయాలు, హిందుత్వ భావజాలాన్ని విస్తృతంగా ప్రచారం చేసేందుకు దోహదపడుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

## పరామర్శల పేరుతో ఉద్రిక్తతలు పెంచుతున్న జగన్: జివి



**గుంటూరు, ఆగస్ట్1( వెలుతురు):**

పరామర్శ పేరుతో యాత్రలు, ర్యాలీలు చేపట్టి జగన్ ఉద్రిక్తతలను పెంచుతున్నారని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బందిపోటు దొంగల కంటే జగన్ ప్రమాదకరమైన వ్యక్తి అని జీవీ ఆంజనేయులు విమర్శించారు. రూ.3,700 కోట్ల అక్రమార్జన కోసం జే బ్రాండ్లు తాగించి ప్రజల ప్రాణాలు బలిగొన్నారన్నారు. పల్నాడు జిల్లా వినుకొండలో వితంతు పింఛన్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడారు. అబద్ధాలు, అసత్య ప్రచారాలకు జగన్ బ్రాండ్ అంబాసిడర్. కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై వైకాపా మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండించకుండా జైలుకెళ్లి మొసలి కన్నీళ్లా?మహిళలను కించపరిచేవాళ్లు, దూషించేవాళ్లను ప్రోత్సహించడమే జగన్ పని. ఆయన అవినీతి ఆకలి, అరాచకాల కారణంగానే ఎంపీ మిథున్‌రెడ్డి జైలు పాలయ్యారు.

## ఏఐతో రీ నోట్ బుక్

**హైదరాబాద్, ఆగస్ట్1( వెలుతురు):**

రీనోట్ ఏఐ నోట్ బుక్ డిజిటల్ రాతల్లో కొత్త విప్లవం తీసుకొచ్చింది. పుస్తకాలు డైరీలు పక్కన పెట్టి కొత్త టెక్నాలజీతో రాతలు మార్చేలా హైదరాబాద్‌కు చెందిన క్వాడ్రిక్ ఐటీ సంస్థ రూపొందించిన ఈ సరికొత్త రీనోట్ ఏఐ నోట్ బుక్ చూపురులను హౌరా అనిపిస్తుంది. ఈ రీనోట్ ఏఐ నోట్ బుక్ అనేది ఒక స్మార్ట్, రీయూజ్ పరికరం. ఇది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఫిజికల్ రాతలను డిజిటల్ టెక్నాలజీతో కలిపి అద్భుతమైన అనుభవాన్ని అందిస్తుంది. ఇది ప్రపంచంలోనే మొట్టమొదటి AI-ఆధారిత రీయూజబుల్ నోట్ బుక్‌గా గుర్తించబడింది.ప్రస్తుతం ఢిల్లీ ఎక్స్ ఫోలో ఈ ఏఐనోట్ బుక్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. 25 పేజీలు ఉండే ఈ పుస్తకాన్ని హైదరాబాద్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ సుమన్ బాలబొమ్మ సృష్టించారు. టెక్నాలజీని ఉపయోగించి చేతిరాతను డిజిటల్ టెక్స్ట్‌గా మార్చే వినూత్న ఆలోచన ఆచరణలో పెట్టి అందర్ని ఆశ్చర్య పరిచారుడు సుమన్. తాను రూపొందించిన పరికరం అందరికీ అందుబాటులో ఉండాలనే ఆలోచనతో దీని ధరను కూడా కేవలం రూ.999కే ఆయన అందుబాటులో ఉంచారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు, ప్రొఫెషనల్స్, క్రియేటివ్ వ్యక్తులకు ఒక ఇదొక సంపూర్ణ సొల్యూషన్‌గా మారనుంది.ఈ సందర్భంగా సుమన్ బాబొమ్మ మాట్లాడుతూ.. ప్రస్తుతం టాప్ సిటీలు, ఇన్నోవేషన్‌ను ఇష్టపడే సంస్థలను టార్గెట్ చేసినా, త్వరలో చిన్న టౌన్లు, ప్రభుత్వ పాఠశాలలు, పల్లెటూళ్లకు కూడా దీన్ని తీసుకెళ్లాలన్నది తమ లక్ష్యమని తెలిపారు. ఇందుకోసం లోకల్ భాషల్లో ట్రైనింగ్ ఇస్తూ, అందరికీ ఈ టెక్నాలజీని పరిచయం చేస్తామన్నారు.రీ నోట్ కి దుబాయ్, జపాన్ వంటి దేశాల్లో జరిగిన టెక్ ఈవెంట్లలో సూపర్ రెస్పాన్స్ వచ్చిందని ఆయన తెలిపారు. జపాన్ ప్రభుత్వం సబ్సిడీ కూడా ఆఫర్ చేసినట్టు పేర్కొన్నారు. మన దేశంలో గూగుల్, కేంద్ర %ఖ% శాఖ కలిసి గుర్తించిన టాప్ 100 యాప్స్‌లో ఇదీ ఒకటి అని ఆయన తెలిపారు. ఇండియన్ టెక్నాలజీ ప్రపంచాన్ని ఎలా నడిపించగలదో చెప్పడానికి ఇదే నిదర్శనమని సుమన్ చెప్పుకొచ్చారు.

## స్పీకర్ కోర్టులోకి అనర్హత అంశం





**హైదరాబాద్, ఆగస్ట్1( వెలుతురు):**

భారత రాష్ట్ర సమితి నుంచి కాంగ్రెస్ లోకి వెళ్ళిన ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టు గురువారం వెల్లడించిన తీర్పు పెద్ద ఆశ్చర్యం అనిపించలేదు. ఎమ్మెల్యేలపై అనర్హత వేటు విధించాలని భారత రాష్ట్ర సమితి తెగ ఉత్సాహపడుతున్నప్పటికీ.. వారి ఉత్సాహానికి తగ్గట్టుగా సుప్రీంకోర్టు వేగంగా నడుచుకోలేకపోయింది. తన పరిధిలో తీర్పు మాత్రమే ఇచ్చింది. అంతిమంగా ఈ విషయంలో తాము ఏమీ చేయలేమని.. స్పీకర్ తుది నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేసింది. అంటే అంతిమంగా బంతిని స్పీకర్ కోర్టులో వేసింది.ఆ ఆరుగురు ఎమ్మెల్యేలపై స్పీకర్ సుప్రీంకోర్టు చెప్పినట్టుగా నిర్ణయం తీసుకుంటారా.. అది అసలు సాధ్యపడదు. గతంలో భారత రాష్ట్ర సమితి అధికారంలో ఉన్నప్పుడు స్పీకర్ గా శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. రెండు పర్యాయాలు అధికారంలో ఉన్నప్పుడు భారత రాష్ట్ర సమితి టిడిపిని, కాంగ్రెస్ పార్టీని ఉతికి ఆరేసింది. అసలు శాసనసభలో ప్రతిపక్షం అనేది లేకుండా చేసింది. నిండు శాసనసభలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్.. "వాళ్లంతట వాళ్ళు మా పార్టీలోకి వస్తే మేము ఏం చేయగలం.. వాళ్ల పార్టీ ఎమ్మెల్యేలను వారే కాపాడుకోవాలి" అని కేసీఆర్ వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు అదే గులాబీ దళపతి ఆధ్వర్యంలో పార్టీ అనర్హత వేటు విధించాలని కోరుతోంది. దీనినే దెయ్యాల వేదాలు వల్లించడం అంటారేమో. రెండు పర్యాయాలు భారత రాష్ట్ర సమితి పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడమే కాదు.. అంతకుముందు కాంగ్రెస్ వల్ల బాధిత పక్షం లాగా మారిపోయింది. దుగ్యాల శ్రీనివాసరావు వంటి ఎమ్మెల్యేలు వైయస్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నాటి తెలంగాణ రాష్ట్ర సమితి నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిపోయారు.. అప్పట్లో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై భారత రాష్ట్ర సమితి ఈ స్థాయిలో గనుక ఆందోళన సాగిస్తే.. పరిస్థితి మరో విధంగా ఉండేదేమో.ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది కాబట్టి.. మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని చెప్పింది కాబట్టి.. భారత రాష్ట్ర సమితి కోరుకున్నట్టుగా తెలంగాణ ప్రభుత్వ స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని ఆశించడానికి లేదు. ఎందుకంటే చట్టంలో లొసుగులు చాలానే ఉన్నాయి. పైగా స్పీకర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తి. అలాంటప్పుడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా..ఆ ఆరుగురు ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా నిర్ణయం తీసుకునే అవకాశం లేదు. ఇప్పటికిప్పుడు ఉప ఎన్నికలు వస్తాయని.. అందులో గెలుస్తామని భారత రాష్ట్ర సమితి ఆశపడుతోంది గాని.. అలాంటి సన్నివేశం ఇప్పుడే కాదు ఇక ముందు కూడా జరగదు. ఎందుకంటే గత భారత రాష్ట్ర సమితి ఇతర పార్టీలో చెందిన ఎమ్మెల్యేలను ఏ విధంగా అయితే తమ పార్టీలో చేర్చుకుందో.. అదేవిధంగా తాము కూడా ఆ పార్టీ చెందిన ఎమ్మెల్యేలను చేర్చుకున్నామని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. ఏతా వాతా భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియాలో, తన అనుకూల మీడియాలో గొప్పగా చెప్పుకోవచ్చు.. కానీ అలాంటి అవకాశాన్ని రేవంత్ రెడ్డి ఇవ్వడు. ఇచ్చే అవకాశం కూడా లేదు. కొద్ది రోజులపాటు దీని గురించి గులాబీ నేతలు గాయిగత్తర చేస్తారు. ఇప్పుడెలాగూ స్థానిక ఎన్నికలు లేవు కాబట్టి.. భారత రాష్ట్ర సమితికి కాస్త టైంపాస్.. అంతే అంతకుమించి ఏమీ లేదు..

**వారికి నో ఎంట్రీ**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. వారికి ఇక పార్టీలోకి అనుమతించే ప్రసక్తి లేదని చెబుతున్నారు. పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలను ఇక మళ్లీ తిరిగి వచ్చినా తీసుకోకూడదని నిర్ణయం తీసుకున్నారు. సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ నుంచి పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత పిటీషన్ పై తీర్పు వెలువడి మూడు నెలల్లో తేల్చులాని స్పీకర్ ను ఆదేశించడంతో ఉప ఎన్నికలు వస్తాయని నమ్ముతున్నారు. ఉప ఎన్నికలు వచ్చినా, 2028లో జరిగే ఎన్నికల్లోనైనా ఈ పది మంది ఎమ్మెల్యేలను తిరిగి పార్టీలోకి తీసుకునే అవకాశం లేదని చెబుతున్నారు. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గుర్తు మీద గెలిచిన ఎమ్మెల్యేలు పది మంది కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. మొత్తం పది మంది చేరడంతో వారిపై బీఆర్ఎస్ నేతలు హైకోర్టుతో పాటు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో స్పీకర్ మూడు నెల్లలో నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. పార్టీ మారిన ఎమ్మెల్యేలు... స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే ఎం సంజయ్ కుమార్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీలు పార్టీ మారిన వారిలో ఉన్నారు. అయితే వీరిలో ఏ ఒక్కరికీ టిక్కెట్ ఇచ్చే అవకాశం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పదే పదే చెబుతున్నారుఅయితే పది మంది ఎమ్మెల్యేలల్లో కొందరు తిరిగి బీఆర్ఎస్ లోకి రావడానికి సిద్ధమవుతున్నారని తెలిసింది. ఈమేరకు మధ్యవర్తుల ద్వారా సంకేతాలు పంపించారట. బీఆర్ఎస్ లోనే తమకు గెలుపు కానీ, రాజకీయ భవిష్యత్ ఉంటుందని భావించిన పార్టీ నేతలు తిరిగి కారు పార్టీలో చేరేందుకు సిద్ధమవుతున్నారు. అయితే కేసీఆర్ అంగీకరించినా కేటీఆర్ మాత్రం వారి తిరిగి చేరికకు అంగీకరించడం లేదు. మరొకవైపు మొహమాటంగా లేకుండా కేటీఆర్ మొహం మీదనే చెప్పేయడానికి సిద్ధమవుతున్నారని తెలిసింది. అధికారం కోల్పోయిన తర్వాత పార్టీని వదిలి పెట్టి వెళ్లిపోయిన వారిని తిరిగి తీసుకునేది లేదని, ఆ నియోజకవర్గాల్లో కొత్త వారికి అవకాశం కల్పించాలని నిర్ణయించారు

## కేసీఆర్ డైరక్షన్ లో కవిత...?



**మెదక్, ఆగస్ట్1( వెలుతురు):**

కేసీఆర్ తో కేటీఆర్, హరీష్ రావు భేటీలో ఏం జరిగింది. ఏ విషయాలపై ప్రధానంగా చర్చ జరిగింది అనే విషయంలో ఆసక్తికరమైన వార్తలు మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.మిగతా విషయాలపై ఏం చర్చ జరిగినా, ప్రధానంగా జాగృతి అధ్యక్షురాలు, తన చెల్లెలు కవితపై చర్యలు తీసుకోవాలని కేసీఆర్ కు కేటీఆర్ అడిగారని, ఆ విషయంపై కేసీఆర్ ససేమిరా అనడంతో తండ్రి, కొడుకు మధ్య అభిప్రాయ బేధం నెలకొందని మీడియా కథనాలు రావడంతో తెరవెనుక ఏం జరుతుందని ఆసక్తికరమైన చర్చ ఊపందుకుంది. అది ఏ పరిస్తితులకు దారి తీస్తుందో అని పార్టీలో గందరగోళం ఆవరించింది.బీసీ రిజర్వేషన్ల విషయంలో పార్టీ స్టాండ్, స్థానిక సంస్థల ఎన్నికలకు ఏవిధంగా సంసిద్ధం కావాలి అనే విషయాలు చర్చించినట్లు తెలుస్తోంది. అయితే బీసీలకు 42 రిజర్వేషన్ సాధించే దిశగాకవిత 72 గంటల పాటు దీక్ష చేస్తానని ప్రకటించడంపై కూడా చర్చిస్తూ, పార్టీ నిర్ణయాల కన్నా ముందే కవిత దూకుడు ప్రదర్శించడంపై కేటీఆర్ కొంత అసహనం వ్యక్తం చేసినట్లు తెలిసింది.తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత బీఆర్ఎస్ పార్టీ నాయకత్వానికి కొరకరాని కొయ్యగా మారిందని, ఆమె దూకుడుకు కళ్ళెం వేయకుంటే పార్టీలో గందరగోళం చోటు చేసుకుంటుందని, ఆమెపై చర్యలు తీసుకోవాలని కేటీఆర్, కేసీఆర్ కు సూచించగా, ఆ విషయం తనకు వదిలివేయండి. మిగతా విషయాలు చూసుకోవాలని కేసీఆర్ చెప్పినట్లు మీడియా కథనాలు వస్తున్నాయి. అయితే కేసీఆర్ తన కూతురైన కవితను ఎందుకు వెనకవేసుకు వస్తున్నాడు, దీని వెనుక ఏదైనా వ్యూహరచన జరుగుతోందా అనే కోణంలో చర్చ జరుగుతోంది. కేటీఆర్ రాజకీయాల్లోకి వచ్చేనాటికి ముందునుంచే కవిత, కేసీఆర్ కు కూతురుగానే కాకుండా రాజకీయాల్లో చేదోడు వాదోడుగా ఉంటూ వస్తున్నారు. పార్టీలో ఏ నిర్ణయమైనా, కవితకు తెలియకుండా జరగలేదని, పార్టీ టిక్కెట్లు ఇచ్చే విషయంలో కూడా కవిత చొరవ చూపడం, తన టీమ్ తో ఆశావహులపై సమాచారం తెప్పించుకొని, అభ్యర్థుల ఎంపికల్లో ప్రధాన భూమిక నిర్వహించేవారు. అలాంటి పరిస్థితి నుంచి తనను పార్టీలో ప్రాముఖ్యత తగ్గించేలా వ్యవహరించడంపై ఆమె కినుక వహించింది.కానీ కేసీఆర్ మాత్రమే తమ నాయకుడని, మిగతా వారెవరు తనకు లెక్కలోకి రారని అర్థమయ్యే రీతిలో మీడియాలో బహిరంగంగానే ఆమె మాట్లాడడం, కేసీఆర్ దేవుడని, కానీ ఆయన చుట్టూ దయ్యాలు ఉన్నాయని ఆమె కామెంట్ చేయడం, ఆ విషయంలో పార్టీ ఆమెను ప్రశ్నించే ధైర్యం చేయలేకపోవడానికి కారణం కేసీఆర్ ఆమెకు అండగా ఉన్నారని చర్చ జరిగింది. గతంలో కేటీఆర్ ను ముఖ్యమంత్రి చేయాలనే, సూచనలు, ప్రతిపాదనలను కూడా కేసీఆర్ ఒక మాటతో చర్చకు తెరదించారు. ఈ విషయంలో కూడా కవిత సూచన మేరకే కేసీఆర్ ఆ విషయంలో నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం జరిగింది. కేసీఆర్ తీసుకునే ప్రతీ నిర్ణయం వెనుక కవిత ప్రమేయం ఉన్నట్లుగా ప్రచారం జరిగింది. అయితే కవిత స్వయం ప్రకటిత నిర్ణయాలు చేస్తుందా లేక కేసీఆర్ ఆమె వెనుక ఉండి నడిపిస్తున్నారా అనే అనుమానాలు పార్టీలో వ్యక్తమౌతున్నాయి.

## కాళేశ్వరం రిపోర్ట్...

### అధికారులపై చర్యలేవి



**కరీంనగర్, ఆగస్ట్1( వెలుతురు):**

కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి, అక్రమాలు, అవకతవకలు అంటూ మొదటి నుంచి బలంగా విమర్శిస్తూ వచ్చిన కాంగ్రెస్ ప్రభు త్వం ఏర్పడిన తరువాత విచారణ సంస్థల సిఫారసుల ప్రకారం చర్యలు తీసుకోవడంలో మాత్రం అంత వేగంగా అడు గులు వేయడం లేదు.2023 డిసెంబరులో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం.. కాళేశ్వరం ప్రాజెక్టుపై విజలెన్స్ విచారణకు ఆదేశించడం.. ఆపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేయడం చాలా వేగంగా సాగింది. అయితే విజిలెన్స్ విచారణ నివేదిక వచ్చినప్పటికీ.. చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం మీనమేషాలు లెక్కపెడుతుందనే ఆరోపణలున్నాయి. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు తరువాత కాళేశ్వరం ప్రాజెక్టుపై విజిలెన్స్, ఎన్ఫో ర్స్‌మెంట్ విచారణకు ఆదేశించింది. దాదా పు ఏడాదికిపైగా విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం చేసిన విచారణలో అత్యంత కీలకమైన సమాచారం, రికార్డులు, ఫైళ్లు బయట కు వచ్చాయి. కాళేశ్వరం ప్రాజెక్టు రీడిజైనింగ్, నిర్మాణ ప్రారంభ పనుల నుంచి మొదలుకుని.. 2023 అక్టోబర్‌లో మేడిగడ్డ బ్యారేజీ ఏడో నెంబరు బ్లాక్ కుంగుబాటు వరకు అస లు ఏం జరిగింది.. ఎలాంటి లోటుపాట్లు ఉన్నాయి.. ఎవరి బాధ్యత ఎంతవరకు ఉం ది.. ఎవరిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.. తదితర అన్ని అంశాలతో విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం రాష్ట్ర విజిలెన్స్ కమి షన్‌కు నివేదికను ఇచ్చింది. దీనిని పరిశీలించిన విజిలెన్స్ కమిషన్ ఎవరెవరిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.. ఎవరిపై ఎలాంటి చర్యలు తీసుకోవాలనేది సిఫా రసు చేస్తూ.. 18.3.2025న రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికను అందించింది. దాదాపు 10 పేజీల విజిలెన్స్ కమిషన్ నివేదికలో.. ఆర్థిక శాఖ, నీటిపారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీలతోపాటు బాధ్యులైన వారి సబార్డినేట్స్‌పై కూడా చర్యలు తీసుకునేందుకు ఆలోచించాలని స్పష్టంగా సిఫారసు చేసింది. బాధ్యులైనవారిని పేర్కొంటూ చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ కమిషన్ సిఫారసులను 18.3.2025న ప్రభుత్వానికి కమిషన్ లేఖ రాసింది. అంటే ఇప్పటికి దాదాపు నాలుగున్నర నెలల కాలం గడిచింది. ఇప్పటివరకు అటు ఆర్థిక శాఖ, ఇటు నీటిపా రుదల శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీలుగా (విజిలెన్స్ కమిషన్ పేర్కొన్న ఏప్రిల్ 2015 నుంచి 21.10.2023 వరకు) పనిచేసిన ఐఏఎస్ అధికారులపై చర్యలు తీసుకోవడానికి మాత్రం ప్రభుత్వం జంకుతూనే ఉన్నట్టు కనపడుతోంది.విజిలెన్స్ కమిషన్ పేర్కొన్నట్టు.. కాళేశ్వరం ప్రాజెక్టు రీడిజైన్ చేసినప్పటి నుంచి మేడిగడ్డ బ్యారేజీ ఏడో బ్లాక్‌కు పగుళ్లు వచ్చి కుంగినప్పటి వరకు నీటిపారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ/స్పెషల్ చీఫ్ సెక్రటరీలుగా పలువురు పనిచేశారు. గతంలో సీఎస్‌గా చేసి రిటైర్డ్ అయిన ఎస్.కె. జోషి అంతకుముందు నీటిపారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా, స్పెషల్ చీఫ్ సెక్రటరీగా పనిచేశారు.తరువాత వికాస్‌రాజ్ నీటి పారుదల శాఖ సెక్రటరీగా, ప్రిన్సిపల్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వర్తించారు. 2021 జనవ రి, ఫిబ్రవరిలో చీఫ్ సెక్రటరీగా పనిచేసిన సోమేశ్‌కుమార్ నీటిపారుదల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగాకూడా అదనపు బాధ్యతలు నిర్వర్తించారు. ఆ తర్వాత రజత్‌కుమార్ 2021 ఫిబ్రవరి నుంచి 2023 నవంబర్ వరకు నీటిపారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా, స్పెషల్ చీఫ్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వర్తించారు. వీరెవరికీ నోటీసులు ఇవ్వలేదు. చర్యలు తీసుకోలేదు. కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి, అక్రమాలు, అవకతవకలు జరిగాయని బలంగా చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ సంస్థల నుంచి వచ్చిన నివేదికల ప్రకారం చర్యలు తీసుకోవడానికి మాత్రం ఎందుకో తాత్సారం చేస్తున్నట్టుగా అర్థమవుతోంది. ఎంత బలంగా విమర్శలు చేశారో.. అంతే వేగంగా విచారణకు ఆదేశించిన ప్రభుత్వం.. చర్యల విషయంలో మాత్రం ఆ వేగాన్ని ప్రదర్శించడం లేదనే విమర్శలు వినపడుతున్నాయి.పైపెచ్చు.. కేవలం ఇంజినీ ర్లనే బాధ్యులుగా చేస్తున్నారని, ప్రాజెక్టులకు సారథ్యం వహించిన ఉన్నతాధికారులు, ఐఏఎస్‌లపై చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం అంతగా సుముఖంగా లేదనే సంకేతాలు స్పష్టంగా కనపడటంపై కూడా విమర్శలు వస్తున్నాయి. కుటుంబాలకు దూరంగా క్షేత్రస్థాయిలో పనులు చేస్తున్న తమలాంటి కింది స్థాయి ఉద్యోగులపై ప్రభుత్వం చర్యల పేరు తో కొరడా ఝులిపిస్తోంది. అదే విజిలెన్స్ కమిషన్ ఇచ్చిన నివేదికలో స్పష్టంగా పేర్కొన్నప్పటికీ.. ఉన్నతస్థాయి అధికారులు, ఐఏఎ స్‌లపై చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం జంకుతోంది.కాళేశ్వరం ప్రాజెక్టు రీడిజైన్ చేసినప్పటి నుంచి అంటే.. ఏప్రిల్ 2015 నుంచి మేడిగడ్డ బ్యారేజీ ఏడవ బ్లాక్ కుంగిన వరకు.. అంటే 21.10.2023 వరకు ఈ ఆర్థిక, నీటిపారుదల రెండు శాఖలకు ప్రిన్సిపల్ సెక్రటరీలుగా పనిచేసినవారితోపాటు బాధ్యులైన వారి సబార్డినేట్స్‌పై చర్యలు తీసుకోవడానికి ఆలోచించాలంటూ స్పష్టంగా పేర్కొ న్నారు. ఇందుకు ప్రధాన కారణాలను తెలుపుతూ ప్రాజెక్టు విషయంలో వచ్చిన ప్రతిపాదనల లోటుపాట్లను చూడకుండా గుడ్డిగా ఆమోదించడం వలన వారిపై చర్యలు తీసుకో వడానికి ఆలోచించాలంటూ విజిలెన్స్ కమిషన్ స్పష్టంగా పేర్కొంది.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com